సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 14 ఫిబ్రవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 111
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ పంచమి రా.6.15, రేవతి సా.4.37 వర్జ్యం ఉ.6.52
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం ఉ.11.52 నుంచి 12.38 వరకు

# కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్



● సూర్య ఘర్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ ● కోటి కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల విద్యుత్ ఉచితం ● ఈక్రమంలో కేంద్రం సరికొత్త పథకం ప్రారంభం ● దరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు

సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా ఈసారి బడ్జెట్‌లో కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. దాని అమలుదిశగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్తును అందించేందుకు వీలుగా పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రారంభించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా ప్రకటన చేశారు. ఇందుకోసం సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రారంభిస్తున్నాం. రూ.75 వేల కోట్ల పెట్టుబడితో తీసుకొస్తున్న ఈ ప్రాజెక్ట్‌తో.. ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించి కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీని కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం.

వివరాలు-6లో

## సుదీర్ఘ నిరసనకు సిద్ధమైన కర్షకులు

● 6 నెలలకు సరిపడా ఆహారం, డీజిల్ ● డిమాండ్లు సాధించుకున్నాకే తిరిగి వెనక్కి వెళ్లాలని నిర్ణయం ● తమకు అవసరమైన సామగ్రితో ఢిల్లీకి చేరుతున్న రైతులు ● ఇప్పటికే చేరుకున్న వందల సంఖ్యలో ట్రాక్టర్లు, వాహనాలు

తమ డిమాండ్లను నెరవేర్చుకునే లక్ష్యంతో మంగళవారం దేశ రాజధాని దిల్లీ దిశగా అన్నదాతలు కదిలారు. ఈ ఉదయం పంజాబ్, హరియాణా నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో నగరానికి బయల్దేరారు.



6 లో

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



5 లో

● మరింత పతనమైన పేటీఎం షేర్లు ● 483 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ ● 127 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ

## వాగ్దానాలు విస్మరించిన వైసీపీ

● ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానం ● విజయవాడలో భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో రైతు గర్జన సభ



7 లో

## నిజాల నిగ్గు తేలుస్తాం

● కాళేశ్వరంలో వెలుగు చూస్తున్న అవినీతి భాగోతం ● పూర్తి విచారణ జరిపి తప్పు చేసిన వారిని శిక్షిస్తాం ● మేడిగడ్డలో సర్కారు రణ గర్జన ● కాళేశ్వరం గొప్పతనం చెబుతాం రండి కేసీఆర్ అంటూ ఎద్దేవా ● మేడిగడ్డకు రేవంత్ రెడ్డి బృందం ● రాకతో కదలిక ● కుంగిన చోట అనువణువు పరిశీలించిన ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, సిపిఐ మజ్లిస్ నేతలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు మంగళవారం మేడిగడ్డ సందర్శన తెలంగాణ రాజకీయాల్లో హాట్ హాట్ గా మారింది . మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ నుండి నాలుగు బస్సుల్లో మేడిగడ్డకు చేరుకున్నారు. అంతకుముందు తెలంగాణ అసెంబ్లీలో నీటిపారుదల శాఖ పని తీరు, ప్రాజెక్టుల నిర్మాణం, నిర్ణయాలు, నిర్లక్ష్యం, అవకతవకలు వంటి అన్ని అంశాలను శాసనసభలో చేర్చించేలా త్వరలో శ్వేత పత్రం విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.



3 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## కెసిఆర్‌ను తిరగనివ్వని దమ్ము ఎవరికీ లేదు

● పులిలాగా పోరాడుతా పిల్లిలాగా దాచుకోను ● కాలు విరిగినా కట్టె పట్టుకుని వచ్చానన్న కేసీఆర్ ● నీళ్లు లేకపోతే మనది జీవన్మరణ సమస్య అన్న కేసీఆర్ ● ఇది చావో, రేవో తేల్చుకోవాల్సిన సమయం అని వ్యాఖ్య ● చివరి శ్వాస వరకు తెలంగాణకు అన్యాయం జరగనివ్వనన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసి చివరకు చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ సాధించానని తనను తిరగనివ్వరా ఎవడికి దమ్ము ఉందని మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు.



3 లో

## అంతా ఇంతే!




అసలు అన్యాయం చేసిందే మీరని అంటున్నారు సార్

## ఆడుదాం ఆంధ్రా సూపర్ సక్సెస్

● రికార్డు స్థాయిలో పాల్గొన్న 25.40 లక్షల మంది క్రీడాకారులు ● క్రీడల్లో రాణించే సత్తా ఉన్న మట్టిలో మాణిక్యాలను వెలికితీసాం ● ఎంపికైన 14 మంది క్రీడాకారులకు అత్యున్నత శిక్షణ ● ముగింపు వేడుకల్లో సీఎం జగన్

ఆడుదాం ఆంధ్ర ఆరోగ్యం, వ్యాయామం పట్ల అవగాహన పెరగడం చాలా అవసరం అనేది దీని ఉద్దేశం అని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రెండో ఉద్దేశం గ్రామ స్థాయి నుంచి ఎవరూ ఎప్పుడూ ఊహించని పద్ధతిలో మట్టిలోని మాణిక్యాలను గుర్తించగలిగితే, సానపట్టగలిగితే, సరైన శిక్షణ ఇవ్వగలిగితే మనం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇంకా ఎక్కువగా మన ఆంధ్ర రాష్ట్ర పిల్లలను పరిచయం చేయగలుగుతామన్నారు.



2 లో

## ఇది దగా డీఎస్సీ కాక మరేంటి?



2 లో

● జగనన్న, సకలం శాఖ మంత్రులకు దమ్ముంటే ఈ 9 ప్రశ్నలకు సమాధానం చెప్పాలి ● నిన్న డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించిన ఏపీ ప్రభుత్వం ● 25 వేల పోస్టుల మెగా డీఎస్సీ ఏమైందన్న షర్మిల

## చంద్రబాబు విజనరీ... జగన్ ప్రిజనరి

● మన్యంజిల్లాలో జీవో నంబర్ 3 పక్కాగా అమలు చేస్తాం ● బాంబులకే భయపడని కుటుంబం అక్రమ కేసులు ఓ లెక్కా ● బాబు, పవన్ కలయికతో జగన్ గుండెల్లో దడ ● రెండు నెలల్లో అధికారంలోకి వస్తాం అన్ని సమస్యలు తీరుస్తాం ● శంఖారావం సభలో నారా లోకేష్ స్పష్టీకరణ



2 లో



## నాశనమైపోతున్న రాష్ట్రాన్ని కాపాడేందుకు ఇద్దరూ చేయి కలిపారు

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కార్యకర్తలను రాబోయే ఎన్నికలకు సైనికుల్లా తయారు చేయడానికి టీడీపీ యువనేత నారా లోకేశ్ శంఖారావం పూరించారని ఆ పార్టీ ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. రేవు రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి ముఖ్యమైన ఎన్నికలని చెప్పారు. 2019లో జగన్ ను ఎన్నుకుని పెద్ద తప్పు చేశామని... ప్రజలంతా అరాచక ప్రభుత్వంపై తిరగబడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. భవిష్యత్తులో అవినీతిపరులకు చోటులేకుండా చేయాలని చెప్పారు. టీడీపీ-జనసేన కూటమిని ఘన విజయంతో గెలిపించాలని కోరారు. పాతపట్నం శంఖారావం సభలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాతపట్నం నియోజకవర్గాన్ని టీడీపీ హయాంలో ఎంతో అభివృద్ధి చేసి చూపించామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఆనాడు గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధి దీపాలు, పెన్షన్లు, పెళ్లి కానుక, చంద్రన్న బీమా వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. రాష్ట్రానికి ఐటీ కంపెనీలు తెచ్చి, యువతకు ఉద్యోగాలిచ్చిన ఘనత లోకేశ్ దని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి ఎక్కడా లేదని... గ్రావెల్, ఇసుక, మట్టి మైనింగ్ లో అవినీతి కోసం మాత్రం వైసీపీ నేతలు వాలిపోతున్నారని విమర్శించారు. అక్రమార్కులను తరిమికొడితేనే పాతపట్నం నియోజకవర్గం సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. ఏ కష్టమొచ్చినా మీ వెంట ఉంటానంటూ లోకేశ్ భరోసా ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని దోచుకుంటున్న వైసీపీ దొంగలను తరిమికొట్టడానికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి పోరాడుతున్నారని అన్నారు. నాశనమైపోతున్న రాష్ట్రాన్ని కాపాడేందుకే వారిద్దరూ చేయిచేయి కలిపారని చెప్పారు.

# ఆడుదాం ఆంధ్రా సూపర్ సక్సెస్

- రికార్డు స్థాయిలో పాల్గొన్న 25.40 లక్షల మంది క్రీడాకారులు
- క్రీడల్లో రాణించే సత్తా ఉన్న మట్టిలో మాణిక్యాలను వెలికితీసాం
- ఎంపికైన 14 మంది క్రీడాకారులకు అత్యున్నత శిక్షణ
- ఆడుదాం ఆంధ్రాతో 37 కోట్ల స్పోర్ట్స్ కిట్ల పంపిణీ
- విజేతలకు 12.21 కోట్ల విలువైన బహుమతులు అందజేస్తున్నాం
- ముగింపు వేడుకల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి




విశాఖపట్నం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆడుదాం ఆంధ్ర ఆరోగ్యం, వ్యాయామం పట్ల అవగాహన పెరగడం చాలా అవసరం అనేది దీని ఉద్దేశం అని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రెండో ఉద్దేశం గ్రామ స్థాయి నుంచి ఎవరూ ఎప్పుడూ ఊహించని పద్ధతిలో మట్టిలోని మాణిక్యాలను గుర్తించగలిగితే, సానపట్టగలిగితే, సరైన శిక్షణ ఇవ్వగలిగితే మనం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇంకా ఎక్కువగా మన ఆంధ్ర రాష్ట్ర పిల్లలను పరిచయం చేయగలుగుతామన్నారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ ఇటువంటి 5 రకాల క్రీడల్లో గత 47 రోజులుగా గ్రామ స్థాయి నుంచి ప్రోత్సహించే కార్యక్రమం చేస్తున్నాం. 25.40 లక్షల మంది క్రీడాకారులు గ్రామ స్థాయి నుంచి పాల్గొన్నారు. 3.30 లక్షల పోటీలు గ్రామ, వార్డు స్థాయిలో జరిగాయి. 1.24 లక్షల పోటీలు మండల స్థాయిలో, 7346 పోటీలు నియోజకవర్గ స్థాయిలో, 1731 పోటీలు జిల్లా స్థాయిలో, 260 మ్యాచ్‌లు రాష్ట్ర స్థాయిలో నిర్వహించాం. ఫైనల్స్ ముగించుకొని ఈ విశాఖలో, ఈ ఉత్తరాంధ్రలో మన కోడి రామమూర్తి గడ్డమీద సగర్వంగా ముగింపు సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. దాదాపు 37 కోట్ల కిట్లు గ్రామ స్థాయి నుంచి పోటీ పడుతున్న పిల్లలందరికీ కిట్లు ఇచ్చాం. 12.21 కోట్ల బహుమతులు ఈరోజు పోటీలో పాలుపంచుకున్న మన పిల్లలందరికీ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నై సూపర్ కింగ్స్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, వీరితోపాటు మిగతా ఆటలకు సంబంధించిన ప్రో కబడ్డీ, బ్లాక్ హాక్స్, వాలీబాల్, ఏపీ ఖోఖో అసోసియేషన్, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారంతా పాల్గొంటూ ట్యాలెంట్ కలిగిన 14 మందిని వాళ్లు దత్తత తీసుకొని మరింత ట్రైనింగ్ ఇచ్చే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. క్రికెట్ నుంచి ఇద్దరు పిల్లలకు, ఇద్దరు చెల్లెమ్మలకు నలుగురిని గుర్తించాం. కబడ్డీ నుంచి ముగ్గురు మగపిల్లలు, ఒక చెల్లెమ్మను గుర్తించాం. వాలీబాల్ నుంచి ఒక మగపిల్లాడు, ఒక చెల్లెమ్మ, ఖోఖో నుంచి ఒక తమ్ముడు, చెల్లెమ్మను గుర్తించాం. బ్యాడ్మింటన్ నుంచి కూడా ఒక తమ్ముడు, చెల్లెమ్మను గుర్తించాం. వీళ్లకు ఇంకా సరైన ట్రైనింగ్ ఇవ్వగలిగితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడే పరిస్థితి ఉంటుందని మరింత ట్రైనింగ్ ఇచ్చేలా అడుగులు వేయగలిగాం. పవన్ (విజయనగరం), కేవీఎం విష్ణువర్ధిని (ఎన్టీఆర్ జిల్లా) చెల్లెమ్మ.. వీళ్లిదరినీ చెన్నై సూపర్ కింగ్స్ దత్తత తీసుకొని మరింత ట్రైనింగ్ ఇచ్చేలా శ్రీకారం చుట్టారు. శివ (అనపర్తికి), కుమారి గాయత్రి (కడప జిల్లా) చెల్లెమ్మను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చింది. కబడ్డీకి సంబంధించి సతీష్ (తిరుపతి), బాలకృష్ణారెడ్డి (బాపట్ల), సుమన్ (తిరుపతి) ఈ ముగ్గురినీ కబడ్డీకి సంబంధించి ప్రో కబడ్డీ టీమ్ దత్తత తీసుకుంది. సుమన్‌ను, సంధ్య (విశాఖ)ను ఏపీ కబడ్డీ అసోసియేషన్ దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చింది.

## ఏపీ పారిశ్రామిక రంగంలో మరో కీలక అడుగు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగ అభివృద్ధిలో మరో కీలక అడుగు పడుతోంది, పలు పరిశ్రమలకు శంకుస్థాపనలు, ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్‌గా క్యాంప్ కార్యాలయం నుంచి ప్రారంభించనున్నారు. సుమారు రూ. 4,178 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే పలు పరిశ్రమలకు భూమి పూజ నిర్వహించనున్నారు, ఇవి కాక సుమారు రూ. 655 కోట్లతో ఏర్పాటు చేసిన ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. మొత్తంగా సుమారు రూ. 4,833 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. బిర్లా గ్రూప్, రిలయెన్స్ ఎనర్జీ, హెల్లా ఇన్‌ఫ్రా, వెసువియస్ ఇండియా లిమిటెడ్, ఏపీఐఐసీ, ఏపీ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్, అన ఒలియో ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన పలు ప్రాజెక్టులకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చు వల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

## పవన్ కల్యాణ్ భీమవరం పర్యటన వాయిదా



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ రేపటి నుంచి ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. రేవు (ఫిబ్రవరి 14) భీమవరం నుంచి తన పర్యటన ప్రారంభించాలని పవన్ భావించారు. అయితే, ఆయన పర్యటన అనూహ్య రీతిలో వాయిదా పడింది. వాస్తవానికి పవన్ కల్యాణ్ హెలికాప్టర్ లో భీమవరం వెళ్లాలనుకున్నారు. భీమవరంలో జనసేన నేతలు హెలిప్యాడ్ కూడా సిద్ధంచేశారు. అయితే, అధికారులు హెలికాప్టర్ ల్యాండింగ్ కు అనుమతి ఇవ్వకపోవడంతో, పవన్ కల్యాణ్ భీమవరం పర్యటన వాయిదా పడిందని జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బి.మహేందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పవన్ భీమవరం పర్యటనకు రోడ్లు భవనాల శాఖ మోకాలడ్డిందని విమర్శించారు. అధికార యంత్రాంగంపై అధికార పక్షం ఒత్తిళ్లే కారణమని ఆరోపించారు. భీమవరంలో పవన్ పర్యటన ఎప్పుడు ఉంటుందనేది త్వరలోనే తెలియజేస్తామని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. భీమవరం విష్ణు కాలేజి ప్రాంగణంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హెలిప్యాడ్ లో పవన్ కల్యాణ్ ప్రయాణించే హెలిప్యాడ్ ల్యాండ్ అయ్యేందుకు అనుమతులు కోరితే అధికారులు అభ్యంతరాలు చెబుతూ నిరాకరించారు. దూరంగా ఉన్న భవనాన్ని సాకుగా చూపుతూ అభ్యంతర పెట్టడం వెనుక అధికార పక్షం ఒత్తిళ్లు ఉన్నట్టు అర్థమవుతోంది. విష్ణు కాలేజిలో ఉన్న హెలిప్యాడ్ ను భీమవరం పర్యటనకు వచ్చిన పలువురు ప్రముఖుల కోసం వినియోగించారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ పర్యటన విషయంలోనే అభ్యంతరాలు చూపడం విచిత్రంగా ఉంది. ఇదే తరహాలో అమలాపురంలోనూ ఆర్ అండ్ బి అధికారులతో అనుమతుల విషయంలో మెలికలు పెట్టిస్తున్నారు. అధికార యంత్రాంగాన్ని రాజకీయ కక్ష సాధింపు కోసం వాడుకోవడాన్ని ఖండిస్తున్నాం అని మహేందర్ రెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

# చంద్రబాబు విజనరీ... జగన్ ప్రిజనరి



- మన్యంజిల్లాలో జీవో నెంబర్ 3 పక్కాగా అమలు చేస్తాం
- బాంబులకే భయపడని కుటుంబం.. అక్రమ కేసులు ఓ లెక్కా
- బాబు, పవన్ కలయికతో జగన్ గుండెల్లో దడ
- రెండు నెలల్లో అధికారంలోకి వస్తాం అన్ని సమస్యలు తీరుస్తాం
- శంఖారావం సభలో నారా లోకేష్ స్పష్టీకరణ

పార్వతీపురం, ఫిబ్రవరి, 13 (మేజర్ న్యూస్) .. నాలుగున్నర ఏళ్లుగా రాష్ట్ర ప్రజానీకం జగన్ నిరంకుశ పాలనలో ఎన్నో కష్టాలను నష్టాలను ఎదుర్కొందని గత ఎన్నికలవేళ మాయ మాటలు మోసపు హామీలు గుప్పించి ఒక్క అవకాశం అన్న నినాదాన్ని చెప్పి అధికారంలోకి వచ్చిన సైకో జగన్ ఉద్యోగ వ్యాపార వ్యవసాయ నిరుద్యోగ కార్మిక రంగాలను మోసం చేశారని స్వలాభం కోసం రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఓపిక పట్టండి మరో రెండు నెలల్లో తెదేపా జనసేన కూటమి అధికారంలోకి రావడం తథ్యమని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలు సర్దుకు పోతాయని ధీమా పలికారు. శంఖారావం కార్యక్రమం మూడో రోజులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాలోని పాలకొండ, నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు శ్రేణులతో పాటు క్లస్టర్ బూత్ కన్వీనర్లు అభిమానులతో శంఖారావసభను చేపట్టారు. ఆయా సభల్లో ఆయన మాట్లాడుతూ జగన్ విధ్వంసకర పాలనను ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఎండగట్టారు. విమర్శించే వాళ్లపై అక్రమ కేసులు బనాయించడంలో జగన్ రెడ్డి రికార్డు సాధించారని సాక్షాత్తు మాజీ ముఖ్యమంత్రి విపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పైనే అక్రమ కేసులు బనాయించి కోర్టులో నిరూపించుకోలేక నవ్వులు పాలయ్యారని గేలి చేశారు.



జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు మార్లు ఆర్టీసీ చార్జీలు 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని నిత్యవసర సరుకుల ధరలు పేదలకు అందుబాటులో లేకుండా ఆకాశాన్ని అంటుతున్నాయని గుర్తు చేశారు. ఇకపోతే ఉద్యోగులకు పింఛన్దారులకు ఒకటో తేదీ జీతాలు కలగానే మారాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయ రంగాలు డీలపడ్డాయని జగన్ అండ్ కో ఇసుక గ్రానైట్ మద్యం భూకబ్జాలతో దర్జాగా ఉన్నారని ప్రజలు మాత్రం ఆదాయాలు కోల్పోయి ఆవేదన చెందుతున్నారని అన్నారు. బటన్ నొక్కి మీద నుండి పది రూపాయలు అందిస్తే తెర వెనుక 100 రూపాయలు గుంజుకుంటున్నారని తెరచాటు ముఖ్యమంత్రికి ఇది అలవాటుగా మారిందని ఆరోపించారు.

**రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నీరుగారాయి..**

ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టాయని వారికి కేటాయించిన నిధులు అందడం లేదని కార్పొరేషన్ల పేరిట వైకాపా పార్టీ నేతలకు జీతాలు తప్ప ఆయా వర్గాలకు జరిగిన మేలు లేదన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ విదేశీ విద్య ఫీజు రియంబర్స్మెంట్ ఇలా ఒకటి ఏంటి అన్ని పథకాలు వైకాపాలనలో పోయాయని ఆరోపించారు. కేవలం జగన్ సాక్షి పత్రికకు క్యాలెండర్లు తప్ప రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ లేకపోయిందని అన్నారు.

**మెగా డీఎస్సీ కాదు దగాడిఎస్సి..**

ఎన్నికల రెండు నెలల్లో ఉండగా మెగా డీఎస్సీ పేరిట రాష్ట్ర నిరుద్యోగ యువతకు జగన్మోహన్ రెడ్డి దగా చేస్తున్నారని చివర అంకంలో గ్రూప్ 2 పరీక్షల పేరిట యువతకు అభద్ర కల్పన కల్పిస్తున్నారు తప్ప వాస్తవంలో అది జరిగే పని కాదని రెండు నెలల కాలంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని ప్రభుత్వం అల్టిమేట్ జారీ చేయడం వెనుక మోసం దాగి ఉందని నిరుద్యోగ యువత అంతా గ్రహిస్తున్నారని అన్నారు.

**అధికారంలోకొస్తే ఆరు నెలల్లో చేసి చూపెడతాం...**

జనసేన తెలుగుదేశం పార్టీలు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఇచ్చిన హామీలన్నీ చేసి చూపెడుతుందని ప్రజలు దేమగా ఉండొచ్చని రాబోయే ఎన్నికల్లో ఓటమికి మద్దతు తెలిపి జగన్ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి రావడంతోనే ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అందరి తల్లుల ఖాతాల్లో సంవత్సరానికి 15000 చొప్పున జమ చేస్తామని 18 నుండి 59 ఏళ్లలోపు మహిళల ఆర్థిక ప్రోత్సాహానికి సంవత్సరంలో 18 వేల రూపాయలు అందిస్తామని ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ క్రమం తప్పకుండా ప్రకటిస్తామని లేని పక్షంలో నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు నెలకు అందిస్తామని హామీ ఇచ్చారు. మన్యం జిల్లాలో ప్రజల ఆకాంక్ష మేరకు గత తమ పాలనలో ఇచ్చిన చేపట్టిన అసంపూర్తి పనులు పూర్తి చేస్తామని అందులో భాగంగా నాగావళి వంశధార నదుల అనుసంధానం పూర్తి చేస్తామని జంపలకోట నిర్మాణం మిగిలి పనులు పూర్తి చేస్తామని, ఆంధ్రులకు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా చూస్తామని తప్పని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వమే పరిశ్రమను కొనుక్కొని నిర్వహణ జరిపేందుకు చర్యలు చేపడతామని విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కురుపాం నియోజకవర్గ పరిధిలోని పూర్ణపాడు లాభేష వంతెన ప్రాధాన్యత పరిస్థితుల్లో పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామని అలాగే గిరిజన ప్రాంతాలలో జీవో నెంబర్ మూడు పక్కగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని పెండింగ్లో ఉన్న ఖాళీ ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

**కనిపించని అచ్చం నాయుడు కళా వెంకట్రావు...**

ఉత్తరాంధ్ర జిల్లాలో తెలుగుదేశం పార్టీ తరఫున పార్టీ పెద్దలుగా ఉన్న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు సభ్యులు కిమిడి కళా వెంకట్రావు నారా లోకేష్ పాలకొండ కురుపాం కార్యక్రమాల్లో కనిపించకపోవడం క్యాడర్లో చర్చిని అవసరం అయింది. అలాగే లోకేష్ ప్రసంగం జరుగుతున్నంతసేపు చప్పట్లు కేరింతలతో హర్షత్రాకాన్ని వ్యక్తం చేయడం కనిపించింది. పాలకొండ సభలో ఇంచార్జ్ విజయ్ కృష్ణ పెద్దలతో పాటు టికెట్ ఆశిస్తున్న విమరక ప్రసాద్ పడాల భూదేవి లు పాల్గొనగా కురుపాం సభలో ఇంచార్జ్ తోయిక జగదీశ్వరి ఇతర నాయకులను విజయవంతం చేశారు.

## జగన్ ఆస్తుల కేసు సుప్రీంలో విచారణ వాయిదా

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ సీఎం వైఎస్ జగన్ ఆస్తుల కేసులో సీబీఐ, ఈడీ కేసులపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. సీబీఐ దర్యాప్తు ముగిశాకే ఈడీ విచారణ చేపట్టాలని గతంలో విజయసాయిరెడ్డి, భారతి సిమెంట్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, సీబీఐ కేసుల్లో తీర్పు వచ్చాకే ఈడీ కేసుల్లో తీర్పు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే తెలంగాణ హైకోర్టు తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ నేపథ్యంలో, ఈడీ పిటిషన్ పై ఇవాళ జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సంజీవ్ ఖన్నాతో కూడిన సుప్రీం ధర్మాసనం వాదనలు విన్నది. తీర్పుపై నిర్ణయాధికారం ట్రయల్ కోర్టుకే ఉంటుందని ద్విసభ్య ధర్మాసనం అభిప్రాయపడింది. సీఆర్పీసీ సెక్షన్ 309 ప్రకారం ట్రయల్ కోర్టుకు నిర్ణయాధికారం ఉంటుందని వివరించింది. ఈ సందర్భంగా జయప్పన్ కేసులో తీర్పును జస్టిస్ సంజీవ్ ఖన్నా ఉదహరించారు. ఈ మేరకు ఆదేశాలు ఇస్తామని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసుతో పాటు వేరే కేసులు కూడా ఉన్నాయని సొలిసిటర్ జనరల్ సుప్రీం ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఫిబ్రవరి 27కి వాయిదా వేసింది.

## టీడీపీతో షర్మిల చేతులు కలపడం బాధాకరం



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి :టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ లతో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేతులు కలపడం బాధాకరమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. టీడీపీ అజెండా మేరకే షర్మిల పని చేస్తున్నారని విమర్శించారు. 2018కి ముందు 60 లక్షల దొంగ ఓట్లను టీడీపీ చేర్పించిందని ఆరోపించారు. ఈ ఓట్ల కారణంగా వైసీపీ కూడా కొన్ని స్థానాల్లో ఓడిపోయిందని చెప్పారు. అనంతపురం జిల్లా రాప్తాడులో సిద్ధం సభ ఏర్పాట్లను పెద్దిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. సీఎం జగన్ వల్లే ఏపీకి ఎక్కువ సాగునీటి జలాలు వచ్చాయని పెద్దిరెడ్డి అన్నారు. జగన్ వల్ల ఏపీ రైతులకు జరిగిన మేలును తెలంగాణ అసెంబ్లీలో ఆ రాష్ట్ర మంత్రులే చెవుతున్నారని... తెలంగాణ అసెంబ్లీ సమావేశాలను చూస్తే ఈ విషయం అర్థమవుతుందని చెప్పారు. జగన్ అంటేనే నిజం అని ప్రశంసించారు. రాజ్యసభలో టీడీపీ ఖాళీ కాబోతోందని ఆ పార్టీ పతనావస్థకు ఇదే నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏం చేసిందో కూడా చెప్పుకోలేని స్థితిలో టీడీపీ ఉందని ఎద్దేవా చేశారు. రాప్తాడు సిద్ధం సభను విజయవంతం చేయాలని పిలువునిచ్చారు.

# ఇది దగా డీఎస్సీ కాక మరేంటి?

- జగనన్న, సకలం శాఖ మంత్రులకు దమ్ముంటే ఈ 9 ప్రశ్నలకు సమాధానం చెప్పాలి
- నిన్న డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించిన ఏపీ ప్రభుత్వం
- 6,100 పోస్టుల భర్తీకి ప్రకటన
- 25 వేల పోస్టుల మెగా డీఎస్సీ ఏమైందన్న షర్మిల



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నిరుద్యోగుల్ని దగా చేసేందుకేనని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీ ప్రభుత్వం హడావుడిగా ఇచ్చింది దగా డీఎస్సీయేనని షర్మిల అన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 52వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తే ఆయనకు వారసుడిగా చెప్పుకొనే జగనన్న 6వేల పోస్టులతో వేసింది దగా డీఎస్సీ కాక మరేంటని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేసే వైసీపీ నేతలకు, వాళ్లను మోసే సోషల్ మీడియాకు ఇదే నా సవాల్ అంటూ తొమ్మిది ప్రశ్నలు సంధించారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సామాజిక మాధ్యమాల వేదికగా సవాల్ విసిరారు.

1. రాష్ట్రంలో 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు... ఆ మెగా డీఎస్సీ ఎక్కడ?
2. ఐదేళ్ల పాటు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎందుకు కాలయాపన చేశారు?
3. ఎన్నికలకు ఒకటిన్నర నెల ముందు 6 వేల పోస్టులు భర్తీ చేయడంలో ఆంతర్యం ఏమిటి?
4. టెట్, డీఎస్సీలకు కలిపి నోటిఫికేషన్ ఇస్తే అభ్యర్థులు వీటిలో దేనికి సన్నద్ధం కావాలి?’
5. నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లోనే పరీక్షలు జరపడం దేశంలో ఎక్కడైనా ఉందా? నోటిఫికేషన్ తర్వాత టెట్ కు 20 రోజుల సమయం ఉంటే, టెట్ కు డీఎస్సీకి మధ్య 6 రోజుల వ్యవధి మాత్రమేనా?
6. నాడు వైఎస్సార్ హయాంలో డీఎస్సీ నోటిఫికేషన్ తర్వాత పరీక్షకు 100 రోజులు గడువు ఇచ్చిన సంగతి వారసుడు జగన్ కు గుర్తులేదా?
7. ఇచ్చిన సిలబస్ ప్రకారం ఒక్కో అభ్యర్థి 150 పుస్తకాలు చదవాలని మీకు తెలియదా?
8. రోజుకు 5 పుస్తకాలు చదవడం అభ్యర్థులకు సాధ్యమయ్యే పనేనా?
9. మానసిక ఒత్తిడికి గురి చేసి నిరుద్యోగులను పొట్టనబెట్టుకోవాలని కుట్ర చేస్తున్నారా? ఇది కక్ష సాధింపు చర్య కాదా?

నవరత్నాలు జాతి రత్నాలు అని చెప్పుకునే జగనన్న, ఆయన చుట్టూ ఉండే సకలం శాఖ మంత్రులు దమ్ముంటే ఈ 9 ప్రశ్నలకు సమాధానం చెప్పాలి... అంటూ షర్మిల సవాల్ విసిరారు.

## షర్మిలకు ఆ ఒక్క గుర్తింపే



ఏపీలో టైమ్ పాస్ రాజకీయాలు చేయడానికి వచ్చిందంటూ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై మంత్రి రోజా విమర్శలు గుప్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని... అందుకే జనసేనాని పవన్ కల్యాణ్ ను వీరు రంగంలోకి దించారని చెప్పారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ మాటలు కూడా విని విని బోర్ కొట్టడంతో షర్మిలను రంగంలోకి దించారని ఎద్దేవా చేశారు. షర్మిల మాట్లాడుతున్న ప్రతి మాట కూడా చంద్రబాబు స్క్రిప్టేనని అన్నారు. చంద్రబాబుకు షర్మిల తన కొడుకు పెళ్లి కార్డు ఇచ్చిందని... వైఎస్సార్ ను పంచలూడదీసి కొడతానన్న పవన్ ఇంటికి కూడా వెళ్లి వెడ్డింగ్ కార్డు ఇచ్చిందని రోజా విమర్శించారు. చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డితో షర్మిల పొత్తు పెట్టుకుందని అన్నారు. వినేవాడు వెర్రివాడైతే... చెప్పేవాడు షర్మిల అని వ్యాఖ్యానించారు.



## కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు ఎందుకు కోరడం లేదు : కాంగ్రెస్‌కు కిషన్ రెడ్డి సూటిప్రశ్న

వరంగల్: తెలంగాణ ప్రభుత్వం ముందుకు వస్తే.. కాళేశ్వరంపై దర్యాప్తు చేయడానికి సీబీఐ సిద్ధంగా ఉందని కేంద్రం ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. గత సీఎం, బీఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కోరడంలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. వరంగల్ పర్యటనలో హనుమకొండలోని స్తంభాల గుడి కళ్యాణ మండపం, వరంగల్లోని కాకతీయ జరుగుతున్న పనులను మంత్రి కిషన్ రెడ్డి సందర్శించారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన నాణ్యత, ప్లానింగ్, డిజైనింగ్ అక్రమాలను బయటపట్టడానికి విజిలెన్స్కు సామర్థ్యం ఉండదన్నారు. బీఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మేము వివరాలు కోరితే.. మాదగ్గర వివరాలు లేవని ప్రాథమిక సమాచారం ఇచ్చారని.. డ్యామ్ సేఫ్టీ అథారిటీ దేశవ్యాప్తంగా ప్రాజెక్టుల రక్షణ చూస్తుందన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని వార్తలు రాగానే.. వెంటనే అక్టోబర్ 22న తాను కేంద్ర జలశక్తి మంత్రికి లేఖ రాసినట్లు కిషన్ రెడ్డి గుర్తుచేశారు. లక్ష కోట్లు ఖర్చు పెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మించిందని, అప్పుడే పిల్లర్లు కుంగిపోయాయని, ప్రాజెక్టు నాణ్యతపై దర్యాప్తు చేపట్టి.. చర్యలు తీసుకోవాలని నేను ఉత్తరం రాశానన్నారు. తర్వాతి రోజే.. భారత ప్రభుత్వ జలశక్తి శాఖ డ్యామ్‌సేఫ్టీ అథారిటీ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసి మేడిగడ్డకు పంపామని తెలిపారు. అక్టోబర్ 24, 25న ఆ రెండు రోజులు డ్యామ్ సేఫ్టీ అథారిటీ రాష్ట్ర అధికారులను వివరాలు అడిగిందని చెప్పారు. గతేడాది నవంబర్1న డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఒక ప్రాథమిక నివేదిక తయారు చేసి రాష్ట్రానికి పంపింది. దాని ప్రకారం ప్రాజెక్టు సర్వే, ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, ఆపరేషన్, నిర్వహణ ఏదీ సరిగ్గా లేవని వెల్లడించిందని కిషన్ రెడ్డి తెలిపారు.

# నిజాల నిగ్గు తేలుస్తాం

● కాళేశ్వరంలో వెలుగు చూస్తున్న అవినీతి భాగోతం ● పూర్తి విచారణ జరిపి తప్పు చేసిన వారిని శిక్షిస్తాం ● మేడిగడ్డలో సర్కారు రణ గర్జన ● కాళేశ్వరం గొప్పతనం చెబుతాం రండి కేసీఆర్ అంటూ ఎద్దేవా ● మేడిగడ్డకు రేవంత్ రెడ్డి బృందం రాకతో కదలిక ● కుంగిన చోట అనువణువు పరిశీలించిన ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, సిపిఐ మజ్లిస్ నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు మంగళవారం మేడిగడ్డ సందర్శన తెలంగాణ రాజకీయాల్లో హాట్ హాట్ గా మారింది మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ నుండి నాలుగు బస్సుల్లో మేడిగడ్డకు చేరుకున్నారు. ఈ పర్యటనకు బీఆర్ఎస్, బిజెపి సభ్యులు దూరంగా ఉన్నారు. అంతకుముందు తెలంగాణ అసెంబ్లీలో నీటిపారుదల శాఖ పని తీరు, ప్రాజెక్టుల నిర్మాణం, నిర్ణయాలు, నిర్లక్ష్యం, అవకతవకలు వంటి అన్ని అంశాలను శాసనసభలో చేర్చించేలా త్వరలో శ్వేత పత్రం విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు వీలుగా మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన చోటును, అన్నారం, సుందిళ్ళ బ్యారేజిల స్థితిగతులను స్వయంగా చూసి తెలుసుకునేందుకు వీలుగా శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులందరూ మేడిగడ్డ సందర్శనకు రావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు, మరో సీనియర్ మాజీ మంత్రి కడియం శ్రీహరి తప్పనిసరిగా ఈ సందర్శనకు వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టును ప్రపంచంలోనే అద్భుతంగా తీర్చిదిద్దిన తీరును సభ్యులకు తెలియజేయాలని కోరారు. హరీష్ రావును ఉద్దేశించి కాళేశ్వరరావు అంటూ వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ కోసం ప్రత్యేకంగా బేగంపేట ఎయిర్పోర్ట్ లో హెలికాప్టర్ ను ప్రభుత్వం సిద్ధంగా ఉంచిందని తెలిపారు. రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేసేందుకు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును 2008 లో నాటి ప్రభుత్వం 38 వేల 500 కోట్ల రూపాయిలతో టెండర్లు పిలిచినట్లు, అయితే గత ప్రభుత్వం రీడిజైన్ పేరుతో లక్షా 47 వేల కోట్ల రూపాయిలకు అంచనా వ్యయాన్ని పెంచిందనీ ఆరోపించారు.

కేంద్ర డ్యాం సేఫ్టీ అధికారులు మేడిగడ్డ నిర్మాణ లోపాలతో కుంగినట్లు చెబుతూ ఉంటే, గత ప్రభుత్వం ఇసుక కదిలి బ్యారేజ్ కుంగిందని చెప్పినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కుంగిన బ్యారేజిని ఎవరూ చూడకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారనీ, కొందరు అధికారులు ఫైళ్ళు మాయంచేసినట్లు కథనాలు వెలువడిన నేపథ్యంలో నిజానిజాలను స్వయంగా చూసి శాసనసభ్యులు తెలుసుకునేందుకు మేడిగడ్డ బ్యారేజి సందర్శనను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో వాస్తవాలు రాష్ట్ర ప్రజలకు తెలిసి తీరాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కాగా, మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు శాసనసభ్యులు వెళ్ళేందుకు వీలుగా స్పీకర్ గడ్డం ప్రసాద కుమార్ సభను బుధవారం నాటికి వాయిదా వేశారు.

**మేడిగడ్డ వద్ద సందడి**

నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్ , తుమ్మల నాగేశ్వర రావు, డి .శ్రీధర్ బాబు, సీతక్క తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున రావడంతో కుంగిపోయిన మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద సందడి నెలకొంది. వాస్తవానికి ఈ ఘటన జరిగిన అనంతరం మేడిగడ్డ వద్ద బ్యారేజ్ పై రాకపోకలను అధికార యంత్రాంగం నిషేధించింది. కానీ ముఖ్యమంత్రి వస్తున్నందువల్ల ఒక్కరోజు కోసం నిబంధనలను సడలించారు. మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు మీడియాను ఉద్దేశించి ప్రసంగించారు. కెసిఆర్ ప్రభుత్వ డొల్లతనాన్ని నిలదీశారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన కాళేశ్వరం ఘటనపై అసలు నిజాలను విచారణ ద్వారా వెలికి తీస్తామని కూడా స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలతో పాటు మజ్లిస్, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కూడా పెద్ద ఎత్తున మేడిగడ్డకు వచ్చిన వారిలో ఉన్నారు.

# హోరా... హోరీ

## వేడెక్కుతున్న తెలంగాణ రాజకీయం

● ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీల ఆరాటం ● అటు మేడిగడ్డ, ఇటు నల్గొండ ఘటనలతో తెలంగాణలో నీటి మంటలు ● నల్లగొండ వేదికగా కేసీఆర్ గర్జన ● మేడిగడ్డలో రేవంత్ రెడ్డి రణ నినాదం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:లోక్సభ ఎన్నికలు సమీపిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు కయ్యానికి కాలు దువ్వాయి. ఢీ అంటే ఢీ అంటున్నాయి. నదీ జలాల అంశాలపై పరస్పరం సమరానికి సంసిద్ధం అయ్యాయి. ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి గేరు మార్చింది. అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధానికి దిగింది. కృష్ణా జలాల పంపిణీ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తోన్న విధానాలకు నిరసనంగా నల్గొండ గడ్డ మీద సమర శంఖారావాన్ని పూరించింది. ఈ సభలో పాల్గొనడానికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు నల్లగొండ సభలో పాల్గొన్నారు. నల్లగొండలో మా నీళ్లు మాకే పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఇదే నినాదంతో భవిష్యత్తులో కృష్ణా జలాల కోసం పోరాటం సాగిస్తామని తేల్చి చెప్పారు ఆ పార్టీ నాయకులు. కాంగ్రెస్ పాలనలో నీటి హక్కులు కృష్ణార్పణం అయ్యాయంటూ మండిపడుతున్నారు. తెలంగాణను పోరాడి తెచ్చుకున్నదే సాగు నీళ్ల కోసమని గుర్తు చేస్తోన్నారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వం ఎప్పుడు రాజీపడలేదని, కాంగ్రెస్ సర్కార్ మాత్రం వెండి పల్లెంలో కృష్ణా నదీ జలాల నిర్వహణ బాధ్యతను కేంద్రానికి అప్పగించిందంటూ ఆరోపిస్తోన్నారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం, రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారిందనే ఆందోళనను వ్యక్తం చేస్తోన్నారు. జనవరి 17వ తేదీన జరిగిన భేటీలో ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రం పరిధిలోకి చేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తీవ్ర తప్పిదంగా అభివర్ణిస్తోన్నారు బీఆర్ఎస్ నాయకులు. కాంగ్రెస్ అనుసరిస్తోన్న తెలంగాణ వ్యతిరేక విధానాలను ప్రతి గడపకూ తీసుకెళ్తామని తేల్చి చెబుతున్నారు. అదే సమయంలో మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు ప్రత్యేక బస్సులో బయలుదేరి వెళ్లారు. గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మహదేవపూర్ మండలం పరిధిలోని యల్లంపల్లి- మేడిగడ్డ మధ్య గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఈ బ్యారేజీని నిర్మించింది. ఈ బ్యారేజీలో పగుళ్లు రావడం, గేట్లు కుంగిపోవడం వల్ల దీని నిర్మాణంలో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందని ఆరోపిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ప్రత్యక్షంగా దీన్ని తిలకించి.. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

రాజకీయ ఆధిపత్యం నేపథ్యంలో ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం వేడెక్కింది. నువ్వా నేనా అనే రీతిలో నిజాల నిగ్గు తేలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగటించారు. కెసిఆర్ ప్రభుత్వానికి సంబంధించి ఇప్పటికే వివిధ రకాల నివేదికను అందాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ ప్రాతిపదికన అవినీతికి పాల్పడిన వారిని శిక్షించేందుకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. తమ ప్రభుత్వానికి ప్రధాన ప్రత్యక్ష పార్టీ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరారు. 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, ఇప్పుడు ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్నారని తెలిపారు. అయితే అలాంటి నాయకుడు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని సూటిగా ప్రశ్నించారు. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ప్రభుత్వ ప్రయత్నాలను తిప్పికొడుతున్నారు. ఈ మేరకు మంగళవారం నల్లగొండలో జరిగిన సభలో కెసిఆర్ మరోసారి గర్జించారు. మేడిగడ్డ ఘటనను చాలా తేలికగా పరిగణించడం జరిగింది.

# ఎమ్మెల్సీ కవితతో జగిత్యాల బీఆర్ఎస్ కౌన్సిలర్ల భేటీ

## వైస్ ఛైర్మన్‌పై అవిశ్వాసంపై వెనక్కి తగ్గిన కౌన్సిలర్లు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ఆ పార్టీకి చెందిన జగిత్యాల కౌన్సిలర్లు మంగళవారం నాడు హైదరాబాద్ లో భేటీ అయ్యారు. వైస్ చైర్మన్ పై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ నేతృాఎత్వంలో కౌన్సిలర్లు ఎమ్మెల్సీ కవితతో కీలక మంతనాలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ పార్టీ అందరికీ అవకాశాలు ఇచ్చిందని, భవిష్యత్తులోనూ సమానావకాశాలు కల్పిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో పార్టీ మరింత బలోపేతమై ప్రజల ఆశీర్వాదాన్ని సంపాదిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని స్పష్టం చేశారు. అధికార పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలపై గట్టిగా పోరాటం చేయవలసిన ఈ తరుణంలో అందరూ కలిసికట్టుగా ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

కాబట్టి అవిశ్వాస తీర్మానంపై పునరాలోచన చేయాలని సూచించారు. దాంతో ఎమ్మెల్సీ కవిత సూచనల మేరకు అవిశ్వాస తీర్మానంపై వెనక్కి తగ్గాలని కౌన్సిలర్లు అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. బుధవారం నాడు అవిశ్వాస తీర్మానంపై జరగబోయే ఓటింగ్ లో పాల్గొనబోమని కౌన్సిలర్లు ప్రకటించారు.

# కెసిఆర్‌ను తిరగనివ్వని దమ్ము ఎవరికీ లేదు

● పులిలాగా పోరాడుతా పిల్లిలాగా దాచుకోను ● కాలు విరిగినా కట్టె పట్టుకుని వచ్చానన్న కేసీఆర్ ● నీళ్లు లేకపోతే మనది జీవన్మరణ సమస్య అన్న కేసీఆర్ ● ఇది చావో, రేవో తేల్చుకోవాల్సిన సమయం అని వ్యాఖ్య ● చివరి శ్వాస వరకు తెలంగాణకు అన్యాయం జరగనివ్వనన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసి చివరకు చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ సాధించానని తనను తిరగనివ్వరా ఎవడికి దమ్ము ఉందని మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. కృష్ణానది జలాలను కేఆర్ఎంబికి ఇవ్వడం నిరసిస్తూ మంగళవారం నల్గొండ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కేసీఆర్ చలో నల్లగొండ అంటే కేసీఆర్ను తిరగనివ్వం అని అంటరు. ఇంత మొగోళ్లా..? కేసీఆర్ను తిరగనివ్వరంట.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్నే తిరగనివ్వరా..? ఏం చేస్తరు చంపేస్తరా..? దా.? చంపుతావా ఏపాటి చంపుతావో దా..? కేసీఆర్ను చంపి మీరు ఉంటారా ఇది పద్ధతా ప్రతిపక్ష పార్టీ తప్పకుండా ప్రజల తరవున వస్తది. ప్రజల మధ్య అడుగుతది. మీకు దమ్మంటే మేం చేసిన దానికంటే మంచిగా చేసి చూపియ్. కరెంట్ మంచిగా ఇచ్చి చూపియ్.. ఆగమాగం కావొద్దు. పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేయాలి. దాని గురించి మాటలేదు. ఖమ్మంలో సీతారామ పూర్తి చేయాలి. దాని గురించి ముచ్చట లేదు. గురుకులాలు ఎక్కువ పెట్టాలి.. ఆ ముచ్చట లేదు. కరెంట్ మంచిగా ఇవ్వాలి.. ఆ ముచ్చట లేదు. ఇవన్నీ మాయం చేసి బలాదూర్గా తిరుగుదాం అనుకుంటున్నారా..? తిరగనివ్వం జాగ్రత్త అని చెబుతున్నాం. తప్పక నిలదీస్తాం. ఎండగడుతాం అని కేసీఆర్ హెచ్చరించారు.. ఈ రాష్ట్రానికి మేం చేసిన కాడికి చేశాం. ఫలితం చూశాం. ఒకనాడు ఏడ్సిన తెలంగాణ.. నేడు మూడు కోట్ల టన్నుల వడ్లు పండించింది. రైతుబంధు ఇవ్వడానికి కూడా చేతనైత లేదు. ఇంత దద్దమ్మలా..? రైతుబందు కూడా ఇవ్వరా..? అన్నదాతలను పట్టుకుని రైతుబంధు అడిగినోన్ని చెప్పుతో కొట్టమంటావా..? ఎన్ని గుండెల్రా మీకు..? ఎట్ల మాట్లాడుతారు.. కండకావరమా..? కండ్లు నెత్తికి వచ్చినాయా..? ప్రజలను అలా అనొచ్చా..? ఒక్క మాట చెబుతున్నా జాగ్రత్త.. నోటి దరుసుతో మాట్లాడేటోళ్లరా చెప్పులు పంటలు పండించే రైతులకు కూడా ఉంటాయి. రైతుల చెప్పులు ఎట్ల ఉంటయి.. బందోబస్తుగా ఉంటాయి.. గట్టిగా ఉంటయి.. ఒక్కటే చెప్పు దెబ్బతో మూడు పళ్లు ఊసిపోతాయి. దానికోసమేనా మీరు అడిగేది. ఇది మర్యాదనా.. గౌరవమా..? ప్రజలను గౌరవించే పద్ధతా..? చేతకాకపోతే జర తర్వాత ఇస్తా.. లేదంటే మాకు చేయొస్తే లేదు అని చెప్పాలి. కానీ అడిగినోని చెప్పుతో కొట్టాలి అని అంటారా..? అని కేసీఆర్ ధ్వజమెత్తారు. కాలు విరిగినా కట్టె పట్టుకుని మీకోసం వచ్చానని చెప్పారు. తాను నిలబడలేనని, కూర్చొనే మాట్లాడతానని తెలిపారు. ఇది రాజకీయ సభ కాదని ఉద్యమ సభ, పోరాట సభ అని చెప్పారు. ఐదు జిల్లాల జీవన్మరణ సభ అని అన్నారు. నీళ్లు లేకపోతే మన బతుకు లేదని అన్నారు. మన నీళ్లను కాజేయాలనుకుంటున్న వాళ్లకు ఈ సభ ఒక హెచ్చరిక అని చెప్పారు. కృష్ణా జలాలు మన జీవన్మరణ సమస్య అని చెప్పారు. కృష్ణా జలాల్లో మన వాటాను మనం సాధించుకోవాలని అన్నారు. ఇది చావో, రేవో తేల్చుకోవాల్సిన సమయం అని చెప్పారు. తన తుదిశ్వాస వరకు తెలంగాణకు అన్యాయం జరగనివ్వనని వులిలా లేచి కొట్లాడతానే తప్ప, పిల్లిలా ఉండనని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పోయిందని చెప్పారు. ఫ్లోరైడ్ భూతంపై గతంలో ఏ నాయకుడూ పోరాడలేదని అన్నారు. నా రాష్ట్రం, నా గడ్డ అనే ఆరాటం ఉంటే ఎక్కడి వరకైనా పోరాడొచ్చని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పాలిచ్చే బర్రెను కాకుండా దున్నపోతును తెచ్చుకున్నారని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పోరాటం చేసి తెచ్చుకున్న రాష్ట్రాన్ని పదేళ్లు పాలించానని చెప్పారు. తెలంగాణ కోసం చివరి శ్వాస వరకు పోరాడుతానని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన
నిట్ నెం. 76 To 78/PA to EE/NLG/2023-24, తేది: 14-02-2024
పనుల సంఖ్య: 03. పనులు, మొత్తం: రూ. 70.57 లక్షలు, టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మరియు బిడ్ డాక్యుమెంట్ దాఖలు: 14-02-2024న మ॥ 3.30 గం॥ల నుండి 17-02-2024 సా॥ 3.30 గం॥ల వరకు. సాంకేతిక బిడ్ ప్రారంభ తేదీ: 17-02-2024న మ॥ 4.00 గం॥లకు. ధర బిడ్ ప్రారంభ తేదీ: 17-02-2024న మ॥ 5.00 గం॥లకు. తేదీ: 14-02-2024 నుండి 17-02-2024 వరకు టెండరు డాక్యుమెంట్లు అందుబాటులో ఉండును. వివరాలకు www.tender.telangana.gov.in లో చూడవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్ (ర&భ) జిల్లా కార్యాలయం, నల్లగొండ
DIPR.RO.No.2684-DP/CL/Advt/1/2023-24, Dt : 13-02-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
EE-Div16/EE/Divn.16/(SBZ)/GHMC
నిట్ నెం.38/Cir-16/Engg-Div-16/SBZ/GHMC/2024, తేదీ: 13-02-2024
పని పేరు: అంబర్‌పేట్ సర్కిల్-16, సికింద్రాబాద్ జోన్, GHMC నందు నిర్వహణ (జంగల్ క్లీనింగ్ & వైట్‌వాష్) పనులు. మొత్తం టెండర్ వ్యయం: రూ. 7.03 లక్షలు క్రమ సంఖ్య 1 నుండి 7 వరకు ప్రారంభ తేదీ 13/02/2024 మ॥ 3:30 గం॥ల నుండి : బిడ్ అందుకోవడానికి చివరి తేదీ & సమయం : 16/02/2024 మ॥ 3:30 గంటలకు. శ్రీ B.V.S. రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, సర్కిల్-16 అంబర్‌పేట్, సికింద్రాబాద్ జోన్, GHMC సెల్: 6309920591/6309919062. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరునామా, డివిజన్-16, SBZ, GHMC అబిడ్స్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. మరిన్ని వివరాలను ఈ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, SBZ, GHMC
DIPR.RO.No.10402-PP/CL/Advt/1/2023-24 , Dt : 13-02-2024


# గురుకుల విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి

● పరిపాలన ప్రక్షాళన చేయాలి ● సీఎం రేవంత్ రెడ్డికి ఆర్ కృష్ణయ్య బహిరంగ లేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు రోజుకొక పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి లేఖ రాశారు. సూర్యాపేట, భువనగిరి పాటు ఇటీవల 65 మంది బాల, బాలికలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. రెసిడెన్షియల్ పాఠశాలల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలు పాలన పూర్తిగా దెబ్బతున్నాయి. పిల్లలకు నాసిరకం ఆహారం పెడుతున్నారు. అవినీతి పెరిగి పోయింది. పైగా ఒక్కొక్క గురుకుల పాఠశాలలో 1000 నుంచి 2000 మంది విద్యార్థులు కిక్కిరిసి ఉన్నారు. దీని మూలంగా విద్యార్థుల చదువు, ఆరోగ్యం దెబ్బతింటున్నా యి. పాములు కరిచి కొందరు చనిపోయారు. ఆరోగ్యం దెబ్బతిని చదివి కొందరు చనిపోయారు. భువనగిరిలో అమ్మాయిని కొందరు చంపి దానిని కప్పివుచ్చడానికి తల్లిదండ్రుల మీద, బిసి సంఘ నాయకుల మీద పోలీసులు తప్పుడు కేసులు పెట్టారు. ఎంతో గొప్ప ఆశయంతో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 1982-83 లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి ఎస్సీ/ఎస్టీ/బీసీలకు నాణ్యమైన విద్యా కోసం గురుకుల పాఠశాలల స్కీం పెట్టించాం. ఇన్ని సంవత్స రాలుగా సజావుగా నడిచాయి. కానీ ఇటీవల కొందరు అధికారులు 10 సంవత్స రాలుగా ట్రాన్స్ పర్లు లేక పాతుకుపోయి నిర్లక్ష్యం చేస్తున్నారు. దీని మూలంగా మొత్తం వ్యవస్థ చెడిపోయింది. కీసరలోని బీసీ గురుకుల పాఠశాలలో తరచూ విషపురుగులు సంచరిస్తున్నాయి. యాచారం గురుకుల పాఠశాలలో బాత్రూం 8లేనందున పాఠశాల పక్కన గల చెరువులోకి వెళ్లి కాలకుత్యాలు చేస్తున్నారు. గతంలో కొంతమంది అందులో పడ్డారు. భూపాలపల్లి జిల్లా బీసీ గురుకుల బాలుర పాఠశాలలో తాగేందుకు మంచినీళ్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతు న్నారు. కాగజ్ నగర్ గురుకుల బాలికల పాఠశాలలో తలనొప్పికి జండుబాం రాసుకోమన్నారు. దాంతో సమయానికి టాబ్లెట్స్ ఇవ్వకపోవడంతో ఐశ్వర్య అనే అమ్మాయి చని పోయింది. కొమరం భీం, ఆసిఫాబాద్ బాలుర గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో 83 మంది హాస్పిటల్ లో పడ్డారు. ఆసిఫాబాద్ జిల్లా గురుకుల పాఠశా లలో 15 రోజుల్లో అనారోగ్యం కారణంగా గురుకుల అధికారుల నిర్లక్ష్యం కారణంగా 5 మంది విద్యార్థులు చనిపోయారు. షాద్ నగర్ గురుకుల పాఠశాలలో బాలుర వసతి గృాఎహంలో ఎలుకలు కరవడంతో ఆసుపత్రి పాలయ్యారు. యాదాద్రి భువనగిరి బాలికల పాఠశాలలో ఇద్దరు అమ్మా యిలు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పై విషయాలపై దర్యాప్తు జరిపించి విద్యార్థినిల ఆత్మహత్యలు పునరావృాఎతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కేటీఆర్, హరీశ్ రావులను అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులను కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. నల్గొండలో బీఆర్ఎస్ నిర్వహిస్తున్న బహిరంగ సభకు వారు హైదరాబాద్ నుంచి బయలుదేరారు. వీరిని వీటీ కాలనీ వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. 'కేటీఆర్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని చక్కదిద్దారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ వీపులకు గో బ్యాక్ కేసీఆర్ అనే స్టిక్కర్లు అంటించుకున్నారు.

MTAR TECHNOLOGIES LIMITED

✓ Total Income of ₹ 118.9 Cr for Q3 FY24 ✓ EBIDTA of ₹ 23.9 Cr for Q3 FY24
✓ PAT of ₹ 10.4 Cr for Q3 FY24

EXTRACT OF UN-AUDITED FINANCIALS RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED DECEMBER 31, 2023

(Amount in INR in Crores)

| Sl. No. | Particulars | Standalone | | | Consolidated | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Quarter Ended 31 Dec 2023 | Nine Months ended 31 Dec 2023 | Quarter ended 31 Dec 2022 | Quarter Ended 31 Dec 2023 | Nine Months ended 31 Dec 2023 | Quarter ended 31 Dec 2022 |
| | | Un-Audited | Un-Audited | Un-Audited | Un-Audited | Un-Audited | Un-Audited |
| 1. | Total Income from Operations | 118.81 | 442.90 | 165.98 | 118.86 | 443.21 | 165.92 |
| 2. | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items#) | 13.03 | 65.81 | 42.38 | 12.89 | 65.85 | 42.05 |
| 3. | Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items#) | 13.03 | 65.81 | 42.38 | 12.89 | 65.85 | 42.05 |
| 4. | Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items#) | 10.56 | 51.20 | 31.72 | 10.45 | 51.24 | 31.45 |
| 5. | Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)] | 10.56 | 51.20 | 31.88 | 10.45 | 51.24 | 31.45 |
| 6. | Equity Share Capital | 30.76 | 30.76 | 30.76 | 30.76 | 30.76 | 30.76 |
| 7. | Earnings Per Share (of Rs. 10 /- each) (for continuing and discontinued operations) - | | | | | | |
| | 1. Basic: | 3.43 | 16.65 | 10.31 | 3.40 | 16.66 | 10.22 |
| | 2. Diluted: | 3.43 | 16.65 | 10.31 | 3.40 | 16.66 | 10.22 |

Note: The above is an extract of the detailed format of Quarterly/Annual Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Annual Financial Results are available on the websites of the Stock Exchange(s) www.nseindia.com and www.bseindia.com and on company website www.mtar.in.

For and on Behalf of Board
Sd/-
Parvat Srinivas Reddy
Managing Director
DIN: 00359139

Place : Hyderabad
Date : 13 February 2024

Registered and Corporate Office: 18, Technocrats Industrial Estate, Balanagar, Hyderabad 500 037, Telangana, India.
Tel: +91 40 4455 3333; E-mail: shubham.bagadia@mtar.in; Website: www.mtar.in; Corporate Identity Number: L72200TG1999PLC032836

సూర్య
విజయవాడ
బుధవారం
14 ఫిబ్రవరి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

వ్యవసాయంలో విషపూరితమైన క్రిమిసంహారక మందులను అధికంగా ఉపయోగించడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సమస్యలపై తీవ్రమైన ఆందోళనలు పెరిగాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా పురుగుమందుల వాడకం వల్ల 3 మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది, మరియు సంవత్సరానికి 20,000 మంది మరణిస్తున్నారనీ అంచనా వేసింది. సంతాన ఉత్పత్తి కూడా తగ్గుతుంది. ఈ పురుగుల మందు వలన ప్రజల ఆరోగ్యం, భూమి, పర్యావరణం దెబ్బతింటున్నాయి.

ప్రపంచంలో పురుగుల మందుల ఉత్పత్తుల్లో అమెరికా, జపాన్, చైనా, మరియు భారతదేశం నాలుగో స్థానంలో ఉన్నాయి. పురుగుల మందుల ఉత్పత్తుల్లో భవిష్యత్తులో భారతదేశం "The Global Manufacturing Hub తయారయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం భారతదేశం ప్రతి సంవత్సరం సుమారు 54,140 మెట్రిక్ టన్నుల పెస్టిసైడ్స్‌ను ఉపయోగిస్తు న్నాము. మొదటి స్థానంలో మహారాష్ట్ర 13,175 మెట్రిక్ టన్స్, రెండో స్థానంలో పంజాబ్ 11,688 మెట్రిక్ టన్నుల పురుగుల మందులను ఉపయోగిస్తున్నారు. దేశంలో పెస్టిసైడ్స్ మూలంగా ప్రతి సంవత్సరం 42 వేల కోట్ల రూపాయల టర్నోవర్ అవుతున్నట్లు అంచనా!

వ్యవసాయ ఉత్పత్తులను పెంచి, పంటలను కాపాడే లక్ష్యంతో వ్యవసాయలో

## పురుగుల మందులు లేని వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి"

పురుగుల మందులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. భారతదేశంలో ప్రభుత్వ ఆమోదం పొందిన 318 పురుగుమందుల కంపెనీలు ఉన్నాయి. ప్రపంచంలో ఒక హెక్టార్‌కు సగటున 500 గ్రాముల పురుగుల మందులు ఉపయోగిస్తున్నారు. భారతదేశంలో ఒక హెక్టారుకు 381 గ్రాముల పురుగుల మందులు వాడుతున్నాము. ప్రపంచ సగటు కంటే తక్కువ. ముఖ్యంగా కూరగాయల సాగులో దాదాపు 13 - 14% వరకు పురుగుమందులు వాడతారు, మిరప, బెండకాయ లో హెక్టారుకు 5.13 గ్రాముల పురుగుల మందును వాడుతున్నారు. దేశంలో రైతులు ఎక్కువగా నిరక్షరాస్యులు కావడంతో పురుగుల మందుల వాడకం దుకాణం యజమానిపై ఆధారపడి వాడుతున్నారు. ఏ రోగానికి ఏ మందు కొట్టాలో ఎంతో మోతాదులో కొట్టాలో కూడా రైతుల పెద్ద అవగాహన లేదు. పురుగుల బారి నుండి పంటను రక్షించుకొని ఎక్కువ దిగుబడి రావాలని రైతులు పురుగుల మందు ఉపయోగిస్తున్నారు. విచక్షణారహిత వినియోగం పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా మానవులకు ఆరోగ్యానికి కూడా హానికరం. హరిత విప్లవం యొక్క ప్రారంభం అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధి కోసం వ్యవసాయ రసాయనాల విస్తృత వినియోగం. తత్ఫలితంగా దేశం ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించింది.

దేశంలో 234 పురుగుమందులలో 24 రకాల పెస్టిసైడ్స్ క్యాన్సర్ కారకాలుగా గుర్తించబడ్డాయి. కూరగాయలు మరియు పండ్లలో క్రిమిసంహారక మందులను నిరంతరం ఉపయోగించడం వల్ల మానవ శరీరంలో ఈ పురుగుల మందుల రసాయనాలు పేరుకుపోయి, ఫలితంగా క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయి. దేశంలో ప్రజలు వారి ఆహారం ద్వారా ప్రతిరోజూ 0.5 మిల్లీగ్రాముల క్రిమిసంహారకాలను తీసుకుంటున్నారని "నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ నివారణ మరియు పరిశోధన కేంద్రం" వెల్లడించింది. "రాజీవ్ గాంధీ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ మరియు పరిశోధనా కేంద్రం" భారతదేశంలో క్యాన్సర్ కు మొదటి కారణం పొగాకు రెండవ కారణం పురుగుల మందులు వాడకం అని ధ్రువీకరించింది. పురుగుమందుల, రసాయనిక ఎరువుల ఉపయోగంతో మెదడు, కాలేయ, చర్మం పునరుత్పత్తిని , పక్షుల జనాభా తగ్గడానికి దారితీస్తుంది. పక్షుల, జంతువుల మరణాలపై ప్రభావం చూపుతుంది. పురుగుల మందులు మరియు రసాయనిక ఎరువులు వాడడం మూలంగా భూమిలో రోజు రోజుకు వానపాముల సంఖ్య తగ్గిపోవడంతో పంటల ఉత్పత్తి తగ్గుతుంది. క్రిమిసంహారకాలను, రసాయన ఎరువులు పొలానికి ప్రయోగించినప్పుడు అది మొదట మట్టిని కలుషితం చేస్తుంది తరువాత భూగర్భ జలాలను కలుషితం చేస్తాయి. తాగే నీటి పైన ప్రభావంతో పుట్టే పిల్లలు వివిధ రకాల అంగవైకల్యంతో పుడతారు. నరాల సంబంధమైన వ్యాధులు అల్జీమర్, బ్లడ్ ప్రెజర్, గుండె సంబంధమైన వ్యాధులు, కాలేయ వ్యాధులు, కంటి సమస్యలు లాంటి అనేక రకమైన వ్యాధులు వస్తాయి.

కాబట్టి రైతులు అవసరం మేరకే పురుగుల మందులను, రసాయనిక ఎరువులను వాడాలి. పురుగుల మందులను రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని దాని వల్ల వచ్చే నష్టాలను రైతులకు ప్రభుత్వాలు వివరించాలి. పురుగుల మందుల, రసాయనిక ఎరువుల కంపెనీల పైన ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. ముఖ్యంగా ప్రభుత్వాలు పురుగుల మందులు, రసాయనిక ఎరువులు వాడని వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తేనే భవిష్యత్ తరాలకు మంచి సమాజాన్ని అందించగలము.

# హస్తినలో రైతన్నల సింహ గర్జన



- ఢిల్లీ సరిహద్దులో అన్నదాతల ఆందోళన
- డిమాండ్లు పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి
- గతంలో ఏడాదిపాటూ రైతుల ఆందోళనలు
- కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్
- రైతుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు

జాజుల దినేష్
9666238266

2020లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏడాదిపాటూ రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు చేశారు. అప్పట్లో 3 కీలక వ్యవసాయ బిల్లుల సవరణను కేంద్రం వెనక్కి తీసుకుంది. ఇప్పుడు మళ్లీ ఆందోళనకు రైతులు సిద్ధమయ్యారు. గత రాత్రి నుంచే ఢిల్లీకి ట్రాక్టర్లను తరలిస్తున్నారు. దీన్ని, ఛలో ఢిల్లీ, ఛలో పార్లమెంట్ పేర్లతో పిలుపునిచ్చారు..ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ రాష్ట్ర రైతు సంఘాలు మంగళవారం 'మెగా మార్చ్' నిర్వహించనున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు తమ ఇతర డిమాండ్లు పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చాతో పాటు మరికొన్ని రైతు సంఘాలు దాదాపు 200కు పైగా రైతు సంఘాలు మంగళవారం 'చలో ఢిల్లీకి' మార్చ్ నిర్వహించ తలపెట్టాయి. 2021లో రైతులు తమ ఆందోళనను విరమించుకున్నప్పుడు పెట్టిన షరతుల్లో. తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ పార్లమెంట్ ఎదుట నిరసనకు సిద్ధమయ్యాయి.

ఇప్పుడు తమ డిమాండ్ల సాధనకు మరోసారి హస్తిన బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వివిధ రాష్ట్రాల నుంచి ఢిల్లీకి మెగా మార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే రైతుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలతో సిద్ధం అయింది. ఇందులో భాగంగానే మార్చి 12 వ తేదీ వరకు నెల రోజుల పాటు ఢిల్లీలో 144 సెక్షన్ విధిస్తూ సోమవారం ఢిల్లీ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలోకి రైతులు ప్రవేశించకుండా కొన్ని ప్రాంతాల్లో సరిహద్దులను మూసివేసింది. ఇక మరికొన్ని సరిహద్దుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి భారీగా భద్రతా బలగాలను రంగంలోకి దింపింది. శాంతి, భద్రతల సమస్య తలెత్తవచ్చన్న ఆందోళనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు,. రైతుల నిరసనల కారణంగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశంతో పాటు హింస చెలరేగే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు దిల్లీ పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా రైతులు మంసారి కదం తొక్కేందుకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలోనే నేడు దేశ రాజధాని చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అసలు రైతులు ఎందుకు ఆందోళన చేస్తున్నారు, రైతుల డిమాండ్లలో మరికొన్ని ఉన్నాయి. 2020-21లో తమపై పెట్టిన కేసుల్ని తొలగించాలనీ, లఖింపూర్ ఖేరీ ఘటనలో బాధితులకు న్యాయం చెయ్యాలనీ, 2023 ఎలక్ట్రిసిటీ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలనీ, %మీరా%పై స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చెయ్యాలనీ, దేశవ్యాప్తంగా రైతులు, రైతు కూలీల రుణాలను మాఫీ చెయ్యాలనీ, ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి భారత్ తొలగాలనీ, వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించడం మానుకోవాలనీ, ఇంపోర్ట్ డ్యూటీ పెంచి దేశీయ రైతులను కాపాడాలనీ ఇలా చాలా డిమాండ్లను రైతులు వినిపిస్తున్నారు.

అన్నదాతలు ట్రాక్టర్ ర్యాలీని 13న ఉదయం ప్రారంభించారు. పంజాబ్ ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాది మంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ బయలుదేరారు. కొన్ని బృందాలుగా ఇంద్రప్రస్థ దిశగా కదిలింది. దీంతో దేశ రాజధాని సరిహద్దుల్లో పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కూడా ఏర్పడింది. సుదీర్ఘ ఆందోళనకు సిద్ధపడి.. అందుకు తగిన ఏర్పాట్లను చేసుకుని వచ్చినట్టు రైతులు వెల్లడించారు. ఆరు నెలలకు సరిపడే సామాగ్రి, వాహనాలకు డీజిల్‌ను తమవెంట తెచ్చుకున్నామని పంజాబ్‌కు చెందిన రైతులు తెలిపారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు ఆందోళన నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరే వరకు నిరసనను కొనసాగిస్తామని తెలియజేస్తున్నారు...

రైతులను అరెస్టులరూపంలో అరికట్టడం సాధ్యపడదు అని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. డ్రోన్ల సహాయంతో టియర్ గ్యాస్ ను ప్రయోగించడంతో, ఆందోళనకారులు తలోదిక్కు పరుగులు తీశారు. అయినా వెన్నక్కి తగ్గని అన్నదాతలు... గతంలో నిరసన తెలిపిన రైతులు ప్రభుత్వం ఇచ్చిన హామీలతో విరమించారు. అసలు ఆ హామీల అమలు ఎక్కడి వరకు వచ్చింది. మరి నేటి రైతుల ఆందోళనలపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటోందో అని దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.

# ఇండియా కూటమిలో అలుముకున్న నైరాశ్యం

- వచ్చేఎన్నికల్లో రాముడే హ్యాట్రిక్ విజయం అందిస్తాడంటున్న కమలనాథులు
- రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని తేల్చేసిన ఆమ్ ఆద్మీ, మమత బెనర్జీ
- రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయయాత్ర కలసి వచ్చేదెంతవరకు
- నితిష్ కుమార్ ఇండియా కూటమికి గుడ్ బై చెప్పడం మరో దెబ్బ




భాస్కర్ యలకుంటి
8919464488

సార్వత్రిక ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిలో నైరాశ్యం అలుముకుంటే..బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమి రాముణ్ని తలుచుకుని హుషారుగా ఉంది వచ్చేఎన్నికల్లో రాముడే తమకి హ్యాట్రిక్ విజయం ప్రసాదిస్తాడని అయోధ్య లో రామమందిరం నిర్మించి పెట్టినందుకు రాముడు బిజెపి రుణం తీర్చుకుంటాడని కమల నాథులు ధీమాగా ఉన్నారు. దీనికి భిన్నంగా ఇండియా కూటమిలోకాంగ్రెస్ పెత్తనాన్ని ప్రశ్నిస్తూ ఇప్పటికే మమతా బెనర్జీ పార్టీతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీలు వచ్చే ఎన్నికల్లో బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ తో పొత్తు ఉండదని తేల్చేశాయి. ఇది ఇండియా కూటమికి కోలుకోలేని షాకే అంటున్నారు రాజకీయ పండితులు.

రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయయాత్ర వివిధ రాష్ట్రాల మీదుగా సాగుతోంది. అయితే బెంగాల్‌లో యాత్ర అడుగుపెట్టినపుడు బెంగాల్ లో ఇండియా కూటమి భాగస్వామి పక్షమైన తృణమూల్ కాంగ్రెస్ కు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని మమతా బెనర్జీ చాలా కోపంగా ఉన్నారు. మిత్ర పక్షాలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆమె మండిపడుతున్నారు.

అంతే కాదు 42 లోక్ సభ స్థానాలున్న పశ్చిమ బెంగాల్ లో కాంగ్రెస్ పార్టీకి రెండు స్థానాలు మాత్రమే ఇస్తామని మమతా బెనర్జీ అంటున్నారట. కాంగ్రెస్ పార్టీ మాత్రం కనీసం పది స్థానాలు ఇవ్వాలని కోరుతోంది. అయితే గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కు వచ్చిన సీట్లు వరుసగా నాలుగు%ూ%రెండు మాత్రమే. ఆ బలాన్ని దృష్టిలో పెట్టుకునేకాంగ్రెస్ కు రెండు సీట్లే ఎక్కువని మమతా బెనర్జీ భావిస్తున్నట్లుందంటున్నారు.

మమతా బెనర్జీ ఇలా సీరియస్ అయిన మర్నాడే ఆమ్‌ఆద్మీ పార్టీ నేత పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సంచలన ప్రకటన చేశారు.పంజాబ్ లో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉండదని ఆయన తేల్చిపారేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగానే బరిలో దిగుతుందన్నారు. ఈ రెండు ప్రకటనల తర్వాత కాంగ్రెస్ లో కదలిక వచ్చింది. ప్రత్యేకించి మమతా బెనర్జీ అల్టిమేటం కాంగ్రెస్ లో కంగారు పుట్టించింది. ఇండియా కూటమిలో తృణమూల్ కాంగ్రెస్ చాలా కీలక భాగస్వామి అన్న కాంగ్రెస్ నాయకత్వం మమతా బెనర్జీ తమకి అత్యంత విలువైన మిత్రులు అన్నారు. మమతా ను కూల్ చేయడానికి కాంగ్రెస్ నాయకత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

ఈ రెండు తలనొప్పులతోనే కాంగ్రెస్ పార్టీ చికాకు పడుతూ ఉంటే ఇవి చాలవన్నట్లు మరో ప్రచారం కాంగ్రెస్ పార్టీలో వణుకు పుట్టిస్తోంది. ఇండియా కూటమికి కన్వీనర్ గా ఉంటారనుకున్న బిహార్ ముఖ్యమంత్రి నితిష్ కుమార్ ఇండియా కూటమికి గుడ్ బై చెప్పారు. రాజకీయంగా నమ్మదగిన వ్యక్తులు కాదు.. అని కొందరిపై అభిప్రాయాలు ఉంటాయి. అటువంటి అభిప్రాయాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మరోసారి రుజువు చేశారు. తనకు పదవులే తప్ప.. రాజకీయ విలువల్లేవని మరోమారు చాటుకున్నారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనే వాదనకు గట్టి నిదర్శనంగా నిలిచారు. గత కొద్దిరోజులుగా బీహార్‌లో జరుగుతున్న పరిణామాలు ఆదివారం తీసుకున్న కీలక మలుపులో.. బీహార్‌లో మహాకూటమికి, జాతీయ స్థాయిలో ఇండియా కూటమికి నితీశ్ రాజకీయంగా వెన్నుపోటు పొడిచారు. మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా యుద్ధం చేస్తానంటూ బీరాలు పలికిన నితీశ్.. అస్త్ర సన్యాసం చేసి.. వైరివర్గంలో చేరిపోయారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, సాయంత్రానికే మళ్లీ బీజేపీ మద్దతుతో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించారు. అయితే.. బీజేపీ-జేడీయూ చెలిమి ఎంతో కాలం మనలేదని, రాబోయే 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికలలోపే మళ్లీ మార్పు ఉంటుందని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యానించడం విశేషం. ఎందుకంటే.. నితీశ్ గత రాజకీయ చరిత్ర మొత్తం బీజేపీకి వ్యతిరేకంగా కొన్నాళ్లు, అనుకూలంగా కొన్నాళ్లు అన్నట్టు సాగుతూ వచ్చింది. ఈ క్రమంలోనే తాజాగా ఎన్డీయే కూటమిలోకి వెళ్లారు.

2014,2019 ఎన్నికల్లో వరుసగా రెండు సార్లు ఓడిపోయి ప్రతిపక్షానికే పరిమితం అయిన కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లోనూ అధికారంలోకి రాలేకపోతే ఆ పార్టీ మనుగడ చాలాకష్టం. మరో అయిదేళ్ల పాటు పార్టీని బతికించుకోవడం నాయకత్వానికి సాధ్యం కాకపోవచ్చునంటున్నారు.

తాజాగా మరోసారి ఎన్డీయే కూటమిలో చేరాలని నితిష్ ఆలోచన చేస్తూ ఉండడానికి కారణాలు ఉన్నాయంటున్నారు రాజకీయ పండితులు. అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాలరాముని విగ్రహానికి నరేంద్ర మోదీ ప్రాణ ప్రతిష్ఠ చేయడంతోనే యావద్దేశం జై శ్రీరామ్ ని వాడవాడలా ప్రచారం చేసి ఎక్కువ లోక్ సభ స్థానాలలో పాగా వేయాలన్న లక్ష్యం బాగా కనిపిస్తోందన్నది యదార్థం. ఈ క్రమంలోనే ప్రధాని మోడీ రామ

# కొనసాగుతున్న విశాఖ ఉక్కు ఉద్యమం

- దేశంలో అత్యాధునిక ప్రభుత్వరంగ ఉక్కు తయారీ దారు విశాఖ స్టీల్
- ప్లాంట్ కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేక పోవడం శోచనీయం
- ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మూడేళ్లుగా ఆందోళనలు
- విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అంటూ నాడు తెన్నేటి ఉద్యమం
- విశాఖ స్టీలు కర్మాగారాన్ని అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వ ప్రయత్నం




రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

(నిన్నటి సంచిక తరవాయి)

కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేక పోవడంతో ఇతర సంస్థలపై ఆధార పడటంతో 1998-2000 సంవత్సరంలో ఖాయిలా పరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తి లో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80% జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలి యా, దక్షిణ అమెరికా దేశాలకు చేయ బడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారత దేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6 ఎం.టి గా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3ఎం. టి కి పెంచే రూ. 8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి పాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం, భారత దేశం, ఆసియా మైనర్ లలోనే అతి పెద్దది. సంవత్సరానికి 21 మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ముడి పదార్థాల కొరత, కొవిడ్ 19 మహమ్మారి, మార్కెట్ తిరోగ మన కారణాల వల్ల 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంకు తగ్గింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేక పోవడం వల్ల ఏటా విశాఖ స్టీల్ సుమారు మూడు వేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చు చేస్తున్నది. టాటా స్టీల్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు... స్వీయ ముడి సరుకు సమకూర్పు లేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణ లో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడి బొగ్గు సరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధార పడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవు తున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణ త్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు సంస్థ నేడు ప్రైవేటు పరం కావడాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి.

"విశాఖ ఉక్కు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల హక్కు" అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్ ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్ఆర్సీపీ తో పాటు టీడీపీ, వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు), ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి), ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) లతో కూడిన ఉమ్మడి కార్యాచరణ కమిటీ (జెఎసి) పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు. విశాఖ స్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తునే ఉన్నారు.. నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిల పక్ష సమావేశాలు, కోటి సంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికీ ఉద్ధృతం అవుతున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని, ఫిబ్రవరి 12వ తేదీ నాటికి మూడేళ్లు పూర్తి అయింది. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయం వాపసు తీసుకో వాలని, తీసుకునే వరకూ దీర్ఘకాలిక పోరాటం కొనసాగు తుందని ఆందోళన కారులు స్పష్టం చేస్తూ, ధృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు

# దక్షిణ భారతం మరో దేశంగా సబబేనా..!

ప్రపంచ దేశాలలో భారత దేశం కి ఒక బహుముఖమైన సంస్కృతి ఉంటుంది, భారత దేశం భిన్నత్వం లో ఏకత్వంగా విరాజిల్లుతున్నది, ప్రపంచం లో ఉన్న ఎన్నో దేశాలు భారత దేశం పై దండయాత్రలు చేసి ఇక్కడ సంపద దోచుకొని వెళ్ళారు, అందులో బ్రిటిష్ వారు సుమారు రెండు వందల ఏళ్ల పాటు పాలించారు, దేశం లో ఉన్న సంస్కృతిని మాత్రం మర్చలేక పోయారు, దేశాన్ని ముక్కలుగా విడగొట్టలేక పోయారు,అలాంటి గొప్ప దేశం మనది,

ప్రపంచం లో లౌకిక దేశంగా భారత్ ఉంది, ఇటీవల కాలంలో పార్లమెంట్ సభ్యులు కర్నాటక ఎంపి డికె సురేష్ విమర్శనాత్మక వాఖ్య చేశారు, దక్షిణ భారతం మరో దేశంగా కావాలని అయన అన్నారు, ఎందుకంటే పెద్ద మొత్తంగా పన్నులు కడితే మళ్లీ నిధుల కేటాయింపు లో వ్యత్యాసం చూపిస్తున్నారు అని, ఉత్తర భారత రాష్ట్రాలకు ఎక్కువ కేటాయించడం, వల్ల అసహనం వ్యక్తం చేశారు అయన అన్నారు, దీనిపై చాలా నాయకులూ వివిధ రకాలుగా స్పందించారు.

దక్షిణ భారత రాష్ట్రాలు: దక్షిణ భారత లో తెలంగాణ రాష్ట్రం, ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, తమిళ్ నాడు, కేరళ లు ఉన్నాయి, ఇక్కడ ఉన్న రాష్ట్రాలు దక్కన్ మైదానం కాబట్టి, భౌగోళిక స్థితి కూడా మంచిగా ఉండ టం వల్ల పంటలు బాగా ఉత్పత్తి వస్తుంది,అందులో పాలు, వరి, సిరి ధాన్యాలు, పొద్దు తిరుగుడు,కాఫీ, మసాలా లు, లాంటివి అనేకంగా ఉత్పత్తి ఉంటుంది, వనరులు పుష్కలంగా లభిస్తాయి అందువల్ల పంటలు, వ్యవసాయ రంగం కూడా బలంగానే ఉంటుంది, అందువల్ల ఇక్కడ నుండి పెద్ద మొత్తంగా గా ఎగుమతులు అవుతాయి,ఇక్కడ నుండి టాక్స్ కూడా కట్టడం జరుగుతుంది. అందువల్ల బడ్జెట్ కేటాయింపులు లలో భేదాలు చూపుతున్నారు,

కేంద్రం అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలి

అది నుండి వివక్షే: దక్షిణ భారతం ముఖ్యంగా ద్రావిడ సంస్కృతి, ఆర్యుల దండయాత్ర వల్ల ద్రావిడ సంస్కృతి సిందూ నాగరికత మొత్తం పతనం అయ్యింది, వాళ్ళే బ్రాహ్మణులు గా ఉన్నారు, దేశం లో విభిన్న సంస్కృతి ద్రావిడ, ఇక్కడ ఒక్కో రాష్ట్రానికి ఒక భాష ఉంటుంది, ముఖ్యంగా ఉత్తరాది ఉండే వాళ్ళు అది నుండి దక్షిణ భారతం వాళ్లపై ఎక్కువ వివక్ష వ్యతిరేక దిశలోనే ఉంటుంది, వీళ్ళు ఆచారాలు సంప్రదాయాలు, ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారు, కట్టు బొట్టు అన్ని అంశాలలో వీళ్ళు ద్రావిడ సంప్రదాయానికి పూర్తిగా వ్యతిరేకంగా ఉంటారు.

హిందీ భాషను రుద్దడం: దేశంలో సుమారు ఒక్కో రాష్ట్రం ఒక్కో భాషను అధిక సంఖ్యలో మాట్లాడుతారు, అందులో హిందీ ఎక్కువ మాట్లాడే వాళ్ళు భారత దేశంలో ఎక్కువగా ఉంటాయి, అదే దక్షిణ భారత దేశంలో ఒక్కో రాష్ట్రం ఒక్కో భాషగా ఉంటుంది, అలాంటిది హిందీ భాషను రెండో భాషగా స్కూల్ లలో రుద్దుతున్నారు, దినిపై ఎన్నో ఏళ్లుగా సౌత్ రాష్ట్రాలు పోరాటాలు చేస్తూనే ఉన్నాయి, ఇది కూడా వివక్షే అని అనవచ్చు.

ఒక్కో రాష్ట్రం తమ మాతృ భాష మరిచి పోయే స్థాయి కి వచ్చాయి.సుప్రీం కోర్టు బెంచ్ : దక్షిణ భారతం పెద్దగా ఎదుర్కొనే సమస్య లలో న్యాయంకోసం దేశ అత్యున్నత న్యాయస్థానానికి వెళ్ళాలంటే సుమారు మూడు వేల కిలోమీటర్లు ప్రయాణించి వెళ్లాల్సి ఉంటది, దక్షిణ భారతం వాళ్ళకి సౌత్ లో ఒక బెంచ్ పెడితే బాగుంటది అని గతంలో అన్నారు,అయిన నేటికీ అది అమలు లేదు, ఇలా చెప్పుకొంటూ పోతే సౌత్ కి నార్త్ కి చాలానే ఉన్నాయి,

కాబట్టీ ఏది ఏమైనా అఖండ భారత్ గా ఉండే దేశం, మరో ఉద్యమానికి నాంది పలకకుండా ఉండే విధంగా చూడాలి, లేకపోతే అటు కేంద్రం కూడా రాష్ట్రాలను సమానంగా నిధుల పంపిణీ, మరియు సమస్యలు ఉండకుండా చూస్తే, బాగుంటుంది, దేశం ఒకేలా ఉండాలి దేశం లో అంతర్గత ఉద్యమాలకు తెర లేపక ముందే కేంద్రం ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుకుందాం..! జై హింద్ జై భారత్

–కిరణ్ ఫిషర్

## బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తుంది...
# మోదీ మళ్లీ ప్రధాని అవుతారు

● పార్లమెంట్ పరిధిలో 5 లక్షల స్వయం సహాయక సంఘాలకు కోట్లాది ● రూపాయల రుణాలు ఇచ్చినట్లు వెల్లడి ● 7 లక్షలపైన ఆయుష్మాన్ భారత్ కార్డులు ఇచ్చామన్న అరవింద్ ● మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా ఇవ్వటం లేదని ధ్వజం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తుందని, నరేంద్రమోదీ మరోసారి ప్రధాని అవుతారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీజేపీలో ఘర్వాపసి నడుస్తోందని... కాబట్టి బీజేపీలో పోటీ ఎక్కువగా ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 5 లక్షల స్వయం సహాయక సంఘాలకు కోట్లాది రూపాయల రుణాలు ఇచ్చామన్నారు. 7 లక్షలపైన ఆయుష్మాన్ భారత్ కార్డులు ఇచ్చామన్నారు. మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా ఇవ్వటం లేదని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా బీజేపీకి 68 శాతం ఓట్లు ఉన్నాయని... ఉత్తర భారతంలో కాంగ్రెస్కు ఒక్క పార్లమెంటు సీటు కూడా రాదని జోస్యం చెప్పారు. తెలంగాణలో 10 పార్లమెంటు స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్ మార్కెట్లో పసుపు రేటు రూ.13,999 గా ఉందన్నారు. ఈ ధర మరింతగా పెరుగుతుందన్నారు. గత రెండేళ్లుగా పసుపు రైతులకు మేలు చేసేలా స్పైసీస్ బోర్డు, పసుపు బోర్డు పని చేస్తోందన్నారు. కేంద్రం పసుపు ఎగుమతులు పెంచటం ద్వారా రైతులకు మంచి ధరలు వస్తున్నాయన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో పసుపు రైతులకు మేలు చేకూరుతుందన్నారు. మోదీ ప్రపంచ దిశా నిర్దేశకుడని రాజకీయ నాయకుడనే మాటకు అర్థాన్ని మార్చేసిన నేత ప్రధాని మోదీ అని అన్నారు.



# కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్

● సూర్య ఘర్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ ● కోటి కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల విద్యుత్ ఉచితం ● ఈక్రమంలో కేంద్రం సరికొత్త పథకం ప్రారంభం ● దరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు

డిల్లీ: సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా ఈసారి బడ్జెట్లో కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. దాని అమలుదిశగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్తును అందించేందుకు వీలుగా పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రారంభించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా ప్రకటన చేశారు. ఇందుకోసం సంబంధిత వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రారంభిస్తున్నాం. రూ.75 వేల కోట్ల పెట్టుబడితో తీసుకొస్తున్న ఈ ప్రాజెక్ట్‌.. ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించి కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీని కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం. రూఫ్టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు బ్యాంకుల నుంచి భారీ రాయితీపై రుణాలు పొందొచ్చు. ప్రజలపై ఎలాంటి వ్యయభారం ఉండదని హామీ ఇస్తున్నాం అని ప్రధాని మోదీ ఎక్స్ (ట్విటర్)లో వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ఈ పథకానికి ప్రచారం తీసుకొచ్చేందుకు.. పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీలకు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. వారు తమ పరిధిలో ఈ రూఫ్టాప్ సోలార్ వ్యవస్థను ప్రోత్సహించాలని సూచించారు. ఈ పథకంతో విద్యుత్ బిల్లులు తక్కువ రావడంతో పాటు ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు. సౌరశక్తిని, స్థిరమైన అభివృద్ధిని మరింత విస్తృతం చేద్దాం. గృహ వినియోగదారులు, ముఖ్యంగా యువత ఈ సూర్య ఘర్ పథకాన్ని బలోపేతం చేయాలని కోరుతున్నా. ఇందుకోసం పిఎంసూర్యఘర్.జిఓవి.ఇన్లో దరఖాస్తు చేసుకోవచ్చు అని మోదీ వెల్లడించారు. అయోధ్యలో రాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ ఈ పథకాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# సుదీర్ఘ నిరసనకు సిద్ధమైన కర్షకులు

● 6 నెలలకు సరిపడా ఆహారం, డీజిల్ ● డిమాండ్లు సాధించుకున్నాకే తిరిగి వెనక్కి వెళ్లాలని నిర్ణయం ● తమకు అవసరమైన సామగ్రితో డిల్లీకి చేరుతున్న రైతులు ● ఇప్పటికే చేరుకున్న వందల సంఖ్యలో ట్రాక్టర్లు, వాహనాలు



దిల్లీ: తమ డిమాండ్లను నెరవేర్చుకునే లక్ష్యంతో మంగళవారం దేశ రాజధాని దిల్లీ దిశగా అన్నదాతలు కదిలారు. ఈ ఉదయం పంజాబ్, హరియాణా నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో నగరానికి బయల్దేరారు. ఈ క్రమంలో కొన్ని కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన నిఘా నివేదిక ప్రకారం.. ఒక్క పంజాబ్ నుంచే వందల సంఖ్యలో ట్రాక్టర్లు, వాహనాలు బయల్దేరతాయని, వాటిలో అన్నదాతలు ఆరు నెలలకు సరిపడా ఆహారం, ఇతర సామగ్రిని తీసుకువస్తారని తెలిపింది. కొందరు రైతులు మీడియాతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని వెల్లడించారు. ప్రభుత్వం, పోలీసులు తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరేవరకు నిరసన కొనసాగిస్తామన్నారు. సుత్తి, రాళ్లను పగలకొట్టే పరికరాలతో సహ కావాల్సినవన్నీ మా ట్రాలీల్లో ఉన్నాయి. ఆరు నెలలకు సరిపడా రేషన్, డీజిల్తో మేం మా ప్రాంతాల నుంచి బయలుదేరాం అని ఓ రైతు మీడియాకు వెల్లడించారు. ఆయన రెండు ట్రాలీల్లో సామగ్రిని తీసుకొని పంజాబ్లోని గురుదాస్పూర్ నుంచి దేశ రాజధానికి వస్తున్నారు.

తమ యాత్రను భగ్నం చేసేందుకు ట్రాక్టర్లకు డీజిల్ దొరక్కుండా చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు. 2020-21లో ఉద్యమించిన రైతులు పలువురు ప్రస్తుత ఆందోళనలో పాల్గొంటున్నారు. అప్పట్లో వారు కొన్ని నెలల పాటు దిల్లీలో చలిని లెక్క చేయకుండా నిరసన చేపట్టారు. హామీ ఇచ్చినట్లుగా కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చలేదని, ఇప్పుడు వాటిని సాధించుకున్నాకే తిరిగి వెనక్కి వెళతామని వారు స్పష్టంచేశారు. ఇదిలా ఉంటే..దిల్లీ చలో ఆందోళన ఎలా చేపట్టాలన్న దానిపై రైతు సంఘాలు రిహార్సల్ నిర్వహించాయని, కొందరు రైతులు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, వ్యవసాయశాఖ మంత్రి అర్జున్ ముండా సహ పలువురు భాజపా సీనియర్ నేతల ఇళ్ల ముందు నిరసన చేపట్టే అవకాశాలున్నాయని ఆ నిఘా నివేదిక పేర్కొన్న సంగతి తెలిసిందే.

# బీజేపీ గూటికి మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్

● ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో కమలం కండువా
● కొత్త రాజకీయ జీవితాన్ని ప్రారంభించనున్నట్లు అశోక్ వెల్లడి

న్యూఢిల్లీ కాంగ్రెస్కు రాజీనామా చేసిన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ బీజేపీలో చేరారు. అందరి ఊహాగానాలను నిజం చేస్తూ మంగళవారం మధ్యాహ్నం ఆయన ముంబయిలోని పార్టీ కార్యాలయంలో అధికారికంగా బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ రోజు(మంగళవారం) నుంచి కొత్త రాజకీయ జీవితాన్ని తాను ప్రారంభించనున్నట్లు అశోక్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే హాజరయ్యారు. అశోక్తో పాటు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ అమర్ రాజుర్కర్ కూడా కాంగ్రెస్ను వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు.

తనతోపాటు బీజేపీలో చేరమని తాను ఏ కాంగ్రెస్ నాయకులను సంప్రదించలేదన్నారు. కాంగ్రెస్ను వీడిన తర్వాత కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నుంచి ఏమైనా ఫోన్ కాల్స్ వచ్చాయా అని విలేకరుల అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు అశోక్



నిరాకరించారు. కాంగ్రెస్ను వీడటానికి గల సరైన కారణాలను చెప్పకుండా ఇది తన సొంత నిర్ణయమని చెప్పారు. అయితే హస్తం పార్టీని వీడి కమలం పార్టీలో చేరుతున్న నేపథ్యంలో ఆ పార్టీ నుంచి అశోక్ చవాన్కు రాజ్యసభ టికెట్ దక్కే అవకాశం ఉన్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. కాగా, ఇటీవలే సీనియర్ నేతలు బాబా సిద్ధిఖ్, మిలింద్ దేవరా సైతం మహా కాంగ్రెస్కు గుడ్బై చెప్పిన కొద్దిరోజులకే అశోక్ పార్టీని వీడారు. అంతకుముందు శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ స్పీకర్ రాహుల్ నర్వేకర్కు సోమవారం లేఖను పంపించారు అశోక్ చవాన్. అందులో కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మరి కొద్ది రోజుల్లో రానున్న లోక్సభ ఎన్నికలకు ముందు అశోక్ చవాన్ తీసుకున్న ఈ అనూహ్య నిర్ణయం మహా కాంగ్రెస్కు గట్టి ఎదురుదెబ్బే అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అశోక్ చవాన్ పొలిటికల్ కెరీర్: నాందేడ్ జిల్లాకు చెందిన 65 ఏళ్ల అశోక్ చవాన్ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శంకర్రావ్ భావ్రావ్ చవాన్ కుమారుడు. 2014-19 మధ్య కాలంలో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్గా బాధ్యతలు నిర్వర్తించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా 2008 డిసెంబర్ నుంచి 2010 నవంబర్ వరకు పనిచేశారు. కాంగ్రెస్ తరఫున భోకర్ అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహించిన అశోక్, నాందేడ్ లోక్సభ నియోజకవర్గానికి ఎంపీగా సేవలందించారు.



## ఉక్రెయిన్‌పై తొలిసారి
# జిర్కాన్ క్షిపణిని ప్రయోగించిన రష్యా

రెప్పపాటు కాలంలో కీవ్‌లోని లక్ష్యాన్ని ధ్వంసం చేసిన క్షిపణి

రష్యా తన అమ్ములపొదిలోని అత్యాధునిక అస్త్రాన్ని ఉక్రెయిన్ పై ప్రయోగించింది. ఈ విషయాన్ని మాస్కో బహిర్గతం చేయకపోయినా.. కీవ్ ఫోరెన్సిక్ పరిశోధనా సంస్థ బృందం గుర్తించింది. ఫిబ్రవరి 7వ తేదీన కీవ్పై జరిగిన ఒక దాడిలో జిర్కాన్ హైపర్సోనిక్ క్రూజ్ క్షిపణిని వాడినట్లు ఆ బృందం వెల్లడించింది. సేకరించిన శకలాలు, విడిభాగాల ముక్కలు, దాడి జరిగిన తీరు ఆధారంగా ఇది ఏమిటో గుర్తించాము. యుద్ధంలో తొలిసారి రష్యా జిర్కాన్ను ప్రయోగించింది అని ఆ సంస్థ ప్రకటించింది. కాకపోతే దీనిని ఎక్కడి నుంచి ప్రయోగించారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇప్పటికే మాస్కో నుంచి నిత్యం జరుగుతున్న దాడులతో కీవ్ గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా అలసిపోయింది. తాజాగా రష్యా జిర్కాన్ క్షిపణుల వినియోగం ప్రారంభించడంతో.. ఉక్రెయిన్ సమస్యలు మరింత పెరిగినట్లైంది.

ఒక్కసారి ఈ క్షిపణి గాల్లోకి ఎగరడం మొదలుపెడితే దానిని ప్రపంచంలోని ఏ అత్యున్నత గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోలేదు. అమెరికాకు చెందిన మిసైల్ డిఫెన్స్ అడ్వొకసి అలయన్స్ అంచనా ప్రకారం ఈ క్షిపణి గంటకు 9,900 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. వారు చెప్పిన సమాచారం నిజమైతే.. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణి జిర్కాన్. దానిని అడ్డుకోవడం అసాధ్యం. ఈ క్షిపణి ప్రయాణించే సమయంలో వేగానికి చుట్టూ ప్లాస్మా మేఘంతో వలయం ఏర్పడుతుంది. గగనతల రక్షణ వ్యవస్థల నుంచి వచ్చే రాడార్ సంకేతాలను అది తనలో కలిపేసుకొని ప్రతిఫలించనివ్వదు. దీంతో ఈ క్షిపణిని గుర్తించలేం అని ఆ సంస్థ తన వెబ్సైట్లో పేర్కొంది. అమెరికాకు చెందిన ఏజిస్ క్షిపణి రక్షణ వ్యవస్థకు శత్రు అస్త్రాలను నేలకూల్చడానికి 8-10 సెకన్ల సమయం అవసరం. ఇంత స్వల్ప వ్యవధిలో జిర్కాన్ 20 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. అందువల్ల ఏజిస్ క్షిపణికి కూడా అది అందదని రష్యా నిపుణులు చెబుతున్నారు. గతేడాది జనవరిలో జరిగిన ఓ కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ తమ దేశాన్ని విదేశీ శక్తుల నుంచి కాపాడటానికి జిర్కాన్ ఓ నమ్మదగిన ఆయుధమన్నారు. మెరుపు వేగంతో అమెరికా విమానవాహక నౌకలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా రష్యా దీనిని అభివృద్ధి చేసినట్లు నిపుణులు భావిస్తున్నారు.



# అమెరికా అధ్యక్ష బాధ్యతలకు సిద్ధమే

● ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ వెల్లడి
● అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జ్ఞాపకశక్తి, వయసుపై తీవ్ర విమర్శలు
● ఆయన స్థానాన్ని భర్తీ చేసే సామర్థ్యం తనకు ఉందన్న కమలా హారిస్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించడానికి తాను సిద్ధమేనని ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. అధ్యక్షుడు జో బైడెన్ జ్ఞాపకశక్తి, వయసుపై తీవ్ర విమర్శలు వస్తోన్న వేళ.. ఆమె స్పందన ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఏదైనా అనూహ్య పరిస్థితిలో ఆ పదవి నుంచి దిగిపోవాల్సి వస్తే.. ఉపాధ్యక్ష పదవిలో ఉన్నవారు ఆ బాధ్యత చేపడతారు. అలాచూస్తే.. హారిస్ కే ఆ బాధ్యతలు దక్కుతాయి. అయితే, ఆ బాధ్యతలు చేపట్టే విషయంలో ఆమె సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అనుమానాలను తోసిపుచ్చుతూ..నేను అధ్యక్ష బాధ్యతలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాను. అందులో ఎలాంటి సందేహం లేదు. నన్ను గమనించిన ప్రతి ఒక్కరికీ నా సామర్థ్యం గురించి తెలుసు అని బదులిచ్చారు. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఇటీవల ఒక నివేదిక పేర్కొంది. దానికి రెండురోజుల ముందు హారిస్ ఇంటర్వ్యూ జరిగింది. 81 ఏళ్ల వయసున్న బైడెన్ జ్ఞాపకశక్తి చాలా తక్కువగా ఉందని ఆ నివేదిక పేర్కొంది. జీవితంలోని కీలక సంఘటనలను సైతం ఆయన జ్ఞాపకం తెచ్చుకోలేకపోయారని తెలిపింది. కుమారుడి మరణం విషయమూ గుర్తులేదని ఆ నివేదిక పేర్కొంది. బైడెన్ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ ఈ నివేదికను రూపొందించారు. దీనిని వైట్హౌస్ తీవ్రంగా ఖండించింది. అలాగే హారిస్ కూడా బైడెన్కు మద్దతుగా స్పందించారు. ఎన్నికలు సమీపిస్తోన్న వేళ వెలువడిన ఈ నివేదిక రాజకీయ ప్రేరేపితమని తోసిపుచ్చారు.

# మన ప్రవాసులను చూస్తే గర్వంగా ఉంది



విదేశాల్లో ఉంటున్న భారత సంతతి, ప్రవాస భారతీయులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. ఇవాళ ఆయన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కి పయనమయ్యారు. ఈ నేపథ్యంలో వెళ్లే ముందు ప్రధాని ఎక్స్ (ట్విటర్) వేదికగా ఎన్ఆర్ఐల గురించి ట్వీట్ చేశారు. వారి సేవలను మెచ్చుకున్నారు. యూఏఈలోని అబుదాబిలో జరగనున్న అహ్లాన్ మోదీ కార్యక్రమంలో పాల్గొననున్న విషయం తెలిసిందే. ప్రపంచ దేశాలతో భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేసేలా మన ప్రవాసులు కృషి చేస్తున్నారు. అందుకు ఎంతో గర్వంగా ఉంది. సాయంత్రం అహ్లాన్ మోదీ కార్యక్రమంలో వారిని కలిసేందుకు ఎదురుచూస్తున్నా. ఈ చిరస్మరణీయమైన కార్యక్రమంలో మీరూ చేరండి అంటూ మోదీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసి పిలుపునిచ్చారు. అబుదాబిలో జరిగే అతి పెద్ద భారత డయాస్పోరా (ప్రవాసులు) ఈవెంట్గా ప్రధాని పేర్కొన్నారు. ఈ ఈవెంట్ జాయెద్ స్పోర్ట్స్ సిటీ స్టేడియంలో జరగనుంది. దీనిలో 35 నుంచి 40 వేల మంది పాల్గొనే అవకాశం ఉన్నట్లు అంచనా. ఈ పర్యటనలో భాగంగా యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్తో భేటీ అవనున్న మోదీ.. అనంతరం అబుదాబిలో నిర్మించిన మొట్టమొదటి హిందూ దేవాలయాన్ని ప్రారంభించనున్నారు.

# జిహెచ్‌ఎంసి కార్మికుల సేవలు మరువలేనివి

జీహెచ్‌ఎంసీ కార్మికులకు బహుమతులు అందజేసిన ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జాతీయోద్యమంలో విశేషం గా కృషి చేసిన భారత కోకిల సరోజినీ నాయుడు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జీహెచ్ఎంసీ కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు బీజేపీ నేత ఈటల రాజేందర్. గతంలో మున్సిపల్ కార్మికుల సమ్మె చేసిన కార్మికులను అన్యా యంగా సస్పెండ్ చేసారన్నారు. తాను మంత్రిగా ఉన్న కాలంలో ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి, మాట్లాడానన్నారు. నా రాజ్యంలో సమ్మె చేయడానికి వీల్లేదని అప్పట్లో కేసీఆర్ అన్నారని, తాను నచ్చచెప్పడానికి ప్రయత్నించారని పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనిని చేసే వారిని విధుల్లో నుండి తొలగిస్తే, నగరం దుర్గంధం వెదజల్లుతుందని, కేసీఆర్తో పేర్కొన్నానని ఈటల వెల్లడించారు. వారు సమ్మెల్లో ఉంటే తాను మంత్రిగా ఉండి వెళ్లకూడదని తెలిసి కూడా వారిని కలిసి మద్దతు తెలియజేశానని, కానీ తాను వెళ్లి కేసీఆర్ ఆగ్రహానికి గురయ్యానని తెలిపారు. సంఘం పేదవారికి మాత్రమే ఉంటుంది.

వ్యక్తి బలం కంటే సంఘ బలం గొప్పదన్నారు. కరోనా సమయంలో పేషంట్ల వద్దకు, శానిటేషన్ పనులు చేసే వారితో వెళ్లి పరామర్శించానని తెలిపారు. చివరికి వారికి దహన సంస్కారాలు కూడా శానిటేషన్ పనులు చేసేవారు మాత్రమే చేశారన్నారు.

# కెసిఆర్ బ్లాక్ మెయిలింగ్ రాజకీయం

● అసెంబ్లీకి రమ్మంటే నల్లగొండకు వెళ్తారా ● అవాకులు చవాకులు పేలడం విడ్డూరం ● మేడిగడ్డ బలైంది ● సుందిళ్లకు సున్నం మిగిలింది ● కాళేశ్వరంపై నిపుణులతో చర్చిస్తున్నాం ● కాళేశ్వరం అవినీతిపై న్యాయవిచారణే కరెక్ట్ ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :: కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో కేసీఆర్ సర్కార్ నిర్వాకం అడుగడుగునా బయటపడుతున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు.డిజైన్స్, నిర్మాణం లోపం లలో నిర్లక్ష్యం బయటపడిందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నల్గొండ సభ నిర్వహణ ద్వారా బ్లాక్ మెయిల్ రాజకీయాలకు దిగుతున్నారని ఆరోపించారు.మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం ఆయన మంగళవారం సాయంత్రం క్షేత్రస్థాయిలోనే మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు విజిలెన్స్ నివేదిక కూడా బట్టబయలు చేసిందని చెప్పారు. రీడిజైనింగ్ పేరుతో కోట్ల రూపాయలు కొల్ల గొట్టారన్నారు. వ్యూహాత్మకంగా నల్లగొండ సభ పెట్టారన్నారు. నల్లగొండ సభలో కెసిఆర్ సుద్దపూస లెక్క మాట్లాడిండు అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రాకుండా నల్గొండకు పోవడంలోని మతలబు ఏమిటని సూటిగా ప్రశ్నించారు. పెద్ద ఎత్తున దోచుకున్నాడని, మళ్లీ అధికారంలోకి కేసీఆర్ వచ్చే ప్రసక్తే లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కెసిఆర్ ఏమన్నా సత్య హరిచంద్రుడా అని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని కృష్ణ జలాల విషయంలో నడవనివ్వమన్నారు. కృష్ణా ప్రాజెక్ట్ పై కేంద్రం పెదత్తనాన్ని సహించం అని చెప్పారు. అఖిలపక్షంపై కూడా కేసీఆర్ కు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి అన్నీ అబద్ధాలు చెబుతున్నారని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారనీ తెలిపారు. నల్లగొండ సభలో అన్నీ అబద్ధాలు అని పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిపై న్యాయవిచారణ కరెక్ట్ అని



ఆయన చెప్పారు. దీనికి సంబంధించి సంప్రదింపులు కొనసాగుతున్నాయని తెలిపారు. సానుభూతి హాస్పటల్ లో ఉన్నప్పుడు చూపించాము అని తెలిపారు. చేసిన దోపిడీ ప్రజల దృష్టిలో పడకుండా ఉండడానికే నల్లగొండ లో సభ పెట్టారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతి మీద చర్చకు వచ్చిన సందర్భంలో నల్గొండ సభ లో పాల్గొనడం ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అన్నంపల్లె ,సుందిళ్ల కు సున్నం మిగిలిందని, మేడిగడ్డ బలైపోయింది అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణా జలాలకు సంబంధించి అసెంబ్లీలో దిక్కు మాలిన, పనికిమాలిన తీర్మానం అనీ కెసిఆర్ చెప్పడాన్ని ముఖ్యమంత్రి ఖండించారు.ఃప్రజలకు మేలు చేసే విధానానికి రెడీగా ఉన్నామని అన్నారు.

శాసనసభ జరుగుతున్న సమయంలో బ్లాక్ మెయిల్ చూస్తున్నాడు అని అన్నారు. ఉద్యమం ముసుగులో పిల్లలను చంపలేదా అని అన్నారు. కాళేశ్వరం కు రావడానికి ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. ప్రజలకు జవాబు దారి విధానం అవసరం అని చెప్పారు. మీటింగులు పెట్టి ఏదేదో మాట్లాడటం ఎందుకు అని అన్నారు. అబద్ధాల పునాదుల మీద పబ్బం గడుపుకోవాలని కేసీఆర్ చూస్తున్నాడని విమర్శించారు. నిజాలను స్వయంగా చూడాలని లక్ష్యంగా టూర్ పెట్టామని వివరించారు. శాసనసభకు రావాలని, గౌరవాన్ని నేర్చుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజానికి పనికి వచ్చే ఏ సూచనలు అయినా స్వీకరిస్తామని సీఎం పేర్కొన్నారు. చర్చలో పాల్గొంటేనే మాజీ ముఖ్యమంత్రికి విలువ ఉంటుందని తెలిపారు. అన్ని పాపాలకు నువ్వే కారణం అని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై మండిపడ్డారు. తోక పట్టుకొని కృష్ణ ప్రాజెక్టు విషయంలో ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. దాన్ని కూడా అడ్డుకునేందుకు ప్రయత్నించారు అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నీళ్లు నింపితే పెను ప్రమాదం పంచుకున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ క్షణమయినా కుప్ప కూలడానికి సిద్ధంగా ఉన్నదని అన్నారు. సాగునీటిపై శ్వేత పత్రం పై చర్చలో పాల్గొనాలని కోరారు. ఎలాంటి నిర్మాణం జరగకుండానే సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులను శిక్షించాలి కదా అన్నారు. కెసిఆర్ అవినీతిపరుడుగా పచ్చిగా పట్టుబడిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పుడు అడుక్కున్నాడు, 10 సంవత్సరాల పాటు పబ్బ గడుపుకున్నాడని చెప్పారు. మళ్లీ వేటమొదలు పెట్టాడని ఆలోచించారు. తమ ప్రభుత్వాన్ని భయపెట్టాలని చూస్తున్నట్లు చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు అసెంబ్లీలో ఎంతసేపు మాట్లాడినా సమయం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కాళేశ్వరం అవినీతి మీద ప్రజల దృష్టి మళ్లించడానికి నల్లగొండకు వెళ్లాడని అన్నారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆనాడు కాళేశ్వరం ప్రాజెక్టు కోసం పిలిచాడని ,ఈరోజు ఎందుకు రావడం లేదని అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీకి చీకటి మిత్రులు బిజెపి వాళ్లు కూడా రాలేదని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో మీ పొత్తు గురించి గురించి చెప్పాల్సి వస్తది అన్నారు.

ఇదిలా ఉండగా కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీని మంగళవారం సాయంత్రం ప్రజా ప్రతినిధుల బృందం పరిశీలించింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావుతోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం ప్రజాప్రతినిధులు ప్రాజెక్టు దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించారు. అధికార యంత్రాంగం నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారుబీఆర్ఎస్, బీజేపీ సభ్యులు ఈ పర్యటనకు దూరంగా ఉన్నారు. మంగళవారం ఉదయం అసెంబ్లీ నుంచి బస్సుల్లో బయలుదేరిన ప్రజాప్రతినిధులు సాయంత్రం 3 గంటలకు మేడిగడ్డ చేరుకున్నారు. ప్రధానంగా బ్యారేజీలో దెబ్బతిన్న ఏడో బ్లాక్ లోని పియర్స్ను పరిశీలించారు. అధికారులు ప్రాజెక్టు పరిస్థితిపై సీఎం రేవంత్, మంత్రులకు వివరించారు.అంతకుముందు రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును ప్రస్తావిస్తూ ట్విట్టర్ వేదికగా గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'తెలంగాణ ప్రజల కష్టార్జితంతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ ధన దాహానికి బలైంది. రూ. 97 వేల కోట్లు వ్యయం చేసి... 97 వేల ఎకరాలకు కూడా నీళ్లివ్వలేదని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ప్రాజెక్టు డిజైన్ నుంచి నిర్మాణం వరకు అన్నీతానై కట్టానని చెప్పిన కేసీఆర్, మేడిగడ్డ కూలి నెలలు గడుస్తున్నా నోరు విప్పడం లేదు' అని సీఎం రేవంత్ మండిపడ్డారు.

# నేటి నుంచి ఉద్యమబాటే

**సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదు**

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన బకాయిలను సత్వరమే చెల్లించాలని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని గత నాలుగేళ్లుగా ప్రభుత్వానికి వివిధ రూపాల్లో విజ్ఞప్తి చేశాం. కానీ మాతో సమావేశం అయిన ప్రతీసారీ వాయిదాలే తప్ప పురోగతి లేదు. ఇకనుంచి మా ఉద్యోగ వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేసేందుకే సిద్ధమయ్యామని ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్ లోని ఎన్జీవో భవన్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం మా పోరాటం కొనసాగుతుందన్నారు. గతంలో ప్రకటించిన ఉద్యమ కార్యాచరణ యధావిధిగా కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా బుధవారం నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరవుతామన్నారు. తహసిల్దారు, సబ్ కలెక్టర్, కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పణ, 15, 16 తేదీల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్నం భోజన విరామ సమయంలో తాలూకా కేంద్రాలు, పాఠశాలల్లో నిరసన కార్యక్రమాలు, 17వ తేదీన తాలూకా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నా చేపట్టడం, 20వ తేదీన జిల్లా కలెక్టరేట్ల వద్ద ర్యాలీ, ధర్నా నిర్వహణ, 21 నుంచి 24 వరకు రాష్ట్ర నాయకులు అన్ని జిల్లాల్లో పర్యటించి 27వ తేదీన చేపట్టనున్న చలో విజయవాడకు ఉద్యోగులను సిద్ధం చేస్తామని చెప్పారు. ఈసారి జరిగే ఉద్యమం ద్వారా ఇప్పటివరకు అపరిష్కృతంగా ఉన్న అన్ని



సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు విశ్రమించేది లేదన్నారు. ప్రభుత్వం చర్చలకు పిలిచిన ప్రతిసారి కేవలం మాటలే తప్ప ఒక్క సమస్యను కూడా సంపూర్ణంగా పరిష్కరించలేదన్నారు.

# వాగ్దానాలు విస్మరించి రైతులను సీఎం జగన్ అవమానించారు

**● ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానం ● బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ● విజయవాడలో భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో రైతు గర్జన సభ ● రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి దుర్మార్గ పాలన**





అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్ నిజంగా రైతుల పక్షపాతి అయితే వారంతా ఎందుకింత నైరాశ్యంలో ఉన్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నించారు. తమ ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా ప్రచారం చేసుకుంటోన్న సీఎం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి అవమానించిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. ప్రతి ఒక్కరి నెత్తిన రూ. 2.5లక్షల అప్పు ఉంచారన్నారు. విజయవాడలో భారతీయ జనతా పార్టీ కిసాన్మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆమె ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బటన్ నొక్కి నిధులు లాగేసుకుంటున్నారు. విత్తనం నుంచి మార్కెటింగ్ వరకు రైతులను ముందుండి నడిపిస్తామని జగన్ అధికారంలోకి రాకముందు చేసిన ప్రసంగాలకు వాస్తవాలకు మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉంది. ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో నిలవడం అత్యంత ఆవేదన కలిగిస్తోంది.

ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన వ్యవసాయ దారులను ఆదుకోలేదు. ధరల స్థిరీకరణ, విపత్తుల నిధులు ఏమయ్యాయి?. నీటిపారుదల ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. అన్నమయ్య ప్రాజెక్టు నిర్వాసితులకు నేటికీ న్యాయం చేయలేకపోయారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం కింద విడుదల చేస్తోన్న నిధులతో కనీసం సాగునీటి కాలువ మరమ్మతులు కూడా చేయించలేని దయనీయ పరిస్థితిలో పాలన సాగిస్తున్నారు. తనకున్న అలవాటు ప్రకారం బటన్ నొక్కి చివరికి రైతులకు కేంద్రం ఇస్తోన్న నిధులను కూడా లాగేసుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి రైతులను కూడా అరెస్టు చేస్తూ దుర్మార్గ పాలన సాగిస్తున్నారని బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్య కుమార్ ధ్వజమెత్తారు. వ్యవసాయ రుణాలు సక్రమంగా ఇవ్వడంలేదని, యాంత్రీకరణ అటకెక్కించారని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ముందస్తు జాగ్రత్తలను సూచించే వాతావరణం కూడా రాష్ట్రంలో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏడు సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో తీసుకొని వాటి పూర్తికి సహకరిస్తామని ముందుకొచ్చినా సమగ్ర ప్రాజెక్టు నివేదిక పంపించే తీరిక కూడా జగన్ సర్కార్కు లేదని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేస్తున్నట్లు తన సొంత పత్రికల్లో ప్రకటనలు వేసుకోవడం సిగ్గుచేటన్నారు. పోలవరం ప్రాజెక్టు కింద అంచనాలు పెంచి నిధుల కోసం కేంద్రానికి వినతులు ఇస్తున్నారని, కేంద్రం నుంచి రూ. 55 వేల కోట్ల నిధులు మంజూరైతే, అందులో పది వేల కోట్ల రూపాయలను కాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జే టాక్స్ పేరిట అందరిపై అదనపు భారం మోపుతున్నారని మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు విమర్శించారు.

# అనిల్ కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

**● తొలిసారి పార్లమెంట్ అభ్యర్థిగా బిసిలకు దక్కిన అవకాశం ● బీసీల ద్రోహి లావు శ్రీకృష్ణదేవరాయలు పార్లమెంట్‌లో పరిధిలోని బీసీల ఓట్లు ఎలా అడుగుతాడు ● నరసరావుపేటను బీసీలకు ఇవ్వటం ఇష్టంలేకే లావు వైసీపీని వదిలి వెళ్ళిపోయారు ● 14వ తేదీన జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి : మంత్రి అంబటి పిలుపు**



సత్తెనపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : చారిత్రాత్మకమైన నరసరావుపేట పార్లమెంటు స్థానం లో తొలిసారిగా బడుగులకు అవకాశం వచ్చిందని, బలమైన కేడర్ ఉన్న వైసిపి బడుగు, బలహీనవర్గాల శ్రేణులు అనిల్ కుమార్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. 14న నరసారావు పేట లో జరగనున్న వైఎస్ఆర్సిపి బహిరంగ సభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి అంబటి మాట్లాడుతూ నరసరావుపేట లోక్ సభ స్థానం నుంచి బడుగు, బలహీన వర్గాలకు అవకాశ మిద్దామంటే అది నచ్చని ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు ఏకంగా వైఎస్సార్సీపీని వదిలి వెళ్లిపోయారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సోషల్ ఇంజనీరింగ్ లో భాగంగా కీలక పదవులివ్వాలన్న ఆశయంతో పనిచేస్తున్న సీఎం జగన్ ఈ సారి నరసరావుపేట లోక్ సభ స్థానాన్ని బీసీలకు కేటాయించారు. లావు శ్రీకృష్ణ దేవరాయలను గుంటూరు నుంచి పోటీ చేయాలని సీఎం జగన్ సూచించారు.

కానీ నరసరావుపేట స్థానాన్ని బీసీలకు కేటాయించడం ఇష్టం లేక లావు వైఎస్సార్సీపీనే వదిలే శారు. ఇలాంటి వ్యక్తి బీసీ ద్రోహి కాదా? పార్లమెంటు పరిధిలో బీసీల ఓట్లు లావు అలా అడుగుతాడో చూద్దాం అన్నారు. బిజెపి నేతలతో కలిసి వచ్చిన తర్వాత ప్రతిపక్ష పార్టీలు తీవ్ర గందరగోళంలో ఉన్నాయని మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. జనసేన- బీజేపీతో పొత్తులో ఉందో, టీడీపీతో ఉందో తెలియని పరిస్థితి ఆ పార్టీ నాయకుల్లో ఉందన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఇద్దరూ కలిసి సభ ఏర్పాటు చేసుకోలేక అయోమయంలో ఉన్నారని చురకలాంటించారు. విద్యావంతుడు, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనిల్ కుమార్ ను నరసరావుపేట నుంచి వైఎస్సార్సీపీ తర ఫున అఖండ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ నెల 14న నరసరావుపేటలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం వైఎస్ఆర్సిపి బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను, స్టిక్కర్లను మంత్రి అంబటిబీ,నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, ముప్పాళ్ళ మండల కన్వీనర్ నక్క శ్రీనివాసరావు , మర్రి సుబ్బారెడ్డి, బాసు లింగారెడ్డి ,తేలుకుట్ల చంద్రమౌళి, లోక మాధవ్, గడ్డం బుల్లోడు, అయ్యప్ప తదితరులు ఉన్నారు.

## ఓటర్ల తుది జాబితా 2024పై
# సుప్రీమ్ కోర్టు సంతృప్తి

**సంవిధాన్ బచావో ట్రస్టు పిల్‌పై తుది తీర్పువెల్లడించిన సుప్రీమ్ కోర్టు**



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుది జాబితా 2024 రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం అనుసరిస్తున్న ప్రక్రియ పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ సంవిధాన్ బచావో ట్రస్టు సుప్రీమ్ కోర్టులో ధాఖలు చేసిన రిట్ పిటిషన్ పై ఈ నెల 12 వ తేదీ సోమవారం సుప్రీమ్ కోర్టు తీర్పు వెల్లడించింది. డూప్లికేట్, ఘోస్టు ఓటర్లను తొలగించడానికి భారత ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోలేదని నిందించే అవకాశం ఏ మాత్రము లేదని సుప్రీమ్ కోర్టు భావించింది. ఈ విషయంలో తదుపరి ఆదేశాలు అవసరం లేదని గౌరవ న్యాయ స్థానం భావిస్తూ ఈ పిల్ పై విచారణను ముగిస్తున్నట్లు సుప్రీమ్ కోర్టు తుది తీర్పులో పేర్కొన్నదని భారత ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలియజేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించే విధంగా భారత ఎన్నికల సంఘాన్ని అదేశించాలని కోరుతూ సంవిధాన్ బచావో ట్రస్టు సుప్రీమ్ కోర్టులో పిల్ (రిట్ పిటిషన్ నెం.1288/2023) ను ధాఖలు చేసింది. ఈ కేసు విషయంలో భారత ఎన్నికల సంఘం స్పందిస్తూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950, ఓటర్ల నమోదు నియమాలు, నిబంధనలు -1960 ప్రకారము స్వచ్ఛమైన సమగ్ర ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అనుసరిస్తున్న ప్రక్రియను, తీసుకుంటున్న సమగ్ర చర్యలను సుప్రీం కోర్టుకు వివరించింది. స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించడంలో భారత ఎన్నికల సంఘం అనుసరిస్తున్న వ్యూహాత్మమైన చర్యలు, ప్రక్రియకు భారత ఉన్నత న్యాయ స్థానం సంతృప్తిని వ్యక్తం చేస్తూ సంవిధాన్ బచావో ట్రస్టు పిల్ (రిట్ పిటిషన్ నెం.1288/2023) ను సోమవారం కొట్టేసింది.

# ఎన్నికల్లో గుంటూరు క్లీన్ స్వీప్ వైఎస్సార్సీపీ లక్ష్యం

**● గెలుపే లక్ష్యంగా పని చేద్దాం**
**● ఎన్నికలకు సమాయత్తం కావాలి**
**● గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ నాయకులతో రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి**



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో గుంటూరు పార్లమెంట్ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు గెలుపే లక్ష్యంగా పని చేయాలని పార్టీ నాయకులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయ కర్తలు, పరిశీలకులతో గుంటూరు పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ గుంటూరు, నర్సరావుపేట, బాపట్ల నియోజకవర్గాల పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ గా నన్ను నియమించిన ముఖ్యమంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జగన్ నాలుగున్నరేళ్లకు పైగా సాగించిన పాలనలో ప్రజల సంక్షేమమే పరమావధిగా విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. దీన్ని మనం ఎన్నికల్లో అనుకూ అస్త్రంగా ఉపయోగించుకోవాలని అన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సామాజిక న్యాయం పాటించారని అన్నారు. నియోజకవర్గాలలో ఇంచార్జీలను మార్పు చేసి, కొత్తవారికి అవకాశాలు ఇస్తున్నారని అన్నారు. పార్టీ పెట్టినప్పటి నుండి,2014లో ఓటమి తరువాత ప్రతి పక్షపార్టీల నుండి అనేక దాడులను ఎదుర్కొన్నామని అన్నారు. ఈ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజక వర్గాలలో గెలువు కోసం ప్రణాళికతో ముందుకెళ్ధామని పిలుపునిచ్చారు. గెలువు కోసం పార్టీ కార్యకర్తలను కలువుకొని వారిలో అభద్రతా భావం లేకుండా భరోసా కల్పించాల్సిన బాధ్యత పార్టీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల మీద ఉందన్నారు. ఉద్యోగులు, ఎన్జీవోలు, ఏ వర్గాన్ని వదలకుండా అందర్ని కలువుకు పోవాలన్నారు..పార్టీ కమీటిలను త్వరగా పూర్తి చేయాలన్నారు..గత ఎన్నికల్లో గెలువుకు పార్టీ బూత్ కమిటిలు కీలకంగా వ్యవహరించాయన్నారు. ఇప్పటికీ బూత్ కమీటీలు పూర్తి కాని నియోజకవర్గాలు త్వరగా పూర్తి చేసుకొవాలన్నారు. రానున్న 50 రోజులు ఎన్నికలకు కీలకం కావును అప్రమత్తంగా ఉండాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం లాంటి కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లోనే ఉండాలని చెప్పారు.

**టిడిపి అనుకుల మీడియా కుట్రలను తిప్పికొట్టాలి..**

రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదు. అమరావతి రాజధానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం అంటూ టిడిపి, దానికి అనుకులంగా వ్యవహరించే మీడియా చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని, ఈ విషయాల్ని ప్రతి సమావేశంలో ప్రస్తావిస్తూ ప్రజలకు తెలియ జేయాలన్నారు. మనం రాజధానిని తరలించడం లేదు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నాదే జగన్ అభిమతం అన్న విషయాన్ని అందరికీ తెలియ జేయాలన్నారు.అందరం కలిసి పని చేసి మరోసారి జగన్ ని ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలి మనకి ప్రతి వర్గం, ప్రతి ఓటు కిలకమే దానికి తగిన విధంగా పార్టీ నాయకులు వ్యవహారించాలని ఆయన అన్నారు.

**మంగళగిరిలో వైఎస్సార్సీపీ హ్యాట్రిక్ తథ్యం..**

మంగళగిరిలో వైఎస్సార్సీపీ ఇప్పటికే రెండు సార్లు విజయం సాధించింది. త్వరలో జరగనున్న ఎన్నికల్లో మరోమారు విజయం సాధించి తీరుతామని,నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని అన్నారు. సమావేశంలో పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలను కూలంకుషంగా చర్చించామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గుంటూరు పార్లమెంటు స్థానంతో పాటు పార్లమెంట పరిధిలోని ఏడు నియోజక వర్గాలు ఈస్ట్, వెస్ట్, తెనాలి, పొన్నూరు, తాడికొండ, మంగళగిరి, పత్తిపాడులో విజయానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. నేతల్లో అసంతృప్తి గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ సమన్వయకర్తలు, శాసన సభ్యులు, అందరూ సంతృప్తితో ఉన్నారని చెప్పారు. పార్టీలోకి ఎవర్ని తీసుకుంటే పార్టీ బలోపేతం అవుతుందో వారి పేర్లు కూడా చర్చించామని, అందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్తామని తెలిపారు.

అయితే మార్పు చేసిన నియోజకవర్గాల్లో మాత్రమే అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తున్నామని పేర్లు ప్రకటించని నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పు ఉండదని గుర్తించాలని అన్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు కిలారు వెంకట రోశయ్య, అన్నబత్తుని శివకుమార్, మేకతోటి సుచరిత,ఎమ్మెల్సీలు ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, లేళ్ల అప్పిరెడ్డి, పార్లమెంటు పార్టీ ఇంచార్జ్ ఉమారెడ్డి వెంకట రమణ, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు డొక్క మాణిక్య వరప్రసాద్,నియోజకవర్గాల సమన్వయకర్తలు గంజి చిరంజీవి,నూరీ ఫాతిమా, బలసాని కిరణ్ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై
# పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**● గత సర్కారుపై ముఖ్యమంత్రి సీరియస్**
**● కేసీఆర్ ఎందుకు భయపడుతున్నారు? అంటూ నిలదీత**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ. లక్ష కోట్లు ఖర్చు పెట్టినా.. లక్ష ఎకరాలకు కూడా నీరు అందలేదని సీఎం రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదంటూ మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టు స్థితిగతులపై ఇంఛార్జీ చీఫ్ ఇంజినీర్ సుధాకర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంగళవారం మేడిగడ్డ వద్ద వివరించారు. గత అక్టోబర్ 21న మేడిగడ్డ పిల్లర్లు కుంగాయని ఇంజినీర్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ లక్ష ఎకరాలకు నీరు అందకపోయినా సీఆర్ మాత్రం కోటి ఎకరాలకు నీరు ఇచ్చామని గొప్పలు చెప్పారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతా లోపం ఉందని డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెప్పినప్పటికీ.. సమస్యను చక్కదిద్దే పనిచేయకుండా నిర్లక్ష్యం చేశారని కేసీఆర్పై మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏటా విద్యుత్ బిల్లులే రూ. 10,500 కోట్లు వస్తున్నాయని సీఎం రేవంత్ తెలిపారు. ప్రాజెక్టు రుణాలు, ఇతర ఖర్చులు కలిపి ఏటా రూ. 25వేల కోట్లు అవసరమవుతాయన్నారు. కుంగిన మేడిగడ్డను ఎవరూ చూడకుండా కేసీఆర్ కప్పివుచ్చారని ధ్వజమెత్తారు. ఈసీ అనుమతి పొంది రాహుల్ గాంధీ, తాను మేడిగడ్డను పరిశీలించినట్లు తెలిపారు. ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై నీటి పారుదల శాఖ మంత్రి విచారణకు ఆదేశించారని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణలో భారీగా లోపాలు ఉన్నాయని విజిలెన్స్ కమిటీ చెప్పిందన్నారు. రీడిజైన్ పేరుతో కాళేశ్వరం చేపట్టి భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

తన బండారం బయటపడుతుందని కేసీఆర్ గ్రహించారన్నారు. అవినీతి బయటపడకుండా ప్రజల దృష్టి మరల్చేందుకే నల్గొండ సభ పెట్టారని రేవంత్ ఆరోపించారు. ప్రజలు రెండుసార్లు అధికారమిస్తే.. ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నారని అన్నారు.కాళేశ్వరంపై ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలని భావించామని, అందుకే శాసనసభ, ప్రజాకోర్టులో చర్చిద్దామని ఆహ్వానించామని రేవంత్ తెలిపారు. కాలు విరిగిందని శాసనసభకు రాలేని కేసీఆర్.. నల్గొండ సభకు ఎలా వెళ్లారని ప్రశ్నించారు. కేసీఆర్ దోపిడీకి కాళేశ్వరం బలైపోయిందన్నారు. అడిగితే సలహాలు ఇస్తానన్న కేసీఆర్.. కేఆర్ఎంబీపై చర్చ పెడితే అసెంబ్లీకి ఎందుకు రాలేదని రేవంత్ నిలదీశారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించింది కేసీఆరేనని అన్నారు. సాగునీటి శాఖపై అసెంబ్లీలో శ్వేతపత్రం పెడతామని.. కేసీఆర్ వచ్చి మాట్లాడాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వద్దకు వచ్చేందుకు కేసీఆర్ ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు రేవంత్. రూ. వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు కుంగితే చిన్న విషయంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కట్టిన ఏ బ్యారేజీలోనూ ఇప్పుడు నీరు లేదని, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లో ఒకే తరహా సమస్య ఉందని రేవంత్తెలిపారు. ప్రస్తుతం సీపేజీ చేసి అన్నారం, సుందిళ్లలో సమస్యను కప్పివుచ్చారని తెలిపారు. వానాకాలం నీరు వస్తే, సుందిళ్ల, అన్నారంలో కూడా సమస్యలు బయటడపడతాయని వ్యాఖ్యానించారు. ప్రజల కోసం బయటికి వెళ్లే అలవాటు కేసీఆర్కు ఏనాడూ లేదన్నారు. ఎంపీ ఎన్నికల్లో కొన్ని ఓట్లు తెచ్చుకునేందుకు కొత్త ఎత్తుగడ ఎత్తుకున్నారని రేవంత్ విమర్శించారు.

## సీఎం జగన్ ప్రజారంజక పాలనతోనే
# పార్టీలో చేరికలు

**మంత్రి కారుమూరి నాగేశ్వర రావు**



తణుకు, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలనే పార్టీలో అధికశాతం చేరికలు జరుగుతు న్నాయని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల శాఖ మంత్రి కారు మూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 30వ వార్డులోని టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 30 కుటుంబాలు మంగళవారం వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కారుమూరి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కులం, మతం. పార్టీ బేదాల్లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథ కాలు అందిస్తుండడాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని స్పష్టం చేశారు.

పార్టీ లో చేరిన వారంతా తమ ప్రాంతంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథ కాలు అర్హులందరికీ అందుతున్నాయా లేదా అనేది చూసుకోవాలని, పార్టీ ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్య ద్వారా పేదవర్గాలకు చెందిన కుటుంబాలను కూడా ఆర్థికంగా నిల బెట్టవచ్చనే ఉద్దేశ్యంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి విద్యారంగానికి అత్య ధిక బడ్జెట్ను కేటాయించారని అన్నారు. నాడు-నేడుతో పాఠశాలల అభివృద్ధి, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, గోరుముద్ద వంటి పథకా లతో పేదల పిల్లలు కూడా ఉన్నతస్థాయికి ఎదుగుతున్నారని స్పష్టం చేశారు.

ముందుగా పార్టీలో చేరిన వారికి మంత్రి కారుమూర్తి పార్టీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీ వెంకట సుబ్బారావు, ఇల్లింద్రపర్రు సొసైటీ అధ్యక్షులు మల్లిరెడ్డి నాగార్జున, వైసీపీ నాయకులు రామిశెట్టి రాము, యారబాటి రామకృష్ణ, రేలంగి రాంబాబు, షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ, పల్లి శీనివాస్ వైఎస్సార్సీపీ శ్రేణులు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రేమ ఎంత మధురం

## ప్రేమ... అనేది ఒక అనిర్వచనీయమైన భావన.

## చెప్పలేని అనుభూతి. మోయలేని భారం. రాయలేని కావ్యం.



**వాలెంటైన్స్ డే అంటే లవర్స్ కి పండగే. ప్రస్తుతం ప్రపంప వ్యాప్తంగా ప్రేమికుల దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. ప్రేమికులు ఫిబ్రవరి 7 నుంచి 14 వరకు ఒక్కో రోజును ఒక్కోలా జరుపుకుంటూ ఆనందిస్తున్నారు. ఇక ఇందులో చివరి రోజైన ఫిబ్రవరి 14ను ప్రతి ఒక్కరూ ఘనంగా సెలెబ్రేట్ చేసుకోవాలని భావిస్తారు. ఇందుకోసం రకరకాల ప్లాన్లు వేస్తూంటారు. కొత్తగా ప్రేమ ఊసులు చెప్పుకుంటున్న యువతీ యువకులతో పాటు ఇప్పటికే ప్రేమలో ఉన్న జంటలు, వివాహం నిశ్చయమైన వారు, కొత్తగా పెళ్లైన వారితో పాటు తమ భాగస్వామిపై ప్రేమను వ్యక్తం చేసేందుకూ ఫ్రిబవరీ 14 వ తేదీని సద్వినియోగం చేసుకుంటున్నారు.తమ సన్నిహితులపై ప్రేమను వ్యక్తం చేసేందుకు బహుమతిని ఇవ్వడం అత్యధికులు చేసే పని. ఇందుకోసం అత్యధికులు పుష్పగుచ్ఛాలు, చాకొలెట్లు, చిన్నపాటి బహుమతులు కొనుగోలు చేస్తుంటారు. రెస్టారెంట్లు, హెూటళ్లలో ఆతిథ్యం ఇచ్చేవారి సంఖ్యా అధికమే. వీరిలో పెళ్లైన జంటలు ఎక్కువ. ఈ సందర్భంగా చాలా వరకు విహారయాత్రలలో గడుపుతుంటారు.**

తల్లిదండ్రులు, అక్కాచెల్లెల్లు, స్నేహితులపై ప్రేమను వ్యక్తపరచడానికి ఒక ప్రత్యేకమైన రోజు లేదు. కానీ తాను ప్రేమిస్తున్న అమ్మాయికి తన ప్రేమను వ్యక్తపరచడానికి మాత్రం ఒక రోజు ఉంది. అదే ప్రేమికుల రోజు (వాలెంటైన్స్ డే). ప్రేమ అనేది ఓ అందమైన అనుభూతి, వర్ణనాతీతం. ఇటువంటి ప్రేమ గురించి చెప్పడానికి మాటలు చాలవు. ప్రతీ రోజు ప్రేమికులు తిరుగుతుంటారు, మాట్లాడుకుంటారు. కానీ ప్రేమికుల రోజు మాత్రం వారికి ప్రత్యేకం. అసలు ఫిబ్రవరి 14న ఎందుకు ప్రేమికుల రోజును జరుపుకోవాలి అని అనుకుంటున్నారా.. ఐతే ఇది చదవాల్సిందే.

ప్రేమ అనిర్వచనీయం. ప్రేమ పక్షులు ప్రతీరోజును పండుగలానే భావిస్తారు. అలాంటి ప్రేమను వ్యక్తపరుచడానికి ఓ ప్రత్యేకమైన రోజు అంటూ వస్తే.. ఇంకా వారి ఆనందానికి హద్దు ఉంటుందా!. అలాంటి అవకాశాన్ని మెగాపవర్ స్టార్ రాంచరణ్ దంపతులు ఘనంగా జరుపుకొన్నారు. వాలంటైన్స్ డే వారి జీవితంలో మరో మరిచిపోని రోజుగా మారింది.

ప్రపంచవ్యాప్తంగా ప్రేమ పరిమళాలు వ్యాపిస్తున్నాయి. పూలపరిమళం లాంటి ప్రేమ మాధుర్యాన్ని శాశ్వతంగా నిలుపుకోవాలనుకునే



ప్రేమికులు. ప్రేమ ఊసులకు ఏకాంతం కావాలని కోరుకుంటున్నారు. ఇందుకోసం వారికి ఉద్యానవనాలు... సాగరతీరాలు.. చెరువులు...అంతకుమించి.. ఏవో ఏవేవో కొంగొత్త ప్రేమ లోగిళ్లు ఎన్నో పట్టుకొస్తున్నాయి. ఇన్నాళ్లు నగరాలకు మాత్రమే పరిమితమైన వాలెంటైన్స్ డే వేడుకలు ఇప్పుడు పల్లెల నుంచి పట్టణాల వరకూ విస్తరించాయి. కనిపించిన ప్రతీదీ వారికి ప్రేమాలయాలుగా మారిపోతున్నాయి . ప్రేమికుల రోజుప చట్టుపక్కల ఎవరున్నా పట్టించుకోనంతగా ప్రేమ పక్షులు చేసే సందడి అంతా ఇంతా కాదు.

### వాలంటైన్స్ డే జరుపుకోవాలంటే.

మీ వాలంటైన్స్ డే ని ఎలాంటి ఆటంకాలు, అవరోధాలు లేకుండా జరుపుకోవాలంటే.. ఈ కింది వాటిని ఇప్పుడే ఆచరణలో పెట్టేయండి.

**డిన్నర్ స్పాట్..**చాలా మంది ప్రేమికులు.. ప్రేమికుల రోజు.. ఏదైనా మంచి రెస్టారెంట్ కి వెళ్లి డిన్నర్ చేయాలని భావిస్తారు. అయితే.. చివరి క్షణంలో ఏ రెస్టారెంట్ కి వెళ్లాలో తెలియక కన్ఫ్యూజ్ అవుతుంటారు. ఒక వేళ మీరు అనుకున్న రెస్టారెంట్ కి వెళితే.. అది ఫుల్ అయ్యి ఉండొచ్చు. అందుకే ఇలాంటి సమస్యలు రాకుండా ఉండేందు ముందుగానే ప్లాన్ చేసుకోవాలి. మీకు నచ్చిన రెస్టారెంట్ ని సరిగ్గా ఆరోజుకు ముందే బుక్ చేసుకోండి. ఒకవేళ ఆ సమయంలో వెళ్లడం కుదరకపోతే.. చివరి క్షణంలో అయినా క్యాన్సిల్ చేసుకోవచ్చు.

**డ్రస్..**ప్రేమికుల రోజు ఎలాగూ ప్రేమికులకు ప్రత్యేకమే. అయితే.. ఆ రోజు మీరు మీ లవర్ కి ప్రత్యేకంగా కనిపించాలే తయారవ్వాలి. అలా అవ్వాలంటే.. అందుకు తగిన డ్రస్ ని ఎంచుకోవాలి. కాబట్టి.. ముందుగానే మీకు నచ్చే డ్రస్ ని షాపింగ్ చేయండి. తీరా సమయం దగ్గరపడ్డాక.. ప్రశాంతంగా షాపింగ్ చేయలేరు. లేదా వేరే ఏదైనా పని పడే అవకాశం ఉంది. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్త అవసరం.

**గిఫ్ట్..**ప్రేమికుల రోజున గిఫ్ట్ స్పెషల్ రోల్ ప్లే చేస్తాయి. కచ్చితంగా ఒకరికొకరు గిఫ్ట్ ఇచ్చి పుచ్చుకుంటారు. కాబట్టి మంచి గిఫ్ట్ ఇవ్వడానికి ఇప్పుడేసిద్ధం కండి. చాలా చూస్తే తప్ప.. అందులో మనకు నచ్చింది దొరకదు. కాబట్టి ఇప్పటి నుంచే గిఫ్ట్ వెతుకులాట మొదలుపెట్టండి.

**సెలవు..**ఈ ఏడాది వాలంటైన్స్డే బుధవారం వచ్చింది. కాబట్టి ముందే సెలవు అడిగి తీసుకోండి. లేకపోతే.. మీ లవర్ తో గడపాల్సిన సమయం కాస్త ఆఫీసులోనే గడపాల్సి వస్తుంది.

**ప్రేమ. కంటే తీయనిది మరొకటి లేదేమో..**

ప్రేమ..ఈ పదం కంటే తీయనిది మరొకటి లేదేమో.. ప్రేమకు స్పందించని మానవహృదయం ఉండదు. ఆ మాటకొస్తే, జంతువులు, చెట్లు కూడా ప్రేమకు స్పందిస్తాయి. ఇలా ఎన్నో ప్రేమల జీవితాల్లో, మధురమైనది ఇక జంట మధ్యలో ఉండే ప్రేమ. దాన్ని సెలబ్రేట్ చేసుకునేవారికి ప్రత్యేకమైన రోజు వాలంటైన్స్ డే..అసలు వాలంటైన్స్ డే అనేది ఎలా మొదలైందో తెలుసా..?

మూడో శతాబ్దం అంటే క్రీస్తు శకం 270 ప్రాంతంలో రోమ్ సామ్రాజ్యానికి చక్రవర్తి క్లాడియస్ పరిపాలిస్తుండేవాడు. అతనికి వివాహ వ్యవస్థపై అసలు నమ్మకముండేది కాదు. పెళ్లి చేసుకుంటే మగాళ్ల శక్తి, బుద్ధి నశిస్తాయనే అపోహలో ఉండేవాడు క్లాండియస్. దీంతో తన రాజ్యంలోని సైనికులు, అధికారులు వివాహం చేసుకోకూడదని ఆజ్ఞ జారీ చేశాడు. ఈ దెబ్బకు రాజ్యవ్యాప్తంగా ఉన్న పురుషపుంగవులందరూ అల్లాడిపోయారు. వీడు చేస్కోకపోతే పోయాడు. మమ్మల్నందర్నీ పెళ్లి చేసుకోవద్దనడం ఎంత వరకూ న్యాయం అని మూగవేదనతో రోదించారు. అలాంటి టైంలో పుట్టాడు ఆ వ్యక్తి. అతని పేరు వాలంటైన్. చక్రవర్తి క్లాడియస్ చేసిన ఆజ్ఞను వాలెంటైన్స్ అనే క్రైస్తవ ప్రవక్త తీవ్రంగా వ్యతిరేకించాడు . మగాళ్లు పెళ్లి చేసుకున్నా చేసుకోకపోయినా, బుద్ధికి ఏమీ కాదు. శక్తి అలాగే ఉంటుంది అన్న విషయాల్ని చక్రవర్తికి తెలియపర్చాలనుకున్నాడు. ప్రేమ వల్ల ప్రపంచం ఆహ్లాదంగా, ఆనందంగా మారుతుందని అతని అభిప్రాయం. అందుకే రహస్యంగా యువతీ యువకులకు ప్రేమోపదేశాలు చేసి, వారిలో ప్రేమ వివాహాలను ప్రోత్సహించడం ప్రారంభించాడు. దగ్గరుండి సైనికులు, అధికారులకు వివాహం జరిపిస్తానని పిలుపునిచ్చాడు. అప్పటి వరకూ ప్రేమకు ముఖం వాచిపోయి ఉన్న సైనికలు అధికారులందరూ అతని పిలుపుతో ఒక ఇంటివారై, ప్రేమలోని ఆనందాన్ని అనుభవించారు. చివరికి . వాలెంటైన్ అభిమానుల్లో క్లాడియస్ కుమార్తె కూడా ఉండటం విశేషం. ఇలా వాలెంటైన్స్కి రోజురోజుకు అభిమానులు పెరిగిపోవడంతో రోమ్ రాజు క్లాడియస్‌కి భయం పట్టుకుంది.

కానీ తన ఆర్డర్ ను వ్యతిరేకించిన వాలంటైన్ కు శిక్ష వేసేవరకూ నిద్రపోకూడదనుకున్నాడు క్లాండియస్. చివరికి దేశాన్ని కాపాడాల్సిన యువతకు ప్రేమ పాఠాలు నేర్పి బలహీనులుగా తయారుచేస్తున్నాడన్న అభియోగంపై క్లాడియస్ వాలెంటైన్‌కి మరణశిక్ష విధించాడు. క్రీ.శ. 269 ఫిబ్రవరి 14న సెయింట్ వాలంటైన్ కు ఉరిశిక్షను అమలు చేశాడు. ప్రేమికుల కోసం, ప్రేమ కోసం తన ప్రాణాల్ని అర్పించిన వాలంటైన్ కు గుర్తుగా, అప్పటి నుంచి ప్రేమికులు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న సెయింట్ వాలెంటైన్‌కు నివాళి అర్పిస్తూ, తమ ప్రేమను సెలబ్రేట్ చేసుకుంటారు. వాలెంటైన్ మరణించిన తరువాత రెండు దశాబ్దాలకు క్రీ.శ. 496లో అప్పటి పోప్, గెలాసియస్స్ ఫిబ్రవరి 14ను వాలెంటైన్స్ డేగా ప్రకటించాడు. ఎక్కడో రోమ్‌లో, అదీ శతాబ్దాల క్రితం జీవించిన ఒక క్రైస్తవ ప్రవక్త పేరుతో మొదలైన ఈ ప్రేమికుల రోజు ఇప్పుడు ప్రపంచం ప్రేమికుల దినోత్సవంగా మారిపోయింది.



### ఈ దేశాల్లో ప్రేమికుల దినోత్సవం నిషేధం తెలుసా..?



వాలెంటైన్స్ డే సందర్భంగా ఇద్దరు కలిసి సమయాన్ని గడపడానికి, తమ ప్రేమను వ్యక్తీకరించడానికి ఇది మంచి అవకాశం. ప్రపంచంలోని చాలా దేశాల్లో ప్రేమికుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇ-కామర్స్ కంపెనీల నుంచి సాధారణ దుకాణాల వరకు, వాలెంటైన్స్ స్పేస్ ఆఫర్‌లు ఉన్నాయి. అలాగే పలు హెూటళ్లలో ప్రత్యేక విందు ఏర్పాట్లు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వాలెంటైన్స్ డేని వ్యతిరేకించేవారూ ఉన్నారు. భారతదేశంలో, ముఖ్యంగా కర్ణాటకలో, కొన్ని సంస్థలు వాలెంటైన్స్ డే జరుపుకోవడాన్ని వ్యతిరేకించాయి. కానీ ఏ చట్టం అమలులో లేదు. కాబట్టి భారతదేశంలో కూడా వాలెంటైన్స్ డే జరుపుకుంటారు. మన దేశంలో ఏ సమస్యా లేదు కాబట్టి అన్ని దేశాల్లో ప్రేమికుల దినోత్సవం జరుపుకోవచ్చని అనుకోకండి. కొన్ని దేశాల్లో వాలెంటైన్స్ డే నిషేధించబడింది. ఇందుకు సంబంధించి కఠిన చట్టం అమలులో ఉంది. ఇంతకీ ఆ దేశాలు ఏంటో చూద్దామా..!

**ఉజ్బెకిస్తాన్ :** ఉజ్బెకిస్తాన్‌లో 2012 వరకు ప్రేమికుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. అప్పుడు ఈ ఇస్లామిక్ దేశంలో మార్పు వచ్చింది. విద్యా మంత్రిత్వ శాఖ మరియు నైతిక విలువలను ప్రోత్సహించే విభాగం వాలెంటైన్స్ డే వేడుకలను నిషేధించాలని నిర్ణయించాయి. ఇది చట్ట విరుద్ధం కాదు. అయితే ఈ రోజును ఉజ్బెకిస్థాన్ హీరో బాబర్ పుట్టినరోజుగా జరుపుకుంటారు.

**మలేషియా :** మలేషియాలో కూడా వాలెంటైన్స్ డే జరుపుకోలేం. 2005లో, వాలెంటైన్స్ డే జరుపుకోవడానికి వ్యతిరేకంగా ఫత్వా జారీ చేయబడింది. వాలెంటైన్స్ డేని ఇక్కడ బహిరంగంగా జరుపుకోలేము ఎందుకంటే ప్రజలు ప్రేమికుల దినోత్సవాన్ని రహస్యంగా జరుపుకుంటారు. పట్టుబడితే జైలవకుశ గ్యారెంటీ.

**పాకిస్థాన్ :**మన పొరుగు దేశం పాకిస్థాన్‌లో కూడా మీరు ప్రేమికుల దినోత్సవాన్ని జరుపుకోలేరు. ఇది ఇస్లామిక్ విలువలకు విరుద్ధమని అక్కడి ప్రజలు భావిస్తున్నారు. వాలెంటైన్స్ డే జరుపుకోవడం 2018లో నిషేధించబడింది. ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చినా.. ప్రేమికుల దినోత్సవ వేడుకలపై అక్కడి కోర్టు నిషేధం విధించింది.

**సౌదీ అరేబియా :**సౌదీ అరేబియాలో వాలెంటైన్స్ డే విషయంలో మార్పు వచ్చింది. మొదటి నుంచి ఇక్కడ వాలెంటైన్స్ డే జరుపుకోవడం లేదు. దానికి సంబంధించిన మెటీరియల్ లేదా బహుమతి లేదు. అయితే గత కొన్నేళ్లుగా ప్రేమికుల దినోత్సవ వేడుకలు నెమ్మదిగా మొదల య్యాయి. పబ్లిక్ ఈవెంట్ లేకపోయినా, వాలెంటైన్స్ డే వస్తువులు మరియు బహుమతులు అందుబాటులో ఉన్నాయి.

# నేడు వసంత పంచమి

'సరస్వతీ నమస్తుభ్యం..వరదే కామరూపిణీం..విద్యారంభం కారిష్యామి.. సిద్ధిర్భవతుమే సదా' అంటూ సరస్వతీ మాతకు నమస్కరించి విద్యా సంవత్సరాన్ని మొదలుపెట్టే రోజు.. వసంత రుతువును స్వాగతిస్తూ పండుగ చేసుకునే రోజునే మాఘ శుక్ల పంచమి.'సరస్వతీ నమస్తుభ్యం..వరదే కామరూపిణీం. .విద్యారంభం కారిష్యామి.. సిద్ధిర్భవతుమే సదా' అంటూ సరస్వతీ మాతకు నమస్కరించి విద్యా సంవత్సరాన్ని మొదలుపెట్టే రోజు.. వసంత రుతువును స్వాగతిస్తూ పండుగ చేసుకునే రోజునే మాఘ శుక్ల పంచమి.. వసంత పంచమి.. శ్రీపంచమి అని పిలుస్తారు. జనవరి 26న గురువారం రోజు వసంత పంచమిని ఘనంగా జరుపుకొనేందుకు దేశమంతా సిద్ధమవగా, ఈ పండుగ విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం.. దేశంలో ప్రతి పండుగకు ఒక విశిష్టత ఉంటుంది. పురాణ, చారిత్రక అంశాలతో మేళవించినవే కాకుండా సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింపజేసే.. ప్రకృతిలో వచ్చే మార్పులు, పంటలు మొదలుపెట్టే.. దిగుబడులు ఇళ్లకు చేరే సందర్భాలను మనం పండుగలాల జరుపుకొంటాం.. అలానే మాఘ శుక్ల పంచమినాడు వసంత రుతువును స్వాగతిస్తూ వసంత పంచమిని ఘనంగా నిర్వహించుకుంటాం. ఇలా చేస్తే జ్ఞానంతో పాటు ధనం, విజయం..! వసంత పంచమి రోజునే సరస్వతీ దేవి జన్మించినట్లు పురాణాల ద్వారా తెలుస్తున్నది. తూర్పు భారత దేశంలో ఈ రోజున సరస్వతీ మాతను కొలుస్తారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తారు. జ్ఞానానికి ఆదిదేవత సరస్వతీమాత. ఆమె జ్ఞానస్వరూపిణి. శాస్త్రం, కళలు, విజ్ఞానం, హస్తకళలు మొదలైనవాటిని సరస్వతి అంశలుగా భావిస్తారు. సృజనాత్మక శక్తికి, స్ఫూర్తికి కూడా వీణాపాణి అయిన సరస్వతిని సంకేతంగా చెబుతారు. విద్యారంభదినం వసంత పంచమి రోజునే విద్యారంభ దినంగా భావించి పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తారు. మన రాష్ట్రంలో బాసర సరస్వతీ మాత ఆలయం, నేటి సిద్ధిపేట జిల్లా శనిగరంలోని అనంత్‌సాగర్‌లో కొలువైన సరస్వతి మాత ఆలయానికి అక్షరాభ్యాసాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ప్రతి పాఠశాలలోనూ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సామూహిక అక్షరాభ్యాలను పండుగలా చేయిస్తారు. ఈ శ్లోకాలు పఠిస్తే జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందట..! అహింసకు అధిదేవత వాగ్దేవి సత్వరజస్తమోగుణాలను బట్టి అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ అయిన జగన్మాతను పార్వతి, లక్ష్మి, సరస్వతిగా కొలుస్తారు. వీరిలో ఆయుధాలు ఏవీ ధరించని సరస్వతీదేవి పరమ సాత్వికమూర్తిగా.. అహింసామూర్తిగా.. అహింసకు



అధినాయకిగా మనకు కనిపిస్తుంది. వాగ్దేవి అంటే వాక్కును ప్రసాదించే దేవి అని అర్థం. సరస్వతి శబ్దానికి ప్రవాహం అనే అర్థం కూడా ఉన్నది. ప్రవాహం అంటే చైతన్యానికి ప్రతీక. ధార్మిక సదస్సులు ఉత్పాదకత ఆరభం జలం సకల జీవరాశికి శక్తినిస్తుంది. ఉత్పాదకతను పెంపొందిస్తుంది. ఈ ఉత్పాదకత (పంట పండించడం) వసంతరుతువు నుంచి ఆరంభమవుతుంది. ఆ ఉత్పాదక శక్తికి ప్రతిఫలమే సరస్వతి. ఉత్పాదకుడు, సృష్టికర్త అయిన బ్రహ్మకు శారదే శక్తిదాయిని కాబట్టి వసంత పంచమి వసంతానికి ఆరంభ సూచకం. ఆ రోజునే సరస్వతీ పూజ చేయడం అనాదిగా వస్తున్నది. శ్రీ పంచమి అనీ పిలిచే ఈ పండుగ పరమార్థంలో శ్రీ అంటే సంపద కూడా దాగి ఉంది. సస్య, ప్రేమ, అనురాగాల ప్రతీక

శ్రీపంచమినే రతికామ దమనోత్సవంగా వ్యవహరిస్తారు. ఈ రోజునే రతీదేవి కామ దేవ పూజ చేసినట్లు ప్రతీతి. రుతురాజు అయిన వసంతుడికి, కామదేవునికి మధ్య అవినాభావ సంబంధం ఉంది. వసంతుడు సస్య (పంటలు)దేవత కాగా, కాముడు ప్రేమదేవత. రతీదేవి అనురాగ దేవత. ఈ ముగ్గురినీ వసంత పంచమినాడు పూజించడం వల్ల వ్యక్తుల్లో పరస్పర ప్రేమానురాగాలు పరిఢవిల్లుతాయనే లోకోక్తి కూడా ఉంది. రుద్రుడి భ్రుకుటి నుంచి ఆవిర్భవించిన జ్ఞానశక్తి రుద్రుని భ్రుకుటి నుంచి (నుదుట బొట్టు పెట్టుకునే ప్రాంతం) ఆవిర్భవించిన ఈ జ్ఞానశక్తి బ్రహ్మను అనుగ్రహించిందని శాస్త్రాలు చెబుతున్నాయి. తారిణి, తరళ, తార, త్రిరూప, ధరణీరూప, స్తవరూప, మహాసాధ్వి, సర్వసజ్జనపాలిక, రమణీయ, మహామాయ, తత్త్వజ్ఞానపర, అనఘా, సిద్ధలక్ష్మి, బ్రాహ్మణి, భద్రకాళి, ఆనంద.. అనేవి తంత్రశాస్త్రాల ఆధారంగా సరస్వతీ దేవి దివ్యనామాలు. సరస్వతీ మాతను పూజించే విధానం పురాణాల ప్రకారం, బ్రహ్మ దేవుని నోటి నుంచి సరస్వతి మాత ఉద్భవించింది. ఈరోజే సరస్వతి మాత దర్శనమిచ్చి, ఈ లోకానికి శబ్దాన్నిచ్చింది. వసంత రుతువు ప్రారంభంలో ఆహ్లాదకరమైన వాతావరణం ప్రారంభమవడంతో సానుకూల శక్తి ప్రవాహం పెరుగుతుంది. అందుకే ఈ రోజు తప్పనిసరిగా సరస్వతీ దేవిని పూజించాలని పండితులు చెబుతారు. ఉదయాన్నే లేచి.. స్నానాధికాలు కానించి ఉతికిన లేదా కొత్త తెల్లని వస్త్రాలు ధరించి గంధం పూసుకోవాలి. అనంతరం పూజ ప్రదేశాన్ని సిద్ధం చేయాలి. పద్మం, శంఖం, చక్రం ముగ్గు వేసి దానిపై పీటను ఉంచాలి. పీటపై సరస్వతీ దేవి ప్రతిమ లేదా ఫొటో ఉంచాలి.. అమ్మవారిని శ్వేత లేదా పసుపురంగు వస్త్రాలతో అలంకరించాలి. ముందుగా గణపతి పూజచేయాలి. అమ్మవారి ఫొటో ముందు మినప పిండితో చేసిన ప్రమిదలో నెయ్యి వేసి.. వత్తి పెట్టి దీపం వెలిగించాలి. సరస్వతీదేవిని తెల్లని పుష్పాలతో అర్చించాలి. పాలతో అన్నం వండి నైవేద్యం పెట్టాలి. పిండివంటలు, చెరకు, అరటిపండ్లు, కొబ్బరికాయలు నివేదించాలి. పూజ వద్ద కొత్త పుస్తకాలు, పెన్ను ఉంచాలి. 'సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి.. విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమే



## నా కల నెరవేరింది : దేవదత్ పడిక్కల్

సుదీర్ఘ ఫార్మాట్లో తొలిసారి టీమిండియా పిలువును అందుకున్న కర్ణాటక యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ సంతోషం వ్యక్తం చేశాడు. టెస్ట్ ఫార్మాట్లో టీమిండియాకు ప్రాతినిథ్యం వహించడం తన కలని, అది నెరవేరే సమయం ఆసన్నమైనందుకు సంతోషంగా ఉందన్నాడు. స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ గాయం కారణంగా మూడో టెస్టుకు దూరమైన విషయం తెలిసిందే.అతని స్థానంలో దేవదత్ పడిక్కల్కు బీసీసీఐ అవకాశం కల్పించింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 'కేఎల్ రాహుల్ మూడో టెస్టుకు దూరమయ్యాడు. అతను 90 శాతం మ్యాచ్ ఫిట్నెస్తో ఉన్నాడు. బీసీసీఐ మెడికల్ టీమ్ పర్యవేక్షణలో కోలుకుంటున్నాడు.'అని బీసీసీఐ ఆ ప్రకటనలో పేర్కొంది. టీమిండియా పిలువు అందుకోవడంపై స్పందించిన దేవదత్ పడిక్కల్ నమ్మలేకపోతున్నానని తెలిపాడు. 'టెస్ట్ జట్టులోకి పిలువు అందుకోవడం ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. భారత జట్టు తరపున టెస్ట్ మ్యాచ్ ఆడటం నా కల. కెరీర్లోనే చాలా కఠినమైన కాలం గడిచాక ఈ అవకాశం వచ్చింది. నా కష్టానికి తగ్గ ఫలితం దక్కినందుకు సంతోషంగా ఉంది.ముఖ్యంగా అనారోగ్యం నుంచి కోలుకొని పూర్తి ఫిట్నెస్ సాధించడం నా జీవితంలో నాకు ఎదురైన అతిపెద్ద సవాల్. ఈ క్రమంలో నేను ఏకంగా 10 కిలోల బరువు తగ్గాను. ఆ సమయంలో సరైన ఆహారం, కండరాలను బలోపేతం చేసుకోవడంపై మాత్రమే ఫోకస్ పెట్టాను. 'అని పడిక్కల్ చెప్పుకొచ్చాడు. 2022-23 సీజన్లో ఉదర సంబంధిత సమస్యతో దేవదత్ పడిక్కల్ బాధపడ్డాడు. అనారోగ్యం కారణంగా ఆ సీజన్ రంజీ ట్రోఫీతో పాటు ఐపీఎల్లో నిరాశపరిచాడు. ఈ సీజన్లో సత్తా చాటిన అతను సోమవారం కర్ణాటక-తమిళనాడు మధ్య జరిగిన రంజీ మ్యాచ్లో పోరాడి డ్రా చేశాడు. తొలి ఇన్నింగ్స్లో 15, రెండో ఇన్నింగ్స్లో 36 పరుగులు చేశాడు. భారత్- ఏ తరఫున ఇంగ్లండ్-ఏపై హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. గతేడాదే అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన పడిక్కల్.. రెండు మ్యాచ్లో 38 పరుగులే చేసి విఫలమయ్యాడు.

# వార్నర్ విధ్వంసం..

## ఆస్ట్రేలియాకు తప్పని ఓటమి



ఆస్ట్రేలియా పర్యటనను వెస్టిండీస్ విజయంతో ముగించింది. పెర్త్ వేదికగా జరిగిన ఆఖరి టీ20లో ఆస్ట్రేలియాపై 37 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లకు ఆరు వికెట్లకు 220 పరుగులు చేసింది. ఆండ్రూ రసెల్ (71; 29 బంతుల్లో), (67★; 40 బంతుల్లో) అర్ధశతకాలతో విరుచుకుపడ్డారు. అనంతరం ఛేదనలో ఆస్ట్రేలియా 20 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి 183 పరుగులే చేసింది. డేవిడ్ వార్నర్ (81; 49 బంతుల్లో) పోరాడాడు.

ఛేదనలో ఆస్ట్రేలియాకు శుభారంభం లభించింది. మిచెల్ మార్ష్ (17; 13 బంతుల్లో)తో కలిసి వార్నర్ తొలి వికెట్కు 68 పరుగులు జోడించాడు. వార్నర్ విధ్వంసానికి ఆసీస్ పవర్ప్లేలో 61 పరుగులు చేసింది. వన్డౌన్లో వచ్చిన ఆరోన్ (16; 16 బంతుల్లో) కలిసి వార్నర్ స్కోరుబోర్డు పరుగులు పెట్టించాడు. అయితే స్వల్పవ్యవధిలోనే వీరిద్దరు పెవిలియన్కు చేరారు.

అనంతరం క్రీజులో వచ్చిన జోస్ ఇంగ్లిస్ (1), గ్లెన్ మాక్స్వెల్ (12; 14 బంతుల్లో) కూడా విఫలమయ్యారు. ఆఖర్లో టిమ్ డేవిడ్ (41★; 19 బంతుల్లో) పోరాడినప్పటికీ కొండంత లక్ష్యాన్ని ఆసీస్ అందుకోలేకపోయింది. అయితే వార్నర్ క్రీజులో ఉన్నంతసేపు ఆస్ట్రేలియా ఫేవరేట్గానే నిలిచింది. విండీస్ బౌలర్లలో షెఫర్డ్, రోస్టన్ ఛేజ్ చెరో రెండు వికెట్లు, హోస్సేన్ ఒక వికెట్ పడగొట్టారు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వెస్టిండీస్ 17 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. చార్లెస్ (4; 6 బంతుల్లో), నికోలస్ పూరన్ (1; 3 బంతుల్లో), మేయర్స్ (11; 7 బంతుల్లో) వరుసగా పెవిలియన్కు చేరారు. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన రోస్టన్ ఛేజ్ (37; 20 బంతుల్లో), కెప్టెన్ పావెల్ (21; 14 బంతుల్లో) దూకుడుగా ఆడుతూ రనట్ను పెంచారు. కానీ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. వారిద్దరు ఔటైన అనంతరం రూథర్ఫర్డ్తో కలిసి రసెల్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఆరో వికెట్కు 119 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో జేవియర్ రెండు వికెట్లు, బెహ్రెన్డార్ఫ్, స్పెన్సర్ జాన్సన్, హార్డీ, జంపా తలో వికెట్ తీశారు. రసెల్ దాడికి జంపా నాలుగు ఓవర్లలో 65 పరుగులు సమర్పించుకున్నాడు. కాగా, టెస్టు సిరీస్ను 1-1తో సమం చేసిన వెస్టిండీస్ వన్డే సిరీస్ను 0-3, టీ20 సిరీస్ను 1-2తో కోల్పోయింది.

## అమిత్ షాతో హార్దిక్ పాండ్యా..!



టీమిండియా స్టార్ ప్లేయర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా కేంద్ర హోం మంత్రి అమిత్షాతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొనడం చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమానికి బీసీసీఐ సెక్రటరీ జై షా కూడా హాజరయ్యారు. ఈ ముగ్గురూ కలిసి గాంధీనగర్ లోక్ సభ ప్రీమియర్ లీగ్(జీఎల్పీఎల్)ను ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలువు మేరకు దేశవ్యాప్తంగా 'పార్లమెంటేరియన్ స్పోర్ట్స్ కాంపిటీషన్' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గాంధీనగర్ లోక్సభ ప్రీమియర్ లీగ్ను మంగళవారం ప్రారంభించారు. గాంధీనగర్ పార్లమెంట్ పరిధిలోనే ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన జట్లు ఈ టోర్నీలో పాల్గొంటాయి. గుజరాత్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మెగా టోర్నీకి హార్దిక్ పాండ్యా బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే అమిత్ షా, జైషాతో కలిసి ఈ టోర్నీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు వీడియోలు నెట్టింట వైరల్గా మారాయి. వన్డే ప్రపంచకప్లో చీలమండ గాయంతో భారత జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు శ్రమిస్తున్నాడు. గుజరాత్ టైటాన్స్ నుంచి క్యాష్ ట్రేడింగ్ ద్వారా ముంబై ఇండియన్స్లోకి వెళ్లిన హార్దిక్ పాండ్యాకు ఆ జట్టు సారథ్య బాధ్యతలు దక్కాయి. రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు ఇవ్వడంపై సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ ఫ్యాన్స్.. హార్దిక్ పాండ్యాను టార్గెట్ చేస్తూ ట్రోల్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే అతను దేశంలోనే పవర్ఫుల్ మ్యాన్ అయిన అమిత్ షాతో కనిపించడంతో నెటిజన్లు షాక్ అవుతున్నారు. భారత క్రికెట్లో హార్దిక్ పాండ్యా కూడా పవర్ ఫుల్ మ్యాన్ అయ్యాడని అభిప్రాయపడుతున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తర్వాత హార్దిక్ పాండ్యా భారత క్రికెట్ను ఏలేందుకు సిద్ధమయ్యాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఐపీఎల్ 2024 సీజన్తో హార్దిక్ పాండ్యా మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. పూర్తి ఫిట్నెస్ సాధించేందుకు జిమ్లో తెగ కష్టపడుతున్నాడు.

# రసెల్ ఆస్ట్రేలియాపై ఊచకోత!

ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఆఖరి టీ20లో ఆండ్రూ రసెల్ విధ్వంసం సృష్టించాడు. 29 బంతుల్లో 71 పరుగులు సాధించాడు. నాలుగు ఫోర్లు, ఏడు సిక్సర్లతో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతడికి తోడుగా రూథర్ఫర్డ్ (67; 40 బంతుల్లో) కూడా చెలరేగడంతో వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 220 పరుగులు చేసింది.

బౌలర్లపై రసెల్ ఊచకోత సాధారణమే. కానీ వెస్టిండీస్ ఇన్నింగ్స్లో ఓ సంఘటన రసెల్కు కోపం తెప్పించింది. స్పెన్సర్ జాన్సన్ వేసిన రాకాసి బంతి రసెల్ ఎడమచేతికి బలంగా తాకింది. దాంతో క్రీజులోనే అతడు కిందపడిపోయాడు. అప్పుడే బ్యాటింగ్కు వచ్చిన రసెల్కు అది రెండో బంతి. తర్వాత రెండు బంతులన్ని డిఫెండ్ చేసిన రసెల్ అనంతరం విజృంభించాడు. జాన్సన్ బౌలింగ్లో వరుసగా సిక్సర్, బౌండరీ బాది ప్రతీకారం తీర్చుకున్నాడు. ఆ విధ్వంసాన్ని ఆఖరి ఓవర్ వరకు కొనసాగించాడు.

మూడు టీ20ల సిరీస్లో ఇప్పటికే తొలి రెండు మ్యాచ్లు ఓడిన వెస్టిండీస్ నామమాత్రపు ఆఖరి టీ20లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే 17 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

చార్లెస్ (4; 6 బంతుల్లో), నికోలస్ పూరన్ (1; 3 బంతుల్లో), మేయర్స్ (11; 7 బంతుల్లో) వరుసగా పెవిలియన్కు చేరారు. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన రోస్టన్ ఛేజ్ (37; 20 బంతుల్లో), కెప్టెన్ పావెల్ (21; 14 బంతుల్లో) దూకుడుగా ఆడుతూ రనట్ను పెంచారు. కానీ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు.

వారిద్దరు ఔటైన అనంతరం రూథర్ఫర్డ్తో కలిసి రసెల్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఆరో వికెట్కు 119 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రూథర్ఫర్డ్ సంయమనంతో ఆడుతూ అయిదు ఫోర్లు, అయిదు సిక్సర్లు బాదాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో జేవియర్ రెండు వికెట్లు, బెహ్రెన్డార్ఫ్, స్పెన్సర్ జాన్సన్, హార్డీ, జంపా తలో వికెట్ తీశారు.

రసెల్ దాడికి జంపా నాలుగు ఓవర్లలో 65 పరుగులు సమర్పించుకున్నాడు.



### టీమిండియా మాజీ కెప్టెన్...

## భారత అత్యంత వృద్ధ క్రికెటర్ మృతి



భారత్కు చెందిన అత్యంత వృద్ధ టెస్టు క్రికెటర్, మాజీ కెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్ వృద్ధాప్య సంబంధిత వ్యాధులతో మంగళవారం మరణించారు. గత 12 రోజులుగా బరోడా ఆసుపత్రిలోని ఐసీయూలో ప్రాణాలతో పోరాడుతున్న ఆయన ఇవాళ తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. దత్తాజీరావు గైక్వాడ్ 1952 నుంచి 1961 మధ్య టీమిండియా తరపున 11 టెస్టులు ఆడారు. అంతేగాక 1959 ఇంగ్లాండ్ పర్యటనలో జట్టుకు నాయకత్వం వహించారు. లీడ్స్లో ఇంగ్లండ్తో జరిగిన మ్యాచ్లో అరంగేట్రం చేసిన ఆయన 1961లో చెన్నైలో పాకిస్థాన్పై చివరి మ్యాచ్ ఆడారు. 18.42 సగటుతో 350 పరుగులు చేశారు.

రంజీటఫీలో దత్తాజీరావు బరోడా తరఫున ప్రాతినిథ్యం వహించారు. 1947 నుంచి 1961 వరకు ఆడారు. 36.40 సగటుతో 5788 పరుగులు చేశారు. దీనిలో 17 సెంచరీలు ఉన్నాయి. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో మూడు డబుల్ సెంచరీలు సాధించగా మహారాష్ట్రపై ఆయన అజేయంగా చేసిన 249 పరుగులు ఆయన అత్యధిక స్కోరు. దత్తాజీరావు కెప్టెన్సీలో బరోడా 1957-58 సీజన్లో రంజీ ట్రోఫీ కూడా గెలుచుకుంది. 2016లో 87 సంవత్సరాల వయస్సులో మాజీ బ్యాటర్ దీపక్ శోధన్ మరణించిన తర్వాత భారతదేశపు అత్యంత వృద్ధ టెస్ట్ క్రికెటర్గా దత్తాజీరావు గైక్వాడ్ నిలిచారు. కానీ ఇవాళ ఆయన తుదిశ్వాస విడవడంతో ప్రస్తుత భారత అత్యంత వృద్ధ టెస్ట్ క్రికెటర్గా మద్రాస్కు చెందిన చింగ్లెపుట్ గోపీనాథ్ ఉన్నారు. గోపీనాథ్ ప్రస్తుత వయస్సు 93 సంవత్సరాల 349 రోజులు. కాగా, దత్తాజీరావు కుమారుడు అన్షుమన్ గైక్వాడ్ కూడా టీమిండియా మాజీ క్రికెటరే. భారత మాజీ కెప్టెన్, భారతదేశపు అత్యంత వృద్ధ టెస్ట్ క్రికెటర్ అయిన దత్తాజీరావు గైక్వాడ్ మరణించారు. బీసీసీఐ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఆయన 11 టెస్టులు ఆడారు. 1959లో ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియాకు నాయకత్వం వహించారు. ఆయన కెప్టెన్సీలో బరోడా రంజీ ట్రోఫీని గెలుచుకుంది. 1957-58 సీజన్లో ఫైనల్లో సర్వీసెస్ను బరోడా ఓడించింది. గైక్వాడ్ కుటుంబ సభ్యులకు బీసీసీఐ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది అని బీసీసీఐ దత్తాజీరావు గురించి ట్వీట్ చేసింది.

# ఆర్సీబీని ఆ దేవుడే కాపాడాలి



## ఆ ఒక్కటి తప్పా అన్ని బొక్కలే!

'ఈ సాల కప్ నమదే' (ఈసారి కప్ మాదే).. ప్రతి ఐపీఎల్ సీజన్కు ముందు, లీగ్ సమయంలోనూ రాయల్ చాలెంజర్స్బెంగళూరు (ఆర్సీబీ) నినాదం ఇది. కానీ పుష్కర కాలమైంది.. అయినా ఆర్సీబీ కప్ కొట్టలే..! వరల్డ్ సూపర్ స్టార్లు ఉన్నా.. టాప్ మోస్ట్ స్కిల్డ్ ప్లేయర్లను ప్రయత్నించినా.. ప్రతి ఏడాది ఎక్కడో తేడో కొడుతూనే ఉంది. ముచ్చటగా మూడుసార్లు ఫైనల్కు చేరినా.. టైటిల్ ఒడిసిపట్టుకోలేని దురదృష్టం ఆర్సీబీ ఫ్రాంచైజీది..! కెప్టెన్ను మార్చినా.. కోచింగ్ స్టాఫ్తో పాటు జట్టును పూర్తిగా ప్రక్షాళన చేసినా ఆర్సీబీ రాత మాత్రం మారలేదు. గత మూడు సీజన్లుగా మెరుగైన ప్రదర్శనతో ఊరించినా.. చివరకు అసలు సిసలు పోరులో తడబడి ఉసురుమనిపించింది.

ఇక గతాన్ని వదిలేస్తే.. కనీసం ఇప్పుడైనా ఆర్సీబీ తలరాత మారుతుందా..? అందని ద్రాక్షగా మిగిలిపోతున్న ఐపీఎల్ టైటిల్ను కింగ్ కోహ్లీ ముద్దాడుతాడా? 16 ఏళ్లుగా ఎదురుచూస్తున్న బెంగళూరు అభిమానుల కల నేరవేరుతుందా? అంటే అవునని సమాధానం చెప్పలేని పరిస్థితి. గతేడాది కంటే ఆర్సీబీ మరీ బలహీనంగా కనిపిస్తోంది.

**ఆర్సీబీ బలాలు..:** విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్, గ్లేన్ మ్యాక్స్వెల్, రజత్ పాటిదార్లతో పాటు కొత్తగా వచ్చిన కామెరూన్ గ్రీన్లతో బ్యాటింగ్ విభాగం పటిష్టంగా ఉంది. పైగా ఈ ఐదుగురు బ్యాటర్లు సూపర్ ఫామ్లో ఉన్నారు. వారు అదే జోరును కొనసాగిస్తే ఆర్సీబీ సునాయసంగా భారీ స్కోర్లు చేస్తోంది.

**ఆర్సీబీ బలహీనతలు..:** ఆర్సీబీ బ్యాటింగ్ విభాగం మినహా.. మిగతా అన్ని విషయాల్లోనూ బలహీనంగానే కనిపిస్తోంది. హాజెల్ వుడ్, హర్షల్ పటేల్, హసరంగాలతో గతేడాది పటిష్టంగా కనిపించిన ఆర్సీబీ.. ఈ సీజన్కు ముందు వారిని వదిలేసింది. వారి స్థానాలను మాత్రం సరైన ఆటగాళ్లతో భర్తీ చేయలేకపోయింది. జోసెఫ్, యశ్ ధయాల్, లాకీ ఫెర్గూసన్ వంటి ఔట్రేటెడ్ బౌలర్లను తీసుకుంది. గత సీజన్లో జోసెఫ్ యశ్ దయాల్ గుజరాత్ టైటాన్స్ తరఫున దారుణంగా విఫలమయ్యారు. కేకేఆర్ తరఫున బరిలోకి దిగిన ఫెర్గూసన్ కూడా తీవ్రంగా నిరాశపరిచాడు.

మహమ్మద్ సిరాజ్పై నమ్మకం పెట్టుకోలేని స్థితి. రీస్ టోప్లీ ఉన్నా.. అతను గాయాలతో బాధపడుతున్నాడు.

స్పిన్ విభాగంలో చెప్పుకోదగ్గ బౌలర్ ఒక్కడు కూడా లేడు. కర్ణ్ శర్మ, మయాంక్ దగర్, హిమాన్షు శర్మ, స్వప్నిల్ సింగ్ వంటి దేశీయ ఆటగాళ్లు ఉన్నా.. వారు ఇప్పటి వరకు తమ మార్క్ పెర్ఫామెన్స్ ఇవ్వలేదు. వికెట్ కీపర్లు దినేశ్ కార్తీ, అనూజ్ రావత్లు సైతం పేలవ ఫామ్తో ఇబ్బంది పడుతున్నారు. కేవలం బ్యాటర్లపై ఆర్సీబీ పూర్తిగా ఆధారపడి ఉంది.

**ఆర్సీబీ పూర్తి జట్టు:**

ఫాఫ్ డుప్లెసిస్ (కెప్టెన్), గ్లేన్ మాక్స్వెల్, విరాట్ కోహ్లీ, కామెరూన్ గ్రీన్ (ట్రేడెడ్), రజత్ పటిదార్, అనుజ్ రావత్, దినేశ్ కార్తీక్, సుయాష్ ప్రభుదేశాయ్, విల్ జాక్స్, మహిపాల్ లోమ్రోర్, కర్ణ్ శర్మ,

మనోజ్ భాండాగే, మయాంక్ దగర్ (ట్రేడెడ్), ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్, రీస్ టాప్లీ, హిమాన్షు శర్మ, రాజన్ కుమార్, విజయ్ కుమార్ వైషాక్, అల్జారి జోసెఫ్ (రూ. 11.50 కోట్లు), యశ్ దయాల్ (రూ. 5 కోట్లు), ఫెర్గూసన్ (రూ. 2 కోట్లు), టామ్ కరన్ (రూ. 1.50 కోట్లు), సౌరభ్ చౌహాన్ (రూ. 20 లక్షలు), స్వప్నిల్ సింగ్ (రూ. 20 లక్షలు)

**ఆర్సీబీ తుది జట్టు(అంచనా):** ఫాఫ్ డుప్లెసిస్(కెప్టెన్), విరాట్ కోహ్లీ, రజత్ పటిదార్, గ్లేన్ మ్యాక్స్వెల్, కామెరూన్ గ్రీన్, దినేశ్ కార్తీక్, మయాంక్ దగార్/సుయాష్ ప్రభుదేశాయ్, అల్జారీ జోసెఫ్/రీస్ టోప్లీ, మహమ్మద్ సిరాజ్, యశ్ దయాల్/ఆకాశ్ దీప్, కర్ణ్ శర్మ

## మ్యాచ్ మధ్యలో పిడుగు.. ప్లేయర్ మృతి



ఇండోనేషియాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఫుట్బాల్ మ్యాచ్ మధ్యలో పిడుగుపాటుకు గురై ఓ ప్లేయర్ మృతి చెందాడు. అప్పటివరకు హుషారుగా తమ జట్టును గెలిపించడానికి ప్రయత్నించిన అతడు ప్రకృతి వైపరీత్యానికి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్గా మారింది. పశ్చిమ జావాలోని సిలివాంగి ఫుట్ బాల్ స్టేడియంలో శనివారం సాయంత్రం 2 బాండుంగ్ - సుబాంగ్ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. బాల్ కదలికను బట్టి సుబాంగ్ జట్టుకు చెందిన సెప్టైన్ రహర్జా మైదానంలో కదులుతున్నాడు. అయితే ఒక్కసారిగా రహర్జా మీదకు పిడుగు పడింది. వెంటనే సహచర ఆటగాళ్లు రహర్జాను ఆసుపత్రికి తరలించారు. మైదానంలో ఊపిరితోనే ఉన్నాడు. అయితే కాలిన తీవ్ర గాయాలతో అతడు ప్రాణాలు విడిచాడు. కాగా, రహర్జా వయసు 35 ఏళ్లు. ఈ షాకింగ్ వీడియో ప్రస్తుతం నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. ఇండోనేషియాలో ఈ తరహా ఘటన జరగడం ఇదే ప్రథమం కాదు. గతేడాది తూర్పు జావాలో ఓ ఆటగాడిపై పిడుగు పడింది. బోజోనెగోరోలో నిర్వహించిన సోరటిన్ -13 కప్లో ఒక యువ ఫుట్బాల్ ఆటగాడు పిడుగుపాటుకు గురయ్యాడు. ఈ సంఘటనలో అతను మృత్యువును జయించాడు. అయితే 2023లో బ్రెజిల్లో జరిగిన పిడుగుపాటు సంఘటనలో ఓ ఆటగాడు మరణించాడు. సాధారణంగా మ్యాచ్ రిఫరీ వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మ్యాచ్ను నిర్వహిస్తారు. విపరీతమైన ఈదురుగాళ్లు ఉన్న నేపథ్యంలో పిడుగులు పడే అవకాశం కూడా ఉందని గతంలో ఈదురుగాళ్లు మ్యాచ్లు నిలిపివేశారు.

# సాయిధరమ్ తేజ్ ట్రాఫిక్ రూల్స్



నేటి యువతతో పాటు అందరూ ట్రాఫిక్ రూల్స్ విధిగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవేర్నెస్తో వుండాలని అన్నారు. సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ (వెస్ట్ జోన్) ఆధ్వర్యంలో బంజరా హిల్స్లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషనల్ సోసైటీ ఆడిటోరియంలో రహదారి భద్రతా చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయ్యారు కథానాయకుడు సాయిధరమ్ తేజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం నుంచి కోలుకున్న తనకు ఇది రెండో జీవితమని తెలిపారు. ప్రమాదం నుంచి బయపడటానికి హెల్మెట్ కారణమైందని, అభిమానులు, మీలాంటి వాళ్లు, ప్రేక్షకుల ఆశీస్సులతో ఈ రోజు మీ ముందు ఇలా నిలబడ్డానికి కారణమని చెప్పారు. తప్పకుండా టూవీలర్ డ్రైవ్ చేసే వాళ్లంతా హెల్మెట్లు తప్పక ధరించాలని, కార్లు డ్రైవ్ చేసే వారు సీటు బెల్టు విధిగా ధరించాలని, ఈ సందర్భంగా ఆయన కోరారు. చాలా మంది ట్రాఫిక్ రూల్స్ పాటించడంలో నిర్లక్ష్యంగా వుంటున్నారని, డ్రైవింగ్లో వున్నప్పుడు సేఫిటిని మరిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పకుండా అందరూ ట్రాఫిక్స్ రూల్స్ పాటించాలని కోరారు. అలాగే మద్యం తాగినప్పుడు డ్రైవింగ్ చేయడం చాలా ప్రమాదకరమని తెలిపారు. అందరూ ట్రాఫిక్ పోలీసులకు సహకరిస్తూ, ట్రాఫిక్స్ నిబంధనలు పాటించాలని తెలిపారు సాయిధరమ్ తేజ్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరబాద్ నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డితో పాటు ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న శివకార్తికేయన్ టైటిల్ టీజర్



స్టార్ హీరో శివకార్తికేయన్ కథానాయకుడిగా ఉలగనాయగన్ కమల్ హాసన్ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ (), సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ నిర్మాణంలో ఓ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ రూపొందుతోంది. రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శివకార్తికేయన్ కు జోడిగా సాయి పల్లవి నటిస్తోంది. తాజాగా ఈ సినిమా టైటిల్ టీజర్ కి సంబధించిన బిగ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఫిబ్రవరి 16న 21 టైటిల్ టీజర్ని లాంచ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా ఒక స్టన్నింగ్ వీడియోని షేర్ చేశారు. ఈ వీడియో శివకార్తికేయన్ జిమ్లో ఇంటెన్స్ వర్క్ ఔట్స్ చేస్తూ కనిపించారు. అలాగే డిఫరెంట్ గన్స్ ని ఫైర్ చేస్తూ కనిపించడం క్యురియాసిటీ పెంచింది. ఎస్కె21లో శివకార్తికేయన్ను ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా బిగ్ స్క్రీన్ పై ప్రజంట్ చేయనున్నారు. 'గట్స్ అండ్ గోర్ దేశభక్తి కథాంశంతో ఈ చిత్రం ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది.

## ఊరు పేరు భైరవకోన
### సందీప్కి నెంబర్1 సినిమా అవుతుంది

యంగ్ ట్యాలెంటెడ్ సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు. హాస్య మూవీస్ బ్యానర్పై రాజేష్ దండా లావిష్ స్కేల్ లో నిర్మించారు. ఏకే ఎంటర్టైన్మెంట్స్ అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులలో హ్యూజ్ బజ్ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం ఫిబ్రవరి16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో నిర్మాత రాజేష్ దండా 'ఊరు పేరు భైరవకోన' విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. సందీప్ కిషన్, నేను, విఐ ఆనంద్ మంచి ఫ్రెండ్స్. డిస్ట్రిబ్యు టర్ గా 12 ఏళ్ల పాటు చేశాను. నిర్మాతగా చేయాలనుకున్నవుడు హాస్య మూవీస్ బ్యానర్ లో మొదట అనుకున్న సినిమానే 'ఊరు పేరు భైరవకోన'. నిర్మాతగా చేయాలనుకున్నప్పుడు కథ కొత్తగా వుంటేనే చేయాలని భావించాను. విఐ ఆనంద్ చెప్పిన కథ చాలా డిఫరెంట్గా అనిపించింది. కొత్త కంటెంట్ తో కొత్త జోనర్లో సినిమా చేస్తే ఆ సినిమా సక్సెస్ అవుతుంది, క్రేజ్ వస్తుందని నమ్మి చేశాం. ఈ రోజు మా నమ్మకం నిజమైయింది. సందీప్ కిషన్ గారి కెరీర్ లో హయ్యెట్ బడ్జెట్ సినిమా ఇది. అలాగే హయ్యస్ట్ బిజినెస్ సినిమా కూడా ఇదే. విడుదలకు ముందు చాలా హ్యాపీగా వున్నాం. ఆనంద్గారు చెప్పిన దానికి రెండింతల అద్భుతంగా సినిమాని తీశారు. నచ్చిన కథలు చేసుకుంటూ వెళ్తున్నాం. 'ఊరు పేరు భైరవకోన'తో సక్సెస్ ట్రాక్ ని కొనసాగించి హ్యాట్రిక్ కొడతామనే నమ్మకం వుంది. ప్రీమియర్ షోలన్నీ ఫుల్ అయ్యాయి. హైద రాబాద్ లో ప్రముఖ సింగిల్ స్క్రీన్స్లో ప్రీమియర్స్ అన్నీ ఫుల్ కావడం ఈ సినిమాపై వున్న క్రేజ్ కి అద్దం పడుతున్నాయి. 'ఊరు పేరు భైరవకోన' ఫాంటసీ థ్రిల్లర్. మన ఊర్లో ఏం జరుగుతుందో మనికి తెలుసు. కానీ 'భైరవకోన' అనే ఊరులో కొత్తగా వెరైటీగా ఎవరూ ఊహించిన సంఘటనలు జరుగుతుంటాయి. అది నాకు చాలా ఆసక్తిని కలిగించింది. అలాగే గరుడవురాణంలో మిస్ అయిన పేజీలకి ఈ కథకి వున్న లింక్ ఏమిటనేది కూడా చాలా ఆసక్తిగా వుంటుంది. సినిమాలో47 నిమిషాల అద్భతమైన సిజీ వర్క్ వుంది. విజువల్స్ చాలా గ్రాండ్ గా వుంటాయి. ప్రేక్షకులకు చాలా గొప్ప థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ని ఇచ్చే చిత్రమిది.



## సిద్ధార్థ్ రాయ్ నుంచి పవర్ ఫుల్ ఎమోషనల్ సాంగ్



టాలీవుడ్లోని దాదావు అందరు స్టార్ హీరోలతో పనిచేసిన పావులర్ చైల్డ్ ఆర్టిస్ట్, యంగ్ హీరో దీపక్ సరోజ్ సిద్ధార్థ్ రాయ్ తో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన వి యశస్వీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి 'సిద్ధాంతం' పాటని విడుదల చేశారు. సినిమాలో చాలా కీలకమైన ఈ పాటని రధన్ పవర్ ఫుల్ ఎమోషనల్ నెంబర్ గా కంపోజ్ చేశారు. బాలాజీ రాసిన సాహిత్యం కథలోని లోతుని డెప్త్ ని తెలియజేస్తుంది. సింగర్ శరత్ సంతోష్ మనసుని హత్తుకునేలా పాటని ఆలపించాడు. ఈ ఎమోషనల్ నెంబర్ లో దీపక్ సరోజ్ పెర్ఫార్మెన్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. యూనిక్ కాన్సెప్ట్, కంటెంట్ తో రూపొందిన ఈ చిత్రం టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే వైరల్ అయి హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. ఇప్పుడు విడుదలైన పాట సినిమాపై మరింత క్యురియాసిటీ పెంచింది. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం 1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయినలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ రధన్ సంగీతం అందించారు. శ్యామ్ కె. నాయుడు కెమరా మెన్ కాగా, ప్రవీణ్ పూడి ఎడిటర్ గా పని చేస్తున్నారు.

## జస్ట్ ఎ మినిట్ లో లవ్ సాంగ్



అభిషేక్ పచ్చిపాల , నజియ ఖాన్, జబర్దస్త్ ఫణి మరియు సతీష్ సారిపల్లి ముఖ్య పాత్రల్లో నటించిన సినిమా- జస్ట్ ఎ మినిట్ రెడ్ స్వాన్ ఎంటర్టైన్మెంట్ మరియు కార్తీక్ ధర్మపురి ప్రెజెంట్స్ బ్యానర్లపై అర్షద్ తన్వీర్ మరియు డా. ప్రకాష్ ధర్మపురి నిర్మాతలుగా, పూర్ణస్ యశ్వంత్ దర్శకత్వం వహించిన ఈ సినిమా నుంచి రెండోవ సాంగ్ రిలీజ్. ఈ సందర్భంగా దర్శకుడు పూర్ణస్ యశ్వంత్ మాట్లాడుతూ : గతంలో మేం రిలీజ్ చేసిన ఫస్ట్-లుక్ కి చాలా మంచి స్పందన లభించింది. తర్వాత టీజర్ కి కూడా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. టీజర్ చూసిన ప్రతి ఒక్కరూ పాజిటివ్ కామెంట్స్ ఇస్తూ, డిఫరెంట్ గా ఉంది కాన్సెప్ట్ అని మెచ్చుకోవడం మాకు మంచి ధైర్యాన్నిస్తోంది. అతి త్వరలో ట్రైలర్ ని కూడా రిలీజ్ చేయబోతున్నాం. ట్రైలర్లో మరిన్ని ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ రివీల్ అవుతాయి. గతంలో ఎన్నో అద్భుతమైన పాటలు పాడిన హైమత్ గారు ఈ సాంగ్ పాడడం సాంగ్ కి చాలా ప్లస్ అయ్యింది మరియు రాంబాబు గోసాల గారి సాహిత్యం యువతని ఎంతగానో అలరిస్తుంది. ప్రొడ్యూసర్స్ మాట్లాడుతూ : ఫస్ట్-లుక్, టీజర్కి వస్తున్న ఆదరణ మాకు చాలా ఉత్సాహాన్నిచ్చింది. ఇలాగే ప్రేక్షకుల ఆదరణ మా జస్ట్ ఎ మినిట్ సినిమా పైన, మా పైన ఉండాలని.. సినిమాను మంచి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాము.




## ప్రజల సినిమా రాజధాని ఫైల్స్

వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన చిత్రం 'రాజధాని ఫైల్స్'. శ్రీమతి హిమబిందు సమర్పణలో తెలుగువన్ ప్రొడక్షన్స్ పతాకంపై భాను దర్శకత్వంలో, కంఠంనేని రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. అఖిలన్, వీణ, వినోద్ కుమార్, వాణీ విశ్వనాథ్ కీలక పాత్రలు పోషించారు. ఇటివలే విడుదలైన ట్రైలర్ అద్భుతమై స్పందనతో సంచలనం సృష్టించింది. ఈ చిత్రం ఫిబ్రవరి 15న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.విలేఖరుల సమావేశంలో నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ.. రైతులు స్వచ్ఛందంగా ఇన్ని వేల ఎకరాల భూములు ఇస్తే దానిని హేళన చేస్తూ, వాళ్ళని క్షోభగురి చేసిన పరిణామాలు చోటు చేసుకున్నాయి. దానిని స్ఫూర్తిగా తీసుకొని రైతుల పక్షాన ఒక సినిమా తీయాలని అనుకున్నాం. ఈ సినిమా ఏ పార్టీకి వ్యతిరేకం కాదు. మాకు కనిపించిందల్లా రైతుల కళ్ళలో కన్నీళ్లు. ఆ కన్నీళ్లకు సమాధానంగా, కన్నీళ్లు తుడిచే విధంగా సమాజాన్ని చైతన్య పరుస్తూ ఒక సామాజిక బాధ్యత గా ఈ సినిమా చేశాం. భాను చాలా అద్భుతంగా తీశాడు. వినోద్ కుమార్, వాణీ విశ్వనాథ్ పాటు ఈ సినిమాలో పని చేసిన నటీనటులందరికీ ధన్యవాదాలు. మణిశర్మ చాలా అద్భుతమైన సంగీతం అందించారు. అలాగే సినిమాకి అందరూ చాలా అద్భుతంగా వర్క్ చేశారు. ప్రతి కుటుంబంలో ఏదో తరంలో ఒక రైతు ఉంటాడు. అందరూ ఒక బాధ్యతగా భావించి ఈ చిత్రాన్ని ఆదరించి రైతు కుటుంబాలని ఆదరించాలని కోరుతున్నాను. ఫిబ్రవరి 15న సినిమా విడుదలౌతుంది. చిత్రాన్ని అఖండ విజయం చేసి రైతులకు మన సంఘీభావాన్ని తెలియజేయాలి' అని కోరారు. దర్శకుడు భాను మాట్లాడుతూ.. రవిశంకర్ గారు చాలా అద్భుతంగా ప్రోత్సహించారు. రైతులకు జరిగిన అన్యాయాన్ని చూపించే ఈ కథలో నటించడానికి ముందుకు వచ్చిన వినోద్ కుమార్ సాష్టాంగ నమస్కారం చేయాలి. అలాగే వాణీ విశ్వనాథ్ గారు కొద ఎంతగానో ప్రోత్సహించారు. దాదావు ఏడు వందల రైతుల మధ్య ఈ సినిమా తీశాం. రాజధానికి భూములు ఇచ్చిన రైతులు, మహిళలు ఈ చిత్రంలో నటించారు. ట్రైలర్ ఇంత సహజంగా కనిపించ డానికి కారణం.. నిజంగా బాధని అనుభవించిన రైతులు, వారిలో అవేదన వుంది. అదే తెరపై అద్భుతంగా కనిపించింది.. రాజధాని రైతుల ఆవేదనని తెలియజేసే ప్రజల సినిమా ఇది. ప్రజల ప్రయోజనం కోసం తీసిన సినిమా ఇది. తప్పకుండా అందరూ చూసి మమ్మల్ని సపోర్ట్ చేయాలి' అని కోరారు.

## సెగలు రేపుతున్న సొన్నల్లి

2006లో మిస్ ఇంటర్నేషనల్కి ప్రాతినిధ్యం వహించి టాప్ 12 లో స్థానం దక్కించుకున్న ముద్దుగుమ్మ సొన్నల్లి సెగల్. ఈ అమ్మడి వయసు పెరుగుతున్న కొద్దీ అందం పెరుగుతుంది. సినిమాల్లో పెద్దగా కనిపించకున్నా కూడా సోషల్ మీడియాలో మాత్రం మతి పోగొడుతుంది. ఇన్ స్టాలో 1.4 మిలియన్ ఫాలోవర్స్ను దక్కించుకున్న ఈ అమ్మడు రెగ్యులర్గా అందాల ఫోటోలను షేర్ చేస్తూ తన ఫాలోవర్స్కి కన్నుల విందు చేస్తూ ఉంటుంది. ఈ రేంజ్ అందాల ఆరబోత స్టార్ హీరోయిన్స్ కి అయినా సాధ్యమా అన్నట్టు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన అందమైన ఫోటో షూట్ ఫోటోలో చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయి అందం ఉన్నా కూడా ఎందుకు పాపం ఆఫర్లు రావడం లేదు అంటూ నెటిజన్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. క్లీవేజ్ అందాలతో మతి పోగొడుతున్న సొన్నల్లి అందంకు ఎంతటి వారైనా ఫిదా అవ్వా ల్సిందే. మిస్ ఇండియా వరల్డ్ వైడ్ పోటీలో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం ద్వారా వార్తల్లో నిలి చింది. ఎన్నో కమర్షియల్ యాడ్స్ లో నటించడం ద్వారా ప్రేక్షకులకు సుపరిచితంగా లిగా మారింది.



## ట్రైలర్తో సంచలనం... మమ్ముట్టి భ్రమయుగం



వైవిధ్యమైన చిత్రాలతో అల రించే మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తెలుగు ప్రేక్షకులకు కూడా ఎంతగానో చేరువ య్యారు. ఇప్పుడు ఆయన మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమయ్యారు. మమ్ముట్టి ప్రధాన పాత్రలో 'భూతకాలం' ఫేమ్ రాహుల్ సదాశివన్ రచన మరియు దర్శకత్వంలో నైట్ షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్పై చక్రవర్తి రామచంద్ర, ఎస్.శశికాంత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మలయాళ చిత్రం 'భ్రమయుగం. హారర్- థ్రిల్లర్ జానర్ చిత్రాలను నిర్మించడం కోసం ప్రత్యేకంగా ఏర్పడిన నైట్ షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్.. వైనాట్ స్టూడి యోస్తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించింది. ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకోవడంతో 'భ్రమయుగం చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ కట్టిపడేసింది. ఫిబ్రవరి 10న అబు దాబిలో జరిగిన వేడుకలో మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. చాలా కాలం తర్వాత బ్లాక్ అండ్ వైట్లో రూపొందిన ఈ చిత్ర ట్రైలర్ కొత్త అనుభూతిని ఇస్తోంది. పాచికల ఆట నేపథ్యంలో, తర్వాత ఏం జరుగుతుం దోనన్న ఉత్కంఠను రేకె త్తిస్తూ సాగిన ట్రైలర్.. సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకె ళ్లింది. థియేటర్లలో సీటు అంచున కూర్చొని ఈ సినిమా చూడటం ఖాయ మనేది ట్రైలర్ తో అర్థమైంది. అలాగే ట్రైలర్ సాంకేతికంగా ఎంతో ఉన్నతంగా ఉంది. భ్రమయుగం కథ కేరళలో మాయ /తంత్రంతో నిండిన యుగంలో నడుస్తుంది. ఒక గాయకుడి జీవితంలో జరిగిన అనూహ్య ఘటనల నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. ఈ సినిమా 2024, ఫిబ్రవరి 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. మలయా ళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఒకేసారి ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మొదట మేకర్స్ భావించారు. అయితే మాతృక భాషలో చూస్తే ఆ అనుభూతి బాగుంటుండటంతో పాటు, మరింత థ్రిల్ చేస్తుందన్న ఉద్దేశంతో ముందుగా మలయాళం భాషలో మాత్రమే విడుదల చేయాలని తాజాగా మేకర్స్ నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు.

## వ్యూహం, శపథం సినిమాల ట్రైలర్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాజకీయ జీవితంలో జరిగిన కొన్ని ఘటనలను నేపథ్యంగా తీసుకుని ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ రూపొందించిన సినిమాలు వ్యూహం, శపథం. ఈ సినిమాలను రామదూత క్రియేషన్స్ బ్యానర్ లో దాసరి కిరణ్ కుమార్ నిర్మించారు. ఈ మూవీస్ లో వైఎస్ జగన్ పాత్రలో అజ్మల్ నటించగావైఎస్ భారతి పాత్రలో మానస కనిపించనుంది. సెన్సార్ అడ్డంకులు దాటుకున్న వ్యూహం ఈ నెల 23న, శపథం మార్చి 1న గ్రాండ్ గా థియేటర్స్ లోకి రాబోతున్నాయి. ఈ సినిమాల ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ వ్యూహం, శపథం సినిమాల రిలీజ్ విషయంలో నేను థ్యాంక్స్ చెప్పాల్సిన ఒకే ఒక వ్యక్తి నారా లోకేష్. నేను, దాసరి కిరణ్ కుమార్ ఈ సినిమాలను డిసెంబర్ లో రిలీజ్ చేయాలని అనుకున్నాం. లోకేష్ కోర్టుకు వెళ్లి మా సినిమా రిలీజ్ ను అడ్డుకున్నారు. ఇప్పుడు సరిగ్గా ఎలక్షన్స్ కు ముందు మా రెండు సినిమాలు రిలీజ్ అయ్యేలా పరోక్షంగా హెల్ప్ చేసింది నారా లోకేష్. అందుకే ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాం. డిసెంబర్ లో రిలీజ్ అయి ఉంటే ఈపాటికి జనం మర్చిపోయేవారు. నేను ముందు నుంచీ చెబుతున్నా..ఎవరైనా ఏ సినిమానైనా రిలీజ్ ను కొన్నాళ్లు ఆపించగలరు గానీ శాశ్వతంగా సినిమా రిలీజ్ కాకుండా ఆపలేరు. వారం రోజుల తేడాలో రెండు సినిమాలు రిలీజ్ కావడం వల్ల ఇబ్బందే ఉండదు. నచ్చితే రెండు సినిమాలూ చూస్తారు. నచ్చకుంటే రెండూ చూడరు. సెన్సార్ అనేది ఔట్ డేటెడ్ వ్యవస్థ. ఏ కథ తీసినా వాళ్లకు అభ్యంతరాలు ఉంటాయి. ఈ సినిమాలో కొన్ని సీన్స్ తీసేశారు. అయినా కథలోని ఎమోషనల్ కంటెంట్ మిస్ కాలేదు. ప్రజా జీవితంలో ఉన్న కొందరి మీద మనకు కొన్ని అభిప్రాయాలు ఉంటాయి. అలా నాకు ఉన్న అభిప్రాయాలతో వాస్తవ ఘటనల నేపథ్యంగా నేను వ్యక్తీకరించిన సినిమాలే వ్యూహం, శపథం. ఈ సినిమాలు ఎవరి మీద ఎలాంటి ఎఫెక్ట్ చూపిస్తాయి అనేది నేను చెప్పలేను. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి ఫిలిం మేకర్ కు వాస్తవ ఘటనలను తన కోణంలో తెరకెక్కించే స్వేచ్ఛ ఉందని హైకోర్టు మాకు ఇచ్చిన ఆర్డర్స్ లో పేర్కొంది. వైఎస్ గారి మృతి నుంచి వైఎస్ జగన్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసేవరకు వ్యూహం కథ ఉంటుంది. జగన్ సీఎం ప్రమాణ స్వీకారం నుంచి చంద్రబాబు జైలుకు వెళ్లేవరకు శపథం కథ చూపిస్తున్నాం. నేను ఈ సినిమాను జగన్ కోసం కాదు పవన్, చంద్రబాబు కోసం తీశాను. అన్నారు.

## ఐ హేట్ లవ్ ప్రీ రిలీజ్



రావి ఆర్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్పై వెంకటేష్ వి. దర్శకత్వంలో సుబ్బు 'శ్రీవల్లి జంటగా డా బాల రావి (యు.ఎస్.ఏ) నిర్మించిన చిత్రం ఐ హేట్ లవ్. ఈనెల 16.న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్లోని ప్రసాద్ ల్యాబ్లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత బాలాజీ నాగలింగం, ప్రముఖ దర్శకుడు మల్లిఖార్జున (మల్లి).శశి చిత్ర దర్శకుడు శ్రీనివాస్ నాయుడు. జబర్దస్త్ నాగి.. అశోక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మాత డా బాల మాట్లాడుతూ...మమ్మల్ని సపోర్ట్ చేయటానికి వచ్చిన అందరికీ థాంక్స్. నేను ఇండియా వదిలి వెళ్లి 47 సంవత్సరాలు అయ్యింది. ఇప్పుడు ఒక మంచి సినిమా చేయాలనే ఉద్దేశంతో ఇండి యాకు వచ్చాను. ఈ సినిమా విషయంలో ప్రముఖ నిర్మాత బాలాజీ నాగలింగం గారు నాకు చాలా అండగా నిలబడ్డారు. నేను ఈ దేశం కోసం ఏదెనా చెయ్యాలని మా ఊర్లో రావి ఫౌండేషన్ పెట్టి అనేక మందికి విద్య, ఉపాధి, వివిధ రంగాల్లో ట్రెనింగ్ ఇచ్చాము. ఈ సినిమా ద్వారా నలుగురుకి ఉపాధి దొరుకుతుందని ఈ ఐ హేట్ లవ్ చేశాను. ఈ చిత్రం ప్రేమకథ అయినా.. డీప్గా చూస్తే సోషల్ మీడియా వల్ల కుటుంబాలు ఎలా నాశనం అవుతున్నాయి. ప్రేమలు ఎలా చెడిపోతున్నాయి అనేది అండర్ కరెంట్గా ఉంటుంది. సంప్రదాయాలు, త్యాగాల వల్లనే నిజమైన ప్రేమ నిలబడుతుందని చెవుతున్నాం. గోదావరి విలేజ్ బ్యాక్డ్రాప్లో తీశాం.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.